సరస్వత్యనుబంధము. ౩౧ వ.

శ్రీ

కువలయాశ్వచరిత్రము.

ఇది

సవరము చిననారాయణనాయక ప్రణీతము.

(సరస్వతీపత్రికనుండి పునర్ముద్రితము)

మొదటికూర్పు.

కాకినాడ:

శ్రీబాలసరస్వతీముద్రాక్షరశాల.

1903

వెల 8 అణాలు.

All rights reserved.

పీఠిక.

ఈ కువలయాశ్వచరిత్రము సవరము చిననారాయణనాయకునిచే రచియింపఁబడి నారాయణభూపాలున కంకితమీయఁబడినది. కృతికర్తకీకృతిపతి పెంపుడుతండ్రి. ఇతఁడు తనవంశమునకుఁ గూటస్థునిగా సూర్యుని వర్ణించుటచేత క్షత్రియుఁ డనియే తోఁచుచున్నది. కాని నాయకపదమేలవచ్చెనో తెలియకున్నది. మనదేశమందీ నాయకపదము తఱచు శూద్రులయందుఁ గలదు. మఱియును మనదేశమున నచ్చటచ్చట బొబ్బిలిపాటగాండ్రుపాడు పాటలలో తిమ్మరాజుపాటలో "సవరము నారప్ప" యనువాని చరిత కొంత గలదు. ఆ నారప్పయే యీకృతిపతి యేమోయని శంకవొడముచున్నది. ఈకృతిపతితండ్రిపేరు తిమ్మరాజు. ఈతిమ్మరాజు మిక్కిలి ప్రసిద్ధుఁడు. ఎంతవఱకు నిజమో తెలియదు. మఱియు నీకవి కాశ్యపగోత్రజుఁడౌటఁ గూడ నాయకపదపక్షమునే రూఢిపఱచుచున్నది. ఏదియెట్లున్నను గ్రంథోక్తముగా క్షత్రియుల క్రింద వర్ణించుకొనినప్పుడు మనమును క్షత్రియులనక తీరదు. ఈకవి తనపూర్వులను వర్ణించినపద్యములు చూడఁగా వీరనేకయుద్ధములలోఁ దురుష్కరాజుల నోడించినట్లును విస్తారదేశము పరిపాలించినట్లును గనఁబడుచున్నది. తనకన్నతండ్రికి సవతితమ్ముఁడును తనకుఁ బెంపుడుతండ్రియు నగు కృతిపతిని వర్ణించు నప్పుడొక చో "శ్రీరంగరాజకుమార వీరవేంకటరాయ భుజాబలసహాయ వివిధోపాయధురీణుం" డను నొక విశేషణము కలదు. దానింబట్టి చూడ నిరువురును మిత్రులనితోఁచినను "కర్ణాటాధీశ్వరపదమాసాంద్రుండగు నారాయణేంద్రుం" డనియు "వీరవేంకటరాయ భూవిభునికరుణ నెలమిఁ బాలించె సిలవార నేశ్వరుండు" అనియుఁ జెప్పుటచే నావీరవేంకటరాయలకీ కృతికర్త సామంతరాజని విస్పష్టమగుచున్నది. ఈవీరవేంకటరాయలు కర్ణాటరాజనుటచేతను రంగరాజకుమారుఁడనుటచేతను కృష్ణదేవరాయల యల్లుఁడగు అళియరామరాజు తమ్ముఁడనియే యూహింపవలయును. వసుచరిత్రకృతిపతియగు తిరుమలదేవరాయని తండ్రి రంగరాజనియు నన్న రామరాజనియు వసుచరిత్రమే చెప్పుచున్నది. కావున నీవీరవేంకటరాయలు తిరుమలదేవరాయలకు దమ్ముఁడే. ఈవీరవేంకటరాయలు (1580 సం॥ న) చంద్రగిరిలోఁ బట్టాభిషిక్తుఁడగుటవలన మనకృతిపతియు నాతనికి సమకాలికుఁడు. కావున నితఁడును 16 శతాబ్దము చివరనున్నవాఁడు. కాఁబట్టి యతనికి దత్తకుమారుఁడగు కృతికర్త 17 వ శతాబ్దము మొదటివాఁడని నిశ్చయింపవలయును. 'తనదానగుణమును గోదావరీతీరభూసుర్జరేశ్వరులు వర్ణించుచుండఁగ' ననుటవలన నీకృతిపతి కృతికర్తలు గోదావరిమండలమేలినవారేమోయని భ్రమకలుగుచున్నది. కృతికర్త రాయభూపాలకుమారుఁడని కవులచరిత్ర చెప్పుచున్నది గాని. రంగరాజకుమారుఁడు గాని రాయభూపాలకుమారుఁడు కాఁడు. కృతిపతి తాతయగు తిమ్మరాజునకు తిరుమలాంబ మూర్తమాంబ రంగమాంబ లక్ష్మమాంబ కొండమాంబ గురవమాంబ యను నార్గురు జీవత్కళత్రములు కలవనియు నందుఁ దిరుమలాంబకు

మారుఁడు రంగరాజనియు మూర్తిమాంబకుమారుఁడు నారాయణరాజనియు రంగరాజు కుమారుఁడగు కృతికర్తయును రంగరాజు సోదరునికుమారుఁడగు వేంకటరాజును మూర్తిమాంబ కుమారుఁడగు కృతిపతి నారాయణరాజు పెంచుకొనెనని పీఠిక[illegible]ప్పుచున్నది.

ఇతని కవిత్వమతిప్రౌఢమై సలక్షణమై నవరసభరితమై వినువారి చెవులకుఁ జవులుఁ గొల్పుచున్నయది. ఇతనికిఁ గల యపూర్వవస్తుకల్పనాచాతుర్యము మన కవికుటుంబములో నలుగురైదుగురికిఁ దప్ప నెవ్వరికిని లేదని నొక్కి చెప్పవచ్చును. ఒక్కొకచో నితఁడు వర్ణించిన విషయముం జూచిన నితనికి సముఁడగు కవి లేఁడనియే తోఁచుచుండును. ఇందుఁ గావ్యలక్షణములగు సమస్తవర్ణనలు వర్ణింపఁ బడినవి. ఇందలికథ పింగళిసూరనార్యుని కళాపూర్ణోదయమునవలె నాటకశైలిగానున్నది. దీనిమూలకథ మార్కండేయపురాణములోనున్నది. దానికిని దీనికినిఁ గొన్ని విషయములలో వ్యత్యాసము కలదు. అందు మదాలస చచ్చిపోయిన పిదప నశ్వతరుఁడను నాగరాజు తపముచేసి మదాలసవంటి కన్యకను తనమధ్యఫణమునుండి పుట్టించి మరలఁ గువలయాశ్వునకిచ్చినట్లున్నది. చచ్చిపోయినదానిని మరలఁబుట్టింప నాయను సందేహముచేఁ గాఁబోలు నీకవి యట్లు చెప్పక మఱియొకవిధముగా మార్చినాఁడు. ఇత్యాదిభేదములు కొన్ని కలవు. ఈకథ విచిత్రరామాయణములోఁ గూడనున్నది. ఎందెట్లున్నను నీకవి కథాకల్పనయందద్భుతశక్తి కలవాఁడు. ఈకథనే నాటకముగా వ్రాయఁ బూనినచో వేఱయితివృత్తము గల్పింప నవసరమే లేదు. తినఁబోవువారికి రుచిఁ జూపింపనేల యని యిందలి యత్యుత్తమవర్ణనలు కలపద్యముల నిందుదాహరింపమైతిమి.

ఈగ్రంథమును దంజాపూరు సరస్వతీభాండాగారమునుండి యక్కడి యఱవవారిచే వ్రాయించి తెచ్చుటచేతఁ గొన్ని వ్రాఁతతప్పులును గొన్ని గ్రంథమందలి లుప్తభాగములును గల యొక్కప్రతియె మాకు దొరకుటచే దానిననుసరించి యథామతి లుప్తభాగములను వ్రాఁతతప్పులను శతావధానులు తిరుపతివేంకటేశ్వరకవుల సహాయ్యమున బరిష్కరించి మాసరస్వతీ పత్రికయందుఁ బ్రచురించితిమి. బొత్తిగా సవరించుటకు వీలులేనివి సవరించినఁ గవియభిప్రాయమునకు భిన్నమగునేమోయని విడిచితిమి. ఎవ్వరియొద్దఁగాని మఱియొకప్రతియున్నచో దయయుంచి మాకుఁ బంపినయెడల భేదములు సరస్వతిలోనుండి పునర్ముద్రితములగు ప్రతులలోఁ జేర్చెదము.

ఇది సవరించుటలో నిజముగాఁ గ్రొత్తగ్రంథము వ్రాయఁదగినంత పరిశ్రమపడితి మనుటకు సందేహములేదు. అట్లైనను నెచ్చటనోయున్న దతికష్టముచే సంపాదించినదైనను నుత్కృష్టమగు రసవత్ప్రబంధమైనను నావ్యయప్రయాసలు మేమేభరించి పాఠకులకుఁ దక్కువవెలకే యిచ్చుచున్నాము.

ఇట్లు, ఆంధ్రభాషాభిమాని,

శ్రీ కొ. రా. వెం. కృష్ణరావు.

సరస్వతీపత్రికాధిపతి.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీరాధాధరబింబసంభృత సుధాబృందాతిమాధుర్యగా
ధారీతు ల్ప్రకటించు లీల మురళీధారేయుఁడై గీతసం
చారంబు ల్వెలయించుకృష్ణుఁడు దయాసర్వస్వతాగౌరవం
బూర న్నారమునారనాధిపుఁ జిరాయుశ్శ్రీయుతుం జేయుతన్. 1

సీ. తనమందహాసనూతనకాంతి కాంతకీ ర్తికలాపములను సంధించుకొనఁగఁ
దనయాస్యపద్మంబు ధవరాగరసఝరీ పటిమతోడుత మాటపలుకులాడఁ
దనతనూదీప్తిసంతతులు నాయకమహాస్తోమంబునకును విందులు ఘటింపఁ
దనయురోజాచలత్వంబు మనోనాథకఠినధైర్యముతోడఁ గలసిమెలఁగ
రాజులఁ దిరస్కరించుచు రమణుఁ దున్న, యరదమెక్కిన రుక్మిణీసరసిజాయ
తాక్షి సవరమునారాయణాధిపేంద్రు, శుభదయాపూర్ణవీక్షచేఁ జూచుఁగాత. 2

చ. నెలకొనుజూటసౌరతటినీనవకైరవిణీవధూటితో
లలితసుధాంశుఁ గూర్చినతలంబునఁ బార్వతిఁ గూడి యభికిం
గలయికకుం బెన ల్నడుపఁగాఁ బనివూనిన యాశపాలకుం
డలశివుఁ డిచ్చుఁగావుతఁ జిరాయువు నారనభూపమౌళికిన్. 3

చ. తనతనుకాంతి కాంతజలదప్రతిమానగళాగ్రనీలిమం
జెనక వరాంగరోచి నిజచిత్రసుధాస్మితపాండిమంబుఁ జి
క్కనితమి ముద్దుఁబెట్టుకొనఁగాఁ బతికౌఁగిట నున్నయద్రినం
దన సవరంబు నారనజనప్రభునెప్పుడుఁ బ్రోచుఁ గావుతన్. 4

సీ. నుడుగులపూఁబోఁడి యడుగులబెడఁగు వీక్షించుచోఁ బదము పఠించుకొనుచుఁ
బలుకుటొయ్యారి గుబ్బకవ గంధపుఁబూఁత నెంచుచోఁ జర్చవర్ణించుకొనుచు
మాటమిటారి సయ్యాటంపునడ నిరీక్షించుచోఁ గ్రమము గుణించుకొనుచు
మినుకుఁ బ్రోయాలి కింపునఁగీలుజడయల్లఁ జెలువుచోనలజటఁ జెప్పుకొనుచు
వాణిశారీరరుచినైభవంబుఁ జూచు, వేళ వర్ణక్రమంబు భావించుకొనుచు
నెమ్మి నగుతమ్మిచూలి మాతిమ్మనృపతి, పుత్రునారాయణాధిపుఁ బ్రోచుఁగాత. 5

శా. వీణాపండచల త్కరోజ్జ్వలవిభ ల్వెల్లన్నఖోద్యద్రుచి

శ్రేణుల్మ్రొంచుగ గానరక్తిఁ జిగిరెంచెం బూచెనంచున్మదిం
గాణ ల్మెచ్చఁ గఁబాటపాడి పతికి న్సంతోషముంగూర్చునా
వాణీనీరజనేత్ర సారసధరావ్రజింగృపం బ్రోవుతన్. 6

మ. కలుగున్నాయపుతేజికిం భయముమైఁ గాన్పించు నీశానుసా
మ్మ్రలకుం దమ్మని కత్తలానము రయంబు ల్మీర రావించి సూ
రెలకుం బర్వునఁ బోవువానిఁగని గౌరీకాంతసారెం గిలా
కిలనవ్వ న్మద మొందు దంతిముఖునిం గీతిఙాంచినతిఙాంచెదన్. 7

సీ. అలకురువ్రజనాథు నడఁగఁద్రొక్కు నటంచు నలకురువ్రజనాథు నడఁగఁద్రొక్కె
సైంధవాక్రమణ నైశ్చల్యమొందు నటంచు సైంధవాక్రమణ నైశ్చల్య మొందె
మించి యక్షబలంబడంచి పేర్చు నటంచు మించియక్షబలం బడంచి పేర్చె
ద్రోణగురుత్వంబు తొడరితాల్చునటంచు ద్రోణగురుత్వంబు తొడరితాల్చె
భావిసోదరభీమసంభావ్యకార్య, మెల్ల నీరీతి నెఱిఁగించె నెవ్వఁ డట్టి
రామపాదారవిందమరందబృంద, చంచరీకాత్ము హనుమంతు సన్నుతింతు. 8

సీ. ప్రతివాదిమర్మనిర్మథనకర్మఠమైన బాణసౌశీల్యంబుఁ బ్రస్తుతించి
ఘనశబ్దసాంగత్యజనితాత్యధికమోదగరిమఁ గన్న మయూరసరణి నెన్ని
మాలతీమాధవమహిమఁ బూజితమైన భవభూతి మార్గంబుఁ బరిగణించి
సారసవార్థపోషణధురీణంబైన భారవి యుదితవిభ్రమముఁ బొగడి
వెండియును గాళిదాసాది విబుధవరులఁ, దలఁచి యుష్మత్కవిత్వ సందర్భ గౌర
వార్థ్యహంఖులు దాతుమస్మాథ యటంచు, వాదకృపఁగాంతుఁ గవితాదివైభవంబు.

క. నన్నయభట్టన్నను నె, ఱ్ఱన్నను దిక్కన్నసోమయాజిని శ్రీనా
థున్నాచనసోమునిమది, నెన్నుదు నాంధ్రప్రబంధహేలానిధులన్. 10

శా. విగ్రిస్రిగ్నవగంధ మంధకపురోవీథీవధూక్రీడ పం
గుగ్రామణ్యతిదూరసంస్థితసురశ్రోణీధరేంద్రంబు వృ
ద్ధాగ్రశ్యామ గదా మదాచరితకావ్యం బౌర దుర్వైదుషీ
వ్యగ్రాసత్కవికోటి యెన్న నది యూహల్సేయఁగా నేర్చునే. 11

మ. ఒకచో శబ్దగుంభనంబు లొకచో యుక్తిక్రియాగౌరవం
బొకచో నద్భుతజాతివార్తల లొకచో నుజ్జృంభితత్తప్రస
ప్రకరంబుం గనిపించిన న్మదికిసంభావింప నర్హంబుగా
కకటా యేమియు లేని కబ్బ మది యాహ్లాదంబు గావించునే. 12

వ. అని యిష్టదేవతా నమస్కారంబును సుకవిపురస్కారంబును గుకవితిరస్కారంబు నుంగావించి బహువిధకథావిచిత్రంబగు కువలయాశ్వచరిత్రంబను కావ్యంబు సరసజనసేవ్యంబుగా రచియింప నూహించి యేతత్కృతినాయకత్వంబునకుం దగువాఁ డెవ్వఁడో యని విచారించి. 13

క. అలనారాయణధరణీ, తలనాయకమణికి నిచ్చెదఁ బ్రబంధంబున్
గలదే మేదిని భేదము, తలఁపంగా నీతఁడనఁగ దైవమనంగన్. 14

వ. అని నిశ్చయించియున్న సమయంబున. 15

సీ. ఏనన్యగుణహారి దానవారియవక్రిచక్రసౌఖ్యకరప్రసక్తిఁ గాంచు
నేవైరిహరహేతి భావరీతి యమూల్యకళ్యాణధరధర్మగరిమఁ గాంచు
నేజగన్నుతిశాలి యాజికేళిఁ బ్రచండపరదండమహాతి యగ్రప్రౌఢిఁ గాంచు
నేరమ్యతరకీర్తి మారమూర్తి యవేలకమలాంబికామోదఘటనఁ గాంచు
నతఁడు వయిఖుందుఖానసప్తాంగహరణ, కరణకారణరణరణద్ఘంటికాని
కాయవేదండముఖసైన్యకలితవిజయ, శాలి నారాయణక్షమాపాలమౌళి. 16

వ. వెండియుఁ దాండవఖేలనోద్దండ ఖండపరశుజటామండలాగ్రహిండమాన పుండరీకగంగాడిండీరపాండరాఖండరుచికాండకీర్తినిష్యందచంద్రికాచక్రీకృతదుర్వక్రవిక్రమ పరిపంధిరాజన్యసైన్యుండును సర్వసర్వంసహాధూర్వహతానిరాకృతకమఠపరిబృఢకాకోదరలోకాధిప దిశాస్తంబేరమమూర్ధన్యుండును కరుణారవిందచరణామణీపరిణీత పరీరంభణోజ్జృంభణాలోకుండును బ్రచండమండలాగ్రవిదార్యమాణరిపుమండలాఖండలకరణీయభావిరంభాసంభోగాంతరాయభయావిలనలకూబరానీతనవనిధిబోధవిధాయకనానావస్తువిస్తారనిస్తులస్తవనీయమణీరమణీయమందిరాలిందుండును రాజకార్యవిరోధిరిపు రాజశిరోధిఖండనోద్దండ తదీయదుర్గగ్రహణ విచక్షణనిజనియుక్తసేనాభిరాముండును సింఘుగోవిందధవళాంగభీముండును బ్రతిక్షణప్రకల్పితదానధారాధునీమానావనోదనసాంత్వవాదనప్రవీణతదీయవేణికాసమాహతపారావారవిగళితనిజాశ్రయపరాయణతద్గాంభీర్యధుర్యుండును హేమకరగండాంకవర్యుండును శ్రీరంగరాజకుమారవీరవేంకటేశరాయ భుజాబలసహాయబహువిధోపాయధురీణుండును జంచలలోచనామనోవంచనాపంచబాణుండును గాశ్యపగోత్రపవిత్రుండును జిత్రచరిత్రుండును. దిమ్మనరపాలగర్భరత్నాకరరాకాచంద్రుండునునగు నారాయణధరాదేవుం డొకానొకశుభవాసరంబున సుధాకరశిలావేదికాసరోవంబులకుఁ జెందొగలపొందుఁ గలయ నొందించు నవమంటపకుడ్యభాగపద్మరాగప్రతిబింబంబులకుఁ

దాఁటు త్రేఁటిదాఁటులనీటు వాటించు వలభికాస్ఫీలజాలంబుల నీడలకుం దోడుపడు సాంబ్రాణిధూపపుంజంబు లనుచీఁకటికై యుదయించు మంచురాయని రేకలపో కలంపగు మగతాతిబోదియలం జెలంగి ముంగల నాడు కీలుబొమ్మలకోలాటంబు రోదలకును గినకినవీవఁగూయు కోయిలలయారజంబులకును నొండొరులమొగంబు లు చూచికొను నూడిగంపుఁ జేడియల మందహాసరుచికందంబులకు విందులు గావిం చు ముక్తామయస్తంభంబులందగు తమయాకారంబులం గనుంగొని తోడినియోగుల ని రాజకార్యంబు లడుగు నానాదిగంతరానేకవజీరామాత్యులం బిలుచు సౌవిపల్ల సాహసనినాదంబులకుఁ బ్రోదిగావించు వందిజనంబుల కైవారంబుల నడుమ వినంబ డు సంగసాంగీకృతసంగీతంబులగు నానందబాష్పబిందుసందోహంబుఁ జిందించుచం దంబునఁ దొరఁగు వితానీకృత వివిధప్రసవవిసరరసప్రసారంబునం బొసంగు నా స్థానంబున మణిమయాసనంబున సుఖాసీనుండై నిండోలగం బుండుసమయంబున.

క. వినయమున నేనుగదియం, జని యేతత్కువలయాశ్వచరితంబు ముదం
బున మీకు నంకితముగా, నొనరించెద ననిన హర్షయుక్తుం డగుచున్. 18

వ. ప్రసాదమందస్మితకటాక్షంబుల నిరీక్షించినఁ దదీయాంగీకారం బెఱింగి ప్రబంధని బంధనోత్సాహబంధురుండనై తన్ముఖాలంకారంబుగాఁ గృతిపతివంశావతారం బభివర్ణించెద. 19

సీ. నెలఁతలనెఱముద్దునెమ్మోవిసీటుదార్కొన్నవానికి జోడుకోడె యనుచు
జవరాండ్రజిగిగుబ్బజగపోల్కిఁ జనుపిట్టకవలకెల్లను జెల్మికాఁ డటంచు
లేమగుంపుల లివలివలాడు లేఁగౌనువంటిచోటికి నెలవరి యటంచుఁ
గలికిమిన్నలకల్కికంటికో పెనయు మెచ్చులక్రొవ్విరికి మేలిచుట్టమనుచు
నెంచి చ్ఛాయాశుభాంగి యేయునని మాళి, నిండువేడుకఁ దలఁబ్రాలు నించి వెలసె
నతఁడు కనకాద్రివలనాప్రియాణనిపుణ, సైంధవుం డెన్నఁదగు లోకబాంధవుండు.

క. ఆతనికులమున దశరథ, నేత దగు స్మరదధిపరిధినిఖిలమహీర
క్షాతత్పరుఁ డాతనికి, న్సీతాశాతోదరీమణీపతి వొడమెన్. 21

శా. ఆరామాధిపమాళికిం దశముఖాఖ్యగ్రావదంభోళికిన్
బారావారపటీసమావృతకటీ భారోజ్జ్వలద్ధారుణీ
ధౌరంధర్యసరీసృపార్యసమదోస్తంభప్రతాపప్రభా
శ్రీరాజద్విభుఁ డౌకుశుండు జనియించెం బ్రాభవోపేతుఁడై. 22

గీ. ఆకుశుని యన్వయమున బాహాసహాయ, శౌర్యగాంగేయు వైరిరాజన్యగేయు

బలులు పెక్కండ్రు నృపతులు వెలసిరందు, వినుతివహించె గోవిందజనవిభుం డు

క. వెలయుం దత్సుతుఁడై యతి, బలధృతియై తిమ్మధరణిపతి వైరిసతీ
కలితాంజనబాష్పఝరీ, హాలహలికాంజనధరీకృతాఖిల గిరియై. 24

సీ. విడు పైఁటచెఱఁగు నేవెఱతు గాయము మాననిమ్మని ఛాయ యెంతేసి వేఁడ
నశ్వినుల్మందులకై ద్రోణగిరికి నిచ్చలుఁ బోవుకతన వేసరుకొనంగ
నిరుపద్రవముగామి నిలువరాదని రమాపతి వేఱపాలెంపుఁ బట్టు వెదక
నాయమ్మకిదియపాటాయంచు నలసింహికాతనూభవుఁ డౌడుకఱచికొనఁగఁ
జెలఁగి తొంగకొమ్మమొగ మింత చేసికొనఁ గఁ, దిమ్మనృపశౌరి దినదినోద్భిన్నవైరి
వారబహువారభేదనవర్ధమాన, మైనరవిమేనిపెనుగండి మానదయ్యె. 25

క. ఆరసికమౌళి ముద్దుఁగు, మారుఁడు శరజాతవృత్తి మనియె న్గనియెం
దారకగర్వనివారక, సారకనత్కీర్తిన్ లక్కజనపతిధరణిన్. 26

సీ. అర్కవంశమువారమని దుర్ణివారులై గుడిసెకై జిల్లెడు గొట్టఁబోరు
హరిభక్తిగలవారమనుచు సన్నద్ధులై వేఁటకై సింగంబు వేఁటఁబోరు
కడువిరక్తులమంచుఁ దడవిండ్లు గైకొని యేచి పుల్గులమీఁద నేయఁబోరు
భార్గవగోత్రసంభవులమంచుఁ దలంచి గట్టులపైఁదరుల్ మెట్టఁబోరు
సంగరాంగణసంగతశౌర్యధైర్య, ధుర్యులక్కమహీపాలవర్యధాటి
కాపలాయితమత్తప్రతీపభూపు, లడవిలోఁ బాతకాఁపులై యలరునపుడు. 27

గీ. అమ్మహైశ్వర్యసంపన్నుఁ డంబకాగ్రి, చంచలీకృతదుర్మనోజాతుఁ డగుచుఁ
గలితమైన సదానందకారి గరిమఁ, దనరు తిరుమలదేవి నుద్వాహమయ్యె. 28

గీ. ఆ తిరుమలాంబయందు లక్కావనీశుఁ, డతులరవితేజుఁ దిప్పభూపతి బిడౌజు
లక్కనృపవర్యుఁ దిమ్మవిలాసధుర్యుఁ, గృష్ణనృపచంద్రు నారాయణేంద్రుఁ గనియె.

క. వారలలోపలఁ దిప్పధ, రారమణుఁడు వెలయు రాజరాజనఁ గృపా
దారుండు లబ్ధకవచ, స్ఫారగుణాపార్థవైరిబాణక్షతియై. 30

సీ. పద్మము లైన్మనిండఁ బర్వనుస్సురుమంచుఁ దలయూఁపఁదొడఁగె వేదండపాళి
కమలముల్ క్రేవలఁ గదియ వెల్వెలవాఱె కాలూఁదలేఁ డయ్యె వ్యాలభర్త
యబ్జరేఖాప్తిపై నమర నిద్దురమాని నిలిచినచోనిల్చెఁ గులధరాళి
వనజాతములచ్ఛాయ దనరికంపనమొంద రోమోద్గమముఁ జెందెఁ గ్రోడమాళి
తమ్ముఁ బెడవాసి వసుధాసుధాకరాస్య, క్రొత్తవలపంటి ననవంటి కొమరుపంటి
సీటుకాఁడైన యలతిప్పనృపతిఁ జేర, విరహగరిమంబు తమయందు వీలుకొనఁగ. 31

చ. అతఁ డనుజన్ముఁ డైనసుగుణాఢ్యుఁడు లక్కవిభుండు తోడుగా
నతులితహిందుఖానుని బలావళి ద్రుంప నిలింపు లింపున
న్వ్రతతి లతాంతవర్ష మొదవించుట మించు వరించ నెంచి స
మ్మతి జయలక్ష్మి నించు నవమౌక్తికపుం దలఁబ్రాలు కైవడిన్. 32

సీ. నలుపుఁగస్తురిగీఱునామంబుఁ దుడిచి యేతెంచినఁగాని సంధించమనుచు
నిడుదముత్తెపుటొంట్లు సడలించుకొని చెవుల్బోడవైచినఁగాని చూడమనుచుఁ
గమనీయమణికిరీటముడించి పైఁటాణిపాగ చుట్టినఁగాని పలుకమనుచు
దంభోళివిడిచి క్రొంపళుకు సింగిణివిండ్లు చేకొన్నఁగాని హర్షింపమనుచు
జిష్ణుతోమాటలాడ హేజీబు ననుతు, రౌర తిప్పనృపాలబాహాసినిహతు
లైనయలహిందుఖానసేనాధిపతులు, నిండి సురపట్టనముచెంత దండు విడిసి. 33

గీ. తిప్పనరపాలకరవాల దీర్ణయవన, ముష్టిహతి రంభ నెడసి సమ్ముఖముం జేరు
తనయుఁగని రాజరాజు సంతసముఁ జెందుఁ, దురకగ్రుద్దును బనికివచ్చెర యటంచు.

క. బిసరుహనయనావిసర, ప్రసవకలంబకుఁ డతండు పరితోషితవి
ప్రసతీకదంబ నానన, హసితైందవబింబఁ గోనమాంబ వరించెన్. 35

క. ఆ తిప్పనృపతి కోనాం, బాతామరసాక్షియందు బాంధవరక్షా
ఖ్యాతుని దిమ్మధరాధిపు, నాతతగుణకలితు వేంకటాధిపుఁ గనియెన్. 36

ఉ. వారలలో శతాకిన్నపవారకతోరకుఠారధారణో
దారమహామహీతల విభాయకకుంభమసత్కురంగనా
భీరసరేఖికాకృతి గభీరభుజంగమభోగబాహుఁడు
ర్వారుని దిమ్మభూవరునిఁ బ్రస్తుతిసేయవశంబె యేరికిన్. 37

సీ. పరకాంతసంగతిఁ బరఁగుకూర్మస్వామి యబ్రమే బహుళజడాశి యగుట
రాజభామావ్యాప్తిఁ బ్రబలు భూధరపాళి యరుచె గతశ్రవణాగ్రమగుట
సద్విజవనితల సక్తిఁ గాంచినపోత్రి వింతయే వెలివేయు విషులఁగనుట
కుండలీశ్వరసుదృక్కులఁ బొందుకరిరాజపటలిభారమె యధఃపాళియగుట
యనుచు భూదేవి తిమ్మభూపాగ్రగణ్య, బాహువందుండి మొసపరి బాగుమీఱ
గరువమునఁ బల్కు నిఖిలలోకప్రతాన, కార్యపరిశంశితత్కీర్తికాంతతోడ. 38

సీ. చనవు తానని వచ్చినను లేవ కలమంజుఘోషమోచేకొద్దిఁ గొట్టువడియెఁ
గొనగోటఁ జెక్కిలిఁ జెనకి ఘృచికాదేవి దేశీయంపుఁ దిట్టువడియెఁ
బుక్కిటివిడెమీయఁ బోయి తిలోత్తమావనజలోచన ముచ్చెవాట్లుపడియెఁ

బోలయల్కఁ జుఱుకుఁ జూపులఁ జూచి యూర్వశీబిబ్బోకవతి చౌకువేట్లుపడియెఁ
దిమ్మనరపాలు చికిలిదోదుమ్మిదారి, బలిమిఁ దెగటారి సురపురప్రాంగణమున
వరలెడు కటారిరాహుత్తవరులచేతఁ, గీడుచేయదె మడియలతోడిచెలిమి. 39

సీ. అమరనాయకుమీఁది యాసయటుండఁగా బాదుషాపై యాసపల్లవించెఁ
బొసఁగినఘనవిధంబులవా రటుండఁగా దురువరంబులవారి మురువు హెచ్చె
లలితంపువరవీణలవా రటుండఁగా మఱిరఖాబులవారిమాట హెచ్చె
హృద్యోత్సవంబు లనేకంబులుండఁగాఁ గానిపనులదండుగలు పెలంగె
నజహితుపేరు లవియెన్ని యైనయుండఁ, బ్రౌఢకర్తాఖ్యశబ్దంబు రూఢికెక్కెఁ
దిమ్మనృపఖడ్గధారావిదీర్ణమత్త, ఖానపుంగవసాంగత్యగరిమ దివిని. 40

సీ. నికరంబుఁ బాపోసులకుఁ మ్రొక్కుమనుచు దేవేంద్రనందను బట్టి యీడ్చిరనుచుఁ
జేష్టలుమాని దేశీయము ల్విపించు మంచుఁ దుంబురు నడ్డగించి రనుచు
సారాయికొపెర గంజాపాము ల్దెమ్మంచు నంగదుల్వడిఁ గొల్లలాడిరనుచు
లాయంబులోఁ బన్గ్గావింప రమ్మంచు హరిణితోఁ గడునెగ్గులాడి రనుచు
దిమ్మనృపహతయవను లొందించులూటి, నమరపురిఁ జేరవెఱచు దిశాధిపతుల
కెఱుఁగఁజేయంగ నచ్చటి కిచ్చటికిని, నారదుం డాసుఁగ్రోవిచందమునఁ దిరుగు.

గీ. అతఁడు తిర్మలదేవి మూర్త్యంబ రంగ, మాంబ లక్ష్మాంబ కొండమాహరిణనయన
గురవమాంబను నిజబంధుకోటు లెంచ, వరలు వేడుకతోడ నుద్వాహమయ్యె. 42

సీ. భర్తవినాయకప్రౌఢసంగతిఁ జెంపఁ దాఁ గల్కి నగలసంతసముఁ జెందుఁ
బత్రిద్విజరాజాగ్రపాద మావలఁ దాల్పఁ దానుహిభృత్పావతతి భజించు
విభుఁడు సుధర్మాభివృద్ధిఁ బెంపువహింప, దాసురామోదసంధాన మొందు
వరుఁడు ప్రాభాకరవ్యాలోలరతిఁ గాంచఁ దాను జంద్రాలోక మూని చెలఁగు
ననుచు హరిజాయ హరురామ నమరనాథు, కొమ్మనంబుజభవుముద్దుగుమ్మఁ దెగడి
కాంతునకు నానుకూల్యసంఘటన యొసఁగు, ధీరసద్గుణనికురుంబతిర్మలాంబ. 43

సీ. వరుని సదా గదాకరుని జేయుటె కాని యిందిరాజలజాక్షి కేదికొదవ
చెలువుచే మరుమాట చెల్లించుటయె కాని హిమశైలతనుజాత కేమికొదవ
నాథునిజాస్యమొందఁగఁ జేయుటే కాని యిలజహ్నునందన కేమికొదవ
కాంతునిగోత్రారిఁగాఁ జేయుటే కాని యింద్రుపట్టపురాణి కేమికొదవ
తరము గావింపరాదె యీతరలనయన, తోడ వారలననుచు బంధువులు పలుక
విభున కత్యంతభాగ్యంబు వెలయఁ జేయు, కీర్తితగుణావలంబ యామూర్తమాంబ.

వ. ఆమంథరవీర్యుం డగు తిమ్మనృపకంఠీరవుండు తిరుమలాంబయందు గంభీరభేరీమహా
రావనిర్దలితకకుప్పుటలవిశాలుం డగు తిప్పనృపాలుని రణరంగసంగతజయరమాధు
ర్యుం డగురంగరాయనృపవర్యుని నుష్ణకరతేజుం డగుకృష్ణధరాబిడౌజునిం గనియె
మూర్తిమాంబయందుఁ గర్ణాటకాధీశ్వరదయాసాంద్రుం డగు నారాయణవసుంధ
రాదేవేంద్రునిం బెదరంగమాంబయందు నమందవితరణశాలియగు రఘునాథనరనా
థమౌళిని లక్ష్మాంబయందు నౌదార్యనిస్తంద్రుండగు రామప్రభుచంద్రుని గొండమాం
బయందు ధర్మచర్యాదిలీపుండగు గోవిందభూపుని గురవమాంబయందు శౌర్యహర్య
క్షుండగు తిమ్మధరాధ్యక్షునిం గాంచె వారలలోఁ దిప్పనృపాలు శౌర్యంబెట్టిదనిన.

సీ. తనయిల్లు విడిదసేయనటంచుఁ జలపట్టు కొడుకు చేతులు పట్టుకొనఁగవలసె
తనరంభ వారికీయనటంచు వాదించు కౌబేరికుడుగర గప్పవలసె
నలుపక్కె యీగ్రామకులచెంతకును దానె చని యిష్టు డాసు కొండనఁగవలసె
దెల్లయేసిక నన్నుఁ దెమ్మందురో వార లని మూలదెసదాఁచుకొనఁగవలసె
నౌర తిప్పనృపాలబాహాసిధార, నవనివిడనాడి యొమ్మగాయముల వచ్చు
కడిదిపగఱకు నుచితము ల్నడపుహరికిఁ, జాలునసిపించెనమరరాజత్వగరిమ. 46

క. అలతిప్పధరాపాలున, కలఘుకృపాళునకు ననుజుఁడై కాహళికా
కలితధ్వనిహాలహలికా, చలవరి శ్రీరంగరాయజనపతి వెలయున్ 47

క. మానకథానిధి యా ధర, ణీనాయకమౌళి యరుల నిద్దురవుచ్చున్
మానక మృదకరడమరుస, మానకభటపటలపటపటార్భటిపటిమన్. 48

సీ. తనకుఁ గూఁతు నొసంగి తనరిన దక్షుఁ డిష్టార్థభంగముఁ జెందియవలఁ దిరుగఁ
దనకునంతపద్యార్యూఢి యొసఁగిన చతురాస్యుఁ డెపుడు విచార మందఁ
దనపైఁ బదం బమర్చిన పురుషోత్తముం డొందు నిరాకృతిఁ జెంది నిలువఁ
దనకు సత్కృతిపతిత్వం బిడిన బుధేంద్రుఁ డాశానువృత్తి నిత్యంబు మెలఁగ
వెలయు టిది యెల్ల యేదానవిధమటంచుఁ, జంద్రనీరదశిబికర్ణసరణిఁ గేరి
సుకవివర్యుల కఖిలార్థనికర మిచ్చుఁ, బ్రకటగుణుఁ డైన శ్రీరంగ రాయనృపతి. 49

క. ఆతనితమ్ముఁడు కృష్ణధ, రాతలనాయకుఁడు వెలయు రంభావైరి
వ్రాతమకరాంకకేళీ, దూతీకృతహేతిలలితదోర్దళుఁడై. 50

క. మూర్తిమాంబాతనూజుసత్కీర్తినీయ, భవ్యరవితేజునిబిడవైభవబిడౌజు
నతులరేఖాతిచంద్రునారాయణేంద్రుఁ, బ్రకటగుణసాంద్రు సన్నుతింపఁగఁ దరంబె.

సీ. బహువర్షములుగన్న పాథోధిస్వామి నవ్యలావణ్యావర్ణనముఁ గనియె.

సగరనృత్తి నెసంగుజహ్నుమానితనూజ యమృతప్రవాహవిఖ్యాతిఁ గనియె
నరపదిగ్బహులాస్య మరయనికావేరి రంగస్థలాభివర్తనముఁ గనియె
గడు నుగ్రగతి యెఱుంగనినర్మదానది సోమోద్భవాదివిశ్రుతులు గనియె
నేకమాయని పట్టాభిషేకసమయ, మందు నిజవారి యొసఁగుభాగ్యమున నట్టి
వీరవేంకటరాయభూవిభునికరుణ, నెలమిఁ బాలించె నిల నారణేశ్వరుండు. 52

సీ. అఖిలంబునకుఁ బ్రపంచాంగంబుఁ దెలిపి సత్రములపాలకుఁ బోత్రిరాజుఁ దగడి
కలభారతస్ఫూర్తిఁ దెలియంగఁజేసి దానములు చేకొను నాగసమితిఁ దగడి
పండ్లు గన్పట్టంగఁ బనసఁ జూపుచు ముష్టిఁ గైకొను కులధరాగ్రణులఁ దగడి
కౌముదీరుచిఁ దెల్పి కడునాదిభిక్షుకాభరణాఖ్యుఁ గనుఫణిప్రభునిఁ దగడి
వచ్చి చేరిన ధారుణీవనజముఖికి, నీరదులపేరివెలిజరీచీర లిచ్చి
నెనరుతో గంధ మొసఁగి మన్నించునాతఁ, డధిపమాత్రుఁడె నారాయణాధినేత. 53

గీ అట్లు పెదరంగమాంబామృగాయతాక్షి, తనయుఁ డైనట్టిరఘునాథధరణివిభుఁడు
తరణినిభుఁడు ప్రీతాపసంతతులవలన, నంచు బుధలోకమెల్ల వర్ణించ మించు. 54

గీ. అల్ల శ్రీరంగరాయ ధరాధినేత, దేవతాభక్తినికురుంబఁ దిమ్మమాంబ
వరసరోవరకాదంబఁ దిరుమలాంబఁ, దనకు దేవేరులై మువం బెనయ వెలసె. 55

మ. అతఁ డాతిమ్మమయందు వేంకటనృపాధ్యక్షున్ రిపుక్షేపణో
ద్ధతు రంగాధిపుఁ దిర్మలాంబవలనన్ ధర్మాత్ము గోపాలు స
న్నుతకీర్తిం జిననారనాఖ్యుఁడగు నన్నుం గస్తురింద్రున్నమం
చితకీర్తి న్రఘునాథుఁ దిమ్మవిభుఁ గాంచె న్నజ్జనాధారులన్. 56

గీ. అతని యనుజన్ముఁ డైనకృష్ణావనీంద్రుఁ, డెలమి రుక్మాంబ వలన నహీనగుణుల
రంగనృపు సాంద్రతరదయారామచంద్రు, వేంకటపతీంద్రు వేంగళవిభునిఁ గనియె.

మ. అలతిమ్మాధిపు నారసేంద్రుఁడు దయాధారుండు నన్నుం జయో
జ్జ్వలుఁ గృష్ణాధిపుపుత్రు వేంకటపతిత్మాకాంతచంద్రున్ గుమా
రులుగాఁ గైకొని ప్రోచెఁ గాన నతఁడే రూపింపఁగాఁ దల్లిదం
డ్రులు దైవంబును నయ్యె నిద్దఱకు నెంము న్సందియం జేటికిన్. 58

సీ. చలపట్టెనా వైరిజనపాలకుల నొక్కముక్కాడనీయక యుక్కడంచుఁ
బూనెనా యరిధరాభుజుల నంతఃకలహంబు గల్పించి పాయంగఁ జేయు
నెంచెనా పరిపంథిపృథివీపతుల దాడివెడలించి తనవెంటవెంటఁ ద్రిప్పుఁ
దలఁచెనా రిపురాజిఁ దనహజారంబునఁ బడిగాపులై తడఁబడఁ గఁజేయు

నితని తోడుత వైర మీడేఱ దనుచు, సకలధరణీశు లెపుడు నిచ్చక మొనర్ప
వీరవేంకటరాయభూవిభునికరుణఁ, బరఁగు నారాయణక్ష్మాపాలవరుఁడు. 59

సీ. తనమాటకాంచికా తంజాపురీమధురాధినాథులకు నెయ్యంబు నెఱపఁ
దనచీటి గోలకొండనరేంద్రముఖధరాధవపద్మబంధు లౌదల ధరింపఁ
దనకీర్తి మల్లనంతనృపాలముఖ్య గోత్రామరేంద్రులు గొనియాడికొనఁగఁ
దనదానగుణము గోదావరీతీరభూనిర్జరేశ్వరులు వర్ణించుకొనఁగ
వెలయు వేదండగండనిర్గళదనర్గ, శమదధారాధునీనాథకుముదబంధు
కార్యకృడ్డిండిమారావధుర్యసైన్యుఁ, డతఁడు ప్రభుమాత్రుఁడే నారనాధినేత. 60

షష్ఠ్యంతములు.

క. ఏవంవిధవసుధాసం, భావిత బహుథాకథాతిభానీరధికిన్
గ్లావధికశిశిరనిజవీ, క్షావధికార్పణ్యబుధమహాసేవధికిన్. 61

క. స్ఫుటధాటీభటకోటీ, చటులాటీకనహతారిజనపతికి శచీ
విటగోత్రోత్కటమిత్రో, ద్భటచిత్రోజ్జృంభితప్రభావద్యుతికిన్. 62

క. మణినాగనగరకాంతున, కణుమధ్యాజనమనోజయంతునకుఁ గుధృ
ద్గణగణితరామణీయక, మణిఘృణిఫణితాతిమంజిమనిశాంతునకున్. 63

క. విస్ఫురబహువిధవైభవ, హసితేంద్రున కసితకేతనాలోకనమా
త్రసముత్త్రస్తారిధరా, పసమూహావనచలత్కృపాసాంద్రునకున్. 64

క. వీరారివారవారణ, వారణసృణికింగవీంద్రవర్ణితవిద్యా
పారగతాదిమఫణికి, న్నారాయణధరణియువతినాయకమణికిన్. 65

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన కువలయాశ్వచరిత్రంబునకుం
గథాక్రమం బెట్టిదనిన. 66

ఉ. శ్రీమహితంబు భారతవిశేషకథావిధము న్విహంగమ
గ్రామణు లేర్పడం బలుకఁగా విని భావనిరూఢహర్షుఁడై
జైమిని యాఋతుధ్వజుని చందము లందము లయ్యెఁ దెల్పర
య్యామతి యాతఁడే కువలయాశ్వుఁ డనంగఁ బ్రసిద్ధిగాంచుటల్. 67

క. అనినన్విని జైమినిమునిఁ, గనుఁగొని విహగంబు లతనికత యిట్లనుచు
న్వినిపించె సుధారసగుం, భన గంభీరాతిజృంభమాణవ్యాహృతిన్. 68

క. శ్రీకరమై నానావిధ, వాకరమై యగ్రచుంబితాంబరబహుర
థ్యాకేతనాతిసుందరమై, సాకేతపురీవరంబు సన్నుతికెక్కున్. 69

సీ. ప్రాకారశశికాంతపఙ్క్తికాంతులు చుట్టు నూలిపోగులచాలు లీలఁగాంచ
విడికెంపుగుంపుఁ జెక్కడపుఁ జొక్కపుఁ గోటకొమ్మలు జోతులయెమ్మెఁ దాల్ప
నవరత్నమయనూత్న వివిధవీథీరాజి యమరికప్రోలుసోయగము చెందఁ
బైఁడికుండల సేరపడినముత్తెపుమేడ లైరేనికడవలయంద మొంద
జయరమాసతి తత్పురీశ్వరవివాహ, గరిమ నాలవనాఁడునాకబలి చల్లఁ
దమమహిమ మింటినంటుభక్తంబులనఁగ, సొగసుఁగనఁజాలుఁగడురేలుచుక్కచాలు.

చ. దళములచాలు మిద్దియలతండముమేలు విచిత్రపత్రము
ల్చెలఁగెడి తీఱు నీరములు చెందినసౌరను గాక రాజురా
కల విలసిల్లునంచుఁ బురకంజముఁ జేరె రమావధూటి త
జ్జలజగృహంబులం దలిమిషంబున లక్కను ముద్రవెట్టుచున్. 71

ఉ. కోటకు నస్థిభార మొనగూర్చ తటింబలియిచ్చు నేమపుం
జీటులు కొమ్మ దీర్చునెడ శిల్పకు లంతికవర్తి సత్యలో
కాటనతత్పితామహుని హస్తముఁ జేర్పదు రాతఁ డాత్మ నై
శాటవిరోధిఁ గన్నఁ గొదవంచుఁ గటారి యొఱం దగుల్పఁగన్. 72

చ. కలిగిననేమి జాణలు జగంబున నంబుధినాథువంటిజా
ణలు గలరే యదెట్టులనినం దనలో మణులెల్లఁ బౌరరా
జులు జవరాండ్రకుం జికిలిసొమ్ములు సేయ నగడ్తపేర వా
రలజలఖేలనత్రుటితరత్నములం గిలుబాడు నిచ్చలున్. 73

ఉ. అంబుధి మేదినీవసనమై కనుపట్టుటఁ గట్టిపెట్టి ని
క్కంబుగఁ గోటచుట్టుఁ బరిఘాకృతి నుండుట యేమి యంచు నెం
చం బనిలేదు మందరరసాధ్రిసమాంబు విహారితత్పురీ
శంబరలోచనాజనకుచక్షతి సారదివృక్షువై సుమీ. 74

చ. అగణితకేళిఁ బ్రోలిజనరాలిగము ల్వనపాళి నాడఁగా
నగడితఁ దేలి యోలినురగాళికచాళి తదీయవేణి సో
యగములు బాళి వృచ్చిలి పయూళిగ నెమ్మిగయాళి జాడమై
డిగుననుజాలిఁ గ్రమ్మఱి వడిం జను గూఢపదత్వసంపదన్. 75

చ. పురిఁ బరిఘోరగీనికరము ల్జలనూత్రిమువెంట సౌధమం
దిరములఁ జొచ్చి యందుఁ దరుణీతనుగంధము కాలిసంకలై
నెరయఁగ నిల్చి కేకిరమణీపిహ్పృతు ల్మెడవట్టిద్రొబ్బగా

సరిగి తదీయసూతిఁ గొనియాడు నిజాప్తులు మూఁగి యూఁకొనన్. 76

మ. తళుకు న్మేడలమీఁది చేడియల చేతత్తేటమిన్నేటిలోఁ
గలయం గానఁబడెం దదంబువిహరద్గంధర్వ లీక్షింపఁ ద
ల్లలన ల్గన్గొని యద్దపున్ముదుపు శేలాచూడఁగా నంచు వా
రలచూపుల్మరలింతు రల్లన మిటారంపున్నునుంబల్కులన్. 77

సీ. కార్యత్వరాగతాగతసౌరకులవారకాంతలు చేదివ్వె సంతరింపఁ
బూర్వాభిసారసంభోగానురాగతారావధూమణి చంద్రురాకఁ గోరఁ
గేలిలాలసమరుద్బాలికాపాలిక ల్కాడఁగి చీఁకటిమొట్టికాయలాడ
మనువదాజ్ఞాలంఘనఘనజాంఘికభటోత్కరములు కాణాచిగా రమింపఁ
దనరువనరుహనాభనూతనరుచిప్ర, చండపురనీలజాలక సౌధయూధ
కాంతిసంతానమంతరధ్వాంతరోహ, వీథిసురపట్టనాధ్వాంతరోధి యగుచు. 78

శా. ఈశౌనీలపుమేడల న్శుభవిధాయిస్వర్ణపాంచాలికా
కేళుల్మేలగు పాండురాజభవభక్తిన్మించియు న్సౌరభా
వాలోద్వేలశిలీముఖప్రభల భాస్వన్నందనాలింగనే
చ్ఛాలబ్ధిం దగి యక్షయాంశుకతతి న్సంధించుచుం దత్పురిన్. 79

గీ. రవిరథతురంగములు నిబ్బరముగ వచ్చి, హర్మ్యముల నిల్చి వేసవి నచటిముద్దు
గుమ్మ లచ్చపుఁ జిమ్మనగ్రోవినీట, నురుఁగుఁ గడుగఁ బతిభ్రాంతి దొఱఁగి యరుగు

సీ. సకలాగమస్ఫూర్తిఁ జరియించుభూసురు ల్పనసలు కొన్ని యేర్పఱచు టరుదె
యనుపమధైర్యశౌర్యారూఢి గలనృపుల్ ఘనచక్రవైభవం బెనయు టరుదె
రాజరాజసమృద్ధిరహిఁ గల్గు కోమటు ల్వరవైభవంబున వరలు టరుదె
కువలయప్రఖ్యాతిఁ గొమరొందు శూద్రులు ద్విజరాజభక్తి భావించు టరుదె
యనఁగ సుమనఃప్రవృత్తిచే నతిశయిల్లి, యచ్యుతస్థితిఁ జెంది కర్ణాతిసహ్య
సరణి గణనకు నెక్కుచు సరసులందు, వెలసి సన్నుతిగాంతు రవ్వీటియందు. 81

సీ. పట్టపుటేనుంగు పజ్జలబిరుదఢక్కారావమాలించి యట్టె తూఱు
దాని సవ్వడిఁ దీయఁ దళుకుగోడల మచ్చుఁ దమనీడఁ జూచి యుద్ధతిని గ్రుమ్ము
నాచెంత గరిడీలనమరు సాదనప్రేఁత విని యచ్చటికి గిరుక్కునను మరలు
నదిచూచి యదలించు నాదికట్టికవారిఁ బైనెత్తు బంధముల్తోనె తునియ
రెక్కలన గంటలమర సారించి చాఁచుఁ, గరము పిలిచినవారలఁ గదియనీఁడ
దరలు ననిమావటీంద్రుఁ గొంచలపడంగఁ, గదలు విభులఁ బట్టపుఁ గంధకరులు. 82

చ. అనిలుని జేసె లేడి భువనాంచితపావనమూర్తి నైనతే
యుని విధమంటిమేనిఁ బురుషోత్తము నెంచుననామధేయుఁగా
నొనరిచె నంచు నచ్చటిహయోత్కరము ల్బహుమండలప్రవ
ర్తనము జగత్ప్రసిద్ధగుణధారలుఁ జూపు నిజేశ్వరాళికిన్. 83

చ. ఉరగకులోద్వహుండు పగయొప్ప దటంచును దార్క్ష్యసంగతిం
బరఁగఁ దలంచి వజ్రసుషమాతిరమాపరమానుషక్తి చే
నరదములయ్యెఁగావలయు నప్పురరాజమునందుఁ గాకచో
హరిపదమందు మేల్పడగలందునె చక్రివిధంబుఁ జెందునే. 84

చ చలువలు గట్టి చన్నులహుసారుగ గంధ మలంది కప్పురం
బలరెడి ముత్తెపుం బరణు లంది తనర్తుల్ గట్టి వాల్చెలుంకు
తెలియఁగ నాత్మకాంతిధవళీకృతపద్మభవాండమున్ గరా
మలకముఁ జేసి నిల్చు పురమానవకీర్తిలతాంగులోయనన్. 85

సీ. ననవింటివాని సానాకత్తి పరుఁజు పెక్కుల చొక్కటపు సాముకొండెలలర
మురువుదీర్చిన చన్నుమొలకయద్దములకు గవిసెనల్వాలెఁ జనుకట్టులమరఁ
దీవలపైఁ బూవుఁదేనెసోనలలీల మేనుల సంపెంగనూనె తనర
బటువు గద్దియలపైఁ బట్టుగద్దెగ రీతి జఘనదేశముల హిజారులమరఁ
గడగి మీఁదటికన్నెఱికంబుఁ జెఱప, నొకనికొకఁడు వితాకొలారకములనుపఁ
దళుకుఁ గాంతురు వింతసాదనలఁ దీఱి, గుడిపెడలి వచ్చుబోగంపుఁ బడుచు లచట.

క. కాదంబరి స్వాదించియు, మోదంబునఁ గౌముదీసముస్మేషముసం
పాదించియుఁ దబ్బిబ్బగ, వాదింతురు రేలు వారవనితలు వీటన్. 87

చ. తొలఁకెడుతావిగంపవోడి తూరుపువాలుఁగఁబట్టి మల్లెపూ
వలపులు కొల్లలాడి హిమవారిఁ గలంచి మెఱుంగుఁబోండ్లగు
బ్బలపయిచంద్రకావిజిగిపయ్యెదకొంగు లెడల్చి యొందు మై
దెలియక తూలుకొంచు వలిదెమ్మెరలాహిరికాఁడు ద్రిమ్మరున్. 88

క. ఆనగరంబు ఋతుధ్వజ, భూనగవరవైరి యేలు భూమహిమధరా
ధీనధరాహీనధురా, హీనకరారచితకీర్తి మృదుకంచుకుఁడై. 89

క, చకచకితనఖరముకుర, ప్రకరముఖచ్ఛాయఁ దొంటిభంగి గనుటనో
వికటమహిపాళితత్పద, నికటంబున వ్రాలి లేవ నేరకయుండున్. 90

సీ. అనిలబాణము శత్రుజనులకు సెలవిచ్చు జోగులై భోగులై స్రుక్కఁజేయ

వారిదాస్త్రము వైరివీరులఁ జాలించుఁ గర్వాంధులై గాలిఁ గమిచిమ్రింగ
నంధకారాంబకం బరుల కప్పన యిచ్చు నిహతులై కమలినీనేతఁ బొదువ
నహిశరం బహితరాజాళి కానతియిచ్చు శబరులై కీకససమితిఁ బొదువ
నౌర యీరాజవరుఁ జేరి యసమజన్య, మందు నివియెల్ల స్వామికార్యస్వకార్య
ములను వంచనలేక వతిఁగాలఁ దొడంగె, గాఢమతిశాలిమంత్రిపుంగవు లనంగ. 91

శా. ఆలీలాజలజాస్యుఁ డశ్వతరుఁడన్ వ్యాళేంద్రుపుత్రు ల్నయ
శ్రీలాసిస్వచరిత్రు లిద్దఱు నిజస్నేహాతిరేఖాజహ
త్కేళీలోలతఁ దన్నుఁ గొల్వ మది నుద్దీపించు ప్రేమంబునం
గాలక్షేప మొనర్చె దుష్టజనశిక్షాశిష్టరక్షోద్ధృతిన్. 92

సీ. ఒకవేళ దండనాయకులు పౌజులుదీఱి పాడఁగానఁగా స్వారిపోయి మరల
నొకవేళ వెనువెంట నూడిగాల్గొనుచు ఘోట్టాణంబునెక్కి జోడనలు చూపు
నొకవేళ మంత్రిగాయకముఖు ల్గొలువఁగా సుముఖుఁడై నిండోలగమున నుండు
నొకవేళ మాఱువాలకముతోవనిసవాయంబుగాఁ బురశోధనం బొనర్చు
నొక్కవేళను భరతశాస్త్రోక్తరీతి, జాణలునటించు నాటకశాలఁ జూచు
నిట్లు వారాశివేలాపరీతభూమి, పాలనశ్రీల నారాజు బరఁగునంత. 93

మ. బిలనిశ్చేష్టజరద్భుజంగము తదాభీలాతిఫూత్కారగా
రళఘోరానలభావదాయకదవవ్రాతంబుఁ దచ్చాంతిపీ
త్యులలచ్చైచ్ఛవలీనీభవిష్ణుమృగతృష్ణాలీలమై యుర్వరం
గలయం బర్వె నిదాఘకాలము సమగ్రక్లాంతదిగ్జాలమై. 94

సీ. జలవిహంగములు శుష్యజ్జలాశయముల కితరపక్షులఁ జేరనీక తఱిమె
వనకరుల్దవవహ్ని యనుజాంజములు సోఁకఁగరము లెత్తుచుఁగొంచపరువువాఱెఁ
జిలువచాల్కలుగులోపల స్రుక్కి యన్యోన్య ఫూత్కారపవనాప్తిఁ బొట్టనించెఁ
బులు లాఁకట నలంగి బొరియలడాఁచిన పలలంబులకుఁ బోను బాలుమాలెఁ
దమకుఁ బాన్పైనతరణికాంతములు పొదల, యాకుసందులఁ బొడయొండలంటిప్రక్క
చుఱుచుఱుకుమన్న మెకములు గెరలిబెదరి, గొరిజడాఁటుగఁబరుగెత్తి తిరిగిచూచె. 95

సీ. యతిజను ల్చక్రవాళాద్రియవ్వలిమునీంద్రులతోడ మాలిమి గలదటంచు
ఫణివరు ల్పాతాళపతియైన యురగేశ్వరుఁడుమాకేలినవాఁడటంచు
నదులు పంకజభవాండము చుట్టికొన్నట్టి యుదధిరాజున్నాఁడు గద యటంచు
నంచలు సత్యలోకాధీశుఁడగువాని సొగసుతత్తడి మాకుఁజుట్ట మనుచు

నక్కడక్కడి కరుగ నుపాయ మెంచఁ, గానెబీ బెంచ మార్తాండకరగృహీత
సలిలసింధువినిర్గతజంతుకబల, నాగ్రహవ్యగ్రబాడబాత్యుగ్రమగుచు. 96

చ. మిటమిటయెండవేఁడిబలిమిం దెలిసమ్మల తేకుసందులం
జిటుకుమనంగ నోడి నివసించి తదగ్రమరంద మప్పట
ప్పటికిని మూఁతిముట్టి పైఁబైఁబడి చల్లఁబడంగఁ బ్రొద్దుగ్రుం
కుటఁగని యంతటన్ వెడలుఁ గోడెమిటారవుఁ దేఁటు లత్తఱిన్. 97

సీ. కావళ్ళ గలిగెఁ జొక్కపుఁ గప్పురపుఁ బల్కు లడరించు నేడాకుటనఁటులకును
సుంకంబులుడిగె మెచ్చులు రాగుబాళించు చేవయెక్కు మలాక చెక్కలకును
హెచ్చుకట్టడి గల్గె నింపుగారవమాడ వళిమద్దుచాయలవారలకును
మన్ననల్గలిగె మేల్పన్నీరుచెంబు తేర్పఱచి తెచ్చినయపరాధులకును
హుజురుకొలువులు గలిగె సొంపౌలుకు తేట, నీటికొలఁకులలో బెండు నిండువగల
దెప్పపై బొండుమల్లెల చప్పరములు, నెరయఁజేసినవారికి దొరలచేత. 98

మ. కొలఁకుందామరతావితెమ్మెరలసోఁకుల్దెచ్చు ముత్యాలత
ల్పులబల్సోరణగండ్లచాయఁ గపురంపుంగుంపు సొంపూను మే
ల్మలకాగంధపుతేటతోడి జిలుగుంబన్నీటిధూమ్రంపుఁది
త్తులచేఁ బొద్దులువుత్తు రత్తఱిని గాంతుల్కాంతలు స్మేరలన్. 99

చ. అలసిన మమ్ము మింటికెగయం ఘటియించి భరంబువాపు వా
త్యలఁ గనుఁగొన్నఁగాని తనకబ్బదు హర్షమటంచు శేషుఁడ
ర్మిలిఁ దలయెత్తిచూచు బిలరేఖలన న్మడుగుల్చెలంగ ని
ర్జలలసితాబ్జకోరకపరంపర తత్క్షణమండలంబుగన్. 190

క. పరుసైన యెండమెండున, నరవర్లై హాయిలేక యలజడి పడఁగా
సురగాలి యేఁచెఁ బ్రజలం, గఱవుకుఁ దోడావపంట గలిగిన కరణిన్. 101

క. అపరెడు నదీజలంబుల, నెడవాయఁగలేక యవిమహిం గ్రుంకినచో
నడుగంటె నిలిచి తెలిపిన, సుడులనఁగాఁ జెలమలింపుఁ జూపెం బ్రజకున్ 102

గీ. కూపములమీఁదఁ గలలోభగుణముకతనఁ, దూఁచికైకొను కైవడిఁ దోఁచెనపుడు
హాలికజనములుపరికల్పితాంబుయంత్ర, ములజలంబులఁ గ్రహియించుచెలువు మెఱయ

క. జడజవనబంధువేఁడిమి, నుడికెడు పుడమికి నొకింత యూరటసేయ
న్నడుమనెలకొన్న వెన్నెల, వడువున శాల్మలుల తూలవారము నెఱసెన్. 104

గీ. అట్టిగ్రీష్మర్తునందు నయ్యధిపమాళి, యతులతరభోగభాగ్యంబు లనుభవించె
ననిన జైమినిమునియావిహంగములన, నంతరకథావిధం బెట్టిదని యడిగిన. 105

ఆశ్వాసాంతము.

మ. మృదువాణీసుమచాప చాపలపలాయిద్వేషిరాజన్యకా
స్వదితాశాంచలభాగ భాగవతసంపన్నిత్య పూజాలస
త్సదనాధిష్ఠితవిత్తవిత్తమ సుతస్వచ్ఛస్వకీర్తిచ్ఛవి
చ్ఛిదురేందుద్యుతికాండఖండదతి నాసీరైకభేరీరవా. 106

క. గాంధర్వరసిక యౌవన, గంధర్వవిపత్సఖర్వగర్వవిదళనా
సంధానధురంధర బల, సంధానపరశురామ సంగరభీమా. 107

మత్తకోకిల. నందనందనపాదసత్యభినందిమానససింధుగో
విందసన్మణినాగపట్టన విశ్రుతప్రభుతోజ్జ్వలా
చందనైందవసుందరీహరిచందనద్రుమనవ్యప్రతి
చ్ఛందనూతనకీర్తికందలచంద్రికాంకదిగంకణా.

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమ స్వయాభరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మానసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్ర కాశ్యపగోత్రపవిత్ర జాతివార్తాకవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రం బనుమహాప్రబంధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరమణీనందనరే, ఖారాజన్మూప వైరికైరవవల్లీ
సూరప్రతాప సవరము, నారాయణభూప కీర్తిజనప్యకలాపా!

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
నంత నానర్వసర్వంసహాధినాథ, జంభసంభేది యత్యంతసంభ్రమమున.

గీ. ఒక్కనాఁ డంతిపురమున నుదుట బిగువు, గబ్బిగుబ్బెతగము లూడిగములు సలుప
రాజవర్యుఁ డరా కజారమున దొరలు, గాచినా రని హెగ్గడికత్తె తెలుప. 3

సీ. పచ్చకప్పురము సోఁబాలు గూర్చి కురంగమదమున గీఱునామంబు దిద్ది
యలకుపెత్తులరూపు వెలిసూపు వలిపెంపు జాళువాసరిగరుమాలు చుట్టి
మొలకవెన్నెలలబారులు దీరు కట్టాణితెలిపాలకాయయొంటులు ధరించి
క్రొత్తముత్యపుమేలుకుట్టుఁ జీనాపట్టుఁ బసుకబంగరుపూలపట్టెఁ బూని
పికిలిపూబంతి దంతపుఁ బిడి కటాని, పోఁతయొఱ వంకమొలపంకి పొంకపఱచి
తమ్మిదోయిమ్మిజోడుసాదనలహరువు, వ్రాఁతపనిదుప్పటివలివాటు వైచి. 4

చ. ఉడిగపుటింతి కట్టెదుట నుంచినపావలు రాజసంబునం
దొడిగి మెఱుంగుటుంగరపుఁ దోరపుహీరపుమించుమంచుపైఁ
బడఁ దులకించు కల్వవిరిబంతులమించు మదాళిమాలిక
ల్బడి నిరువంకవైచు తెలిపావడచోఁపుల వీఁగిపోవఁగన్. 5

చ. చెలువలు వీచు పూసురటిఁ జిందినతెమ్మెరల న్నుమాలుచుం
గులు గదలంగ వాఁడికొనగోరులసోఁకుల గబ్బిగుబ్బచా
యల గరుడాల్చు నిద్దఱు లతాంగులు మూఁపులఁ జేతులూఁదిరాఁ
జిలుకపటాని తేరిచొర చెన్నున నంతిపురంబు వెల్వడెన్. 6

క. సకియలు సాహో యనఁగా, నకలంకశశాంకమణిగణాంతః ప్రతిబిం
బకలాకలనాద్విగుణిత, సకలానుగవారమగు హజారముఁ జేరెన్. 7

గీ. చేరి జగజోతిమకరాతి చెక్కడంపుఁ, గలికినీలంపుమెట్లు సింగంపుగద్దె
నుహుతకాల్పట్టుజిగి యద్దయొఱుగుతోడి, సొగసు నిద్దంపుఁ బట్టుగద్దిగ వసించి. 8

సీ. చెవినిండఁ జేరి నిల్చినప్రాయసముఫారి ముసలకమ్మల కొప్పనులు లీఖించి

దిక్కులనుండి యేతెంచు మన్నీలమంత్రులతోడ నుచితంపుఁబలుకు పలికి
సమయోచితముగ హాస్యము లొనర్చు విదూషకులదిక్కు మొలకనవ్వొలుకఁ జూచి
యవసరంబులవార లవధారనుచుఁ దెల్పఁ బోదఁగని వారికింపులు వెలార్చి
సత్కవీంద్రులు రచియించి చదువుపద్య, సమితియం దొరపారలు చక్కదిద్ది
ప్రౌఢి గనిపింపఁజేయు భూపాలుకొలువు, ప్రజలకవ్వేళఁ గన్నులపండువయ్యె. 9

చ. ఇటువలె నున్నవేళ ధరణీంద్రునిమ్రోలి కవేలనీల సం
ఘటితఖలీనలీనసురుఖచ్యుతఫేనవిరాజి తేజి యొ
క్కటి తుదివాగె పూని వెనుకం గొనిరా మునిరాజువచ్చె న
చ్చటి కని గాలవుండు పరిపుష్పరిపక్త మహాచ్ఛతంబుగన్. 10

మ. జలజాప్తోపమతేజ మంజలిపుటీసంధానము స్సంభ్రమా
కలితోత్థానము భక్తిపూర్వకనమస్కారంబు నామ్రేడితో
ద్గలితాంతస్తుతివారముం జలుపశిక్షాదక్షుమై సభ్యవ
ర్యులకున్ విస్మయమునింప సంయమివరేణ్యుం డొయ్యనం జేరినన్. 11

క. ఎదురేగి శిరోగ్రముతత్పదయుగళము సోఁక నృపతి ప్రణమిల్లి ప్రియం
బొదవఁగ నర్ఘ్యాదికవిధి, నెప రంజిలఁజేసి వినయ మొనయఁగ ననియెన్. 12

క. క్షేమమె కద భవదాశ్రమ, భూమి న్నీవారవారిపూతద్వ్యమిథస్సం
గ్రామారంభవ్యృగేంద్ర, స్తోమంబులకెల్ల నోవిశుద్ధచరిత్రా! 13

శా. స్వామీ మీసుముఖత్వమే కుశలవాచారీతిఁ గన్పించు నే
నామీరాకకు నన్యకారణము గాన న్నన్నుధన్యాత్మునిం
గా మోదంబునఁ జేయవచ్చితిరి తక్క న్వేఱు కామత్వ మి
క్లేమేనున్న నుపేక్ష సేయకయ మానీ యానతీవే దయన్. 14

సీ. ఐశ్వర్యగతిమీఁద నరుచి పుట్టినఁగాని బలహంత మీచెంత నిలువవెఱచుఁ
జక్కఁదనంబుపైఁ జౌక దోఁచినఁగాని సురభామ మీసీమ చొరఁగ వెఱచుఁ
దనవేరుమాత్రంబు కనరువేసినఁగాని హరిపట్టి మిము గిట్టి యరుగ వెఱచు
విబుధధామముమీఁద వెగటు గల్గినఁగాని వనజారి మిముఁజేరి చెనకవెఱచుఁ
గానఁ దావకనియమవిఘ్నంబు నడుగ, నలికెవనుగాని యోమౌని యట్టులేని
ఘోరమామకతూణీరగుప్తశాత, శరమునకు నొక్క చెలాట సవదరింపు? 15

లయగ్రాహి. అంగజమదాపహశిరోంగనటత్సురపథంగురతరంగఘునరంగపరిధారా
సంగతి మహీపాలయువుం గనెఁక మీఱునొక యంగగొనువేగ మొనయంగలిగితేవన్.

రంగు మెయిచందము మెఱుంగు మొగమందము చెలంగ నునుగంధము పొసంగ నిదిగో విమా
చెంగట నెనిల్చెను దురంగమము వచ్చిన తెఱంగు నెఱుఁగంగఁ బలుకంగదవె మానీ. 16

ఉ. నావుడు మోమున న్మొలకనవ్వొలుకం దమవారిఁ జూచి యా
హావినయంబు గంటిరిగదా యనుచుం దలయూఁచి యాగదీ
క్షావిధిముక్తమిత్రమితికర్షణకర్కశమైనకేల నా
భూవిభుమేను తట్టి మునిపుంగవుఁ డిట్లనియెం బ్రియంబునన్. 17

ఉ. అంతటివాఁడవౌదువె కదయ్య తలంపఁగ శత్రుజిన్మహీ
కాంతునిపట్టివే యఁట యఖండమదారివిదారణక్రియా
కాంతపరాక్రమంబు లడుగన్వలెనే మఱి యాదిగంతవి
శ్రాంతసుధీవిధేయగుణసంగతినీకె తగుం గుమారకా. 18

చ. చలపరి తావకీనభుజశౌర్యము పెట్టనికోటయై ముదం
బలవఱపంగ యాగహవిరాహరణార్థనిమంత్రణక్రియన్
బిలిచినఁగాని రాఁడు బలభేదియు నేఁటిదినంబుదాఁక నో
కులనగధీర యీనడుమఁ గొన్నివిశేషము లెన్నశక్యమే. 19

క. పాతాళకేతుఁడనియెడి, ఘాతుకుఁడొకరక్కసుండు గలఁ డంబుధర
వ్రాతారవనీతావాన, భీతానతధానసకలబృందారకుఁడై. 20

క. ఫలకుసుమబిసాదులు గం, పలకొలఁదులు దెచ్చుకతన మాలిమికాఁడై
నిలుకడఁగ మాతపోవని, మెలఁగు మవాఁడుండియుండి మెల్లనఁ బిదపన్. 21

గీ. మామకానూనజపహోమమౌనసంవి, ధానముఖమైన నియమసంతాన మనెడి
పద్మవనవైరికళ మాటుపఱప నేఁడు, రాహువైనాఁడు వాఁడు ధరాతలేంద్ర! 22

సీ. ఒకఁడైనఁ గని యెఱుంగకయుండ విపళించు సారనీవారకేదారసమితి
వెనుకవేళలు గాచి కని కానమిగ దాఁచునటవిఁ దాపసుల మృగాజినమ్ము
లాపిమ్మటను గొంప అదియేమి యనఁద్రుంచుఁ బర్ణశాలాసమీపద్రుమాళిఁ
బిదప నందఱుఁ జూడఁ గదిసి కైకొనసాగు యాగకల్పితహావిర్భాగతతులు
రచ్చసేయఁగఁ దొరకొనురాత్రులందు, మునికుమారుల బెదరించి కొనఁగ దొడఁగుఁ
గామినీమార! వాఁడు నిక్కముగఁ జేసె, నిందురమ్మన్నచోట నిల్లెల్లఁ గొనుట. 23

సీ. పొడగన్న సాష్టాంగముగ వ్రాలి చనువాఁడె యెదురుగా రారంచుఁ బవరసాగెఁ
బిలిచిపెట్టిన వన్యభిక్షకై కొనువాఁడె కోరి పెట్ట రటంచుఁ గొణఁగసాగె
నిలుచుండి చంకచేతులు కట్టుకొనువాఁడె కొలువరా రేమంచుఁ గెలయసాగె.

వినయంబుతోఁ జేరి పనియేమి యనువాఁడె యరయ కర్జాదిష్టు లనుప సాగెఁ
దనవచోదోషము క్షమింపుమనెడువాఁడె, యేమనిన లేని వాతప్పు లెంచసాగె
వినుము మహీకాంత కొంచెంతపనికైనఁ, బలుకులేటికిఁ గిల్లాకుపనుపసాగె. 24

చ. ఇటు లతఁ డున్నయంత ధరణీంద్ర యొకకానొకనాఁడు నాకురం
గట నడయాడు నొక్కమృగకాంతకుఁ బ్రొద్దులవేళ చాలఁ జే
రుటకతనం దపోధనసరోరుహలోచనలందఱు న్నను
త్కటగతి ముచ్చటల్నిగుడఁగాఁ గడగానని సంభ్రమంబునన్. 25

సీ. ఎన్నినేళ్ళది తానిన్నటిమొటికగా యాకొమ్మఁ గడకుఁ బొమ్మనఁగదమ్మ
పసుచుదూడలచేతఁ బనియేనెవీరేల యనసూయఁ దోడ్తేరఁ బనుపరమ్మ
యీప్రొద్దునక్షత్రమేమి లగ్నముమంచిదేయంచుఁ దగువారిఁ దెలియరమ్మ
శుద్ధవేళసుఖప్రసూతిగావలెనంచు నిలువేల్పులకుమీఁదులెత్తరమ్మ

గీ. అనుచు గుమిగూడి మృగి నొక్క యలరుదోటఁ
బూవుఁబొదరింటఁ దార్చియింపులు జనింప
నున్నతఱి మాయనైకొని యట్టెపడిన
సరణిఁ జెట్టునఁ దెగిపడ్డ కరణివాఁడు. 26

సీ. తళుకుటద్దపురంగు గల చెక్కుల బెడంగు మేలికమ్మల డాలు పాలుచేసి
తొగరుఁగెంపులపెంపు నగు మోవి నెఱసొంపు పసని ముక్కఱనిగ్గు పాలుచేసి
సింగంపుగతిఁ బూను చిన్నారి కేఁగౌను బంగారుమొలనూలు పాలుచేసి
వలిజక్కవలఁ గేరు వలువగుబ్బల తీరు పసిఁడి పైఁటచెఱంగు పాలుచేసి
తనరెఁ గనుఁగొంటిరమ్మ యువ్వనితయనఁగఁ, దగినకాంతావిలాసంబుఁ దాల్చివచ్చె
గిలుకుమట్టెలురవలుపావలు నుజిటులు, వడెము మసమలఁబడుకీలుజడయు మెఱయ.

చ. చెలువగు ముద్దుటుంగరపుఁ జే నెఱికుచ్చులఁ బట్టియుబ్బగు
బ్బల జిగి జాలువాఱవికె పక్కన ద్రీలఁగఁ బైఁటవాటుగా
వలపడఁ గొంకుఁజూపులు నిజాంఘ్రినఖాళికిఁ గల్వపండఁగాఁ
జెలువల చెంతకుంజనియె సిగ్గులపెండ్లికొమార్తయుం బలెన్. 28

సీ. కూర్చున్నవారు లోఁగుచు లేచి చేఁజూపి యిందురమ్మని ప్రియంబెనయఁబలుక
నిలుచున్న వారు చెంతలఁ జేరి స్వస్తిభవత్వ్య యటంచు దీవనలొసంగ
నవల మాటాడువా రవరిపాటున మర్లి యొఱపు వీక్షించి నివ్వెఱపడంగ
నపుడు వచ్చిన వార లా చెలి యెవతె యీకొమ్మ యంచును గుసగుసలు వోవ

ధీరలగు వార లూహను బేరు నడుగ, నెంచి యేమంద మని విచారించికొనఁగ
గలిచె జిలిబిలి జడదారి చెలులఁ జేరి, మచ్చుకప్పెడుదారి నమ్మాయదారి. 29

సీ. పనిలేనిపని గిఱుక్కున మోముద్రిప్పుచోఁ జెక్కుపైఁ గమ్మ తళుక్కు మనఁగ
సిగ్గునఁ దలవంచి చిఱునవ్వు నవ్వుచోఁ గెలకులఁ జికిలివెన్నెలలు గాయఁ
గొంగేలఁ బైఁటచెఱంగు బిగించుచోఁ నిద్దంపుఁ జనుదోయి నిక్కుదోఁపఁ
బలికించువారి మోములు దేఱఁజూచుచో వాలుఁజూపులు పూలవాన గురియ
నిలుచునొఱపును గరువంబుఁ దెలియనీక, పలుకుబెళుకును మొగమునఁదోఁకుదెలివి
యొదలియఁడకువనడలోనఁ బెడఁగువారి, కన్నెఁబ్రామఁగ మృగియున్నకడకునరిగె.

క. వడినరిగి రవికి రుచినే, ర్పడి మిడిగ్రుడ్డుంబునను జిక్కరించిన చెవులు
న్నొప్పవున నెత్తినవాలము, నడరఁగ నొక సింగమై మృషాంగన నిలువన్.

చ. కనుఁగొని మౌనికాంతలు కత్తాపికలౌ మది నమ్మ చెల్లఁగా
యనుచు మిళచ్ఛరీకృతభయంబు గళత్కబరీచయంబున
త్యనుపదధావనావిలమృగాంగనమున్ ముహురుచ్ఛలద్గురు
స్తనమునుగా రయంబున యదాయదలై పఱతెంచి తెల్పినన్. 31

క. కటకటఁబడి మఱి నేన, క్కుటిలక్రియగతులు గురియ గుఱి యెవ్వఁడొయం
చటునిటునారసి వీఁడఁ, పటుయోగజ్ఞానగరిమ భావించుటయున్. 32

సీ. చిరదయాగాంభీర్య పరిఖకు తాఁబేలు నవధైర్యవప్రంబునకు సురంగ
ఖలజాతిగుణలతావళికిఁ బ్రాఁకుడుచెట్టు నిష్ఠురత్వంబనునిమ్నకెరువు
క్రూరవాచాకాలకూటంబునకువార్ధి దాక్షిణ్యవన్యకుద్దామదవము
ప్రకటితాత్మజ్ఞానరవికి దుర్దినవేళ మూర్ఖతాస్థితికిసామ్ముఖ్యకరము
కోపమిటు లౌనొ కాదొయో భూపవర్య, యదియపుడు వచ్చి నామీఁదనావహించి
కటములవరించె మొగమెఱ్ఱఁగానొనర్చె, బొమలుముడివెట్టె ముకుపుటంబులుగదల్చె.

వ. అంత.

సీ. తాపసవటులకుఁ దరవాయిఁ జదివించు భాష్యమల్లంతటఁ బాఱవైచి
కొమ్మనసంగంబుఁ గోకిచెంగటమేఁతలడుగు జింకనునుల్కిపడనదల్చి
హారపూజకంబుపర్ణాదులుగొనితెచ్చు నెదుటిశిష్యులను నేమేమొతిట్టి
యాగమవాదమధ్యస్థ్యంబుగోరుప్రవీణసూరిశ్రేణి వెక్కిరించి
కళవసంబూడ జలకమండలువువీడ, జడలుమహిఁజీరఁ జేజపసరముజాఱ
దర్భముడిఁద్రెవేల ధ్యానతత్త్వంబుసోలఁ, గడిగి నిలుచుండి యాగ్రహగ్రహముఁ జెంది.

వ. అక్కటా దిక్కటాకంబు లొక్క గ్రక్కున మొక్కంపలుచు ముక్కంటికై
క్కున యక్కటికంబట యక్కటికిరాతిగఁ డియ నగ్గలపుటలుకయొగ్గి బగ్గుబగ్గు
రుమన శమనసనుజకమన సంధానకరంబగు పరుషాక్షరంబున శపియింపంబూను
నావసరంబున సరస్వతీశంబరనయన గుడిగుడి వెడలఁగడంగు నెడ జడధివసనాని
రాలంబనజనితంబుగ నొక్క వచనంబీవిధంబున వినంబడిన నాకర్ణించితి. 36

చ. పవరకుమన్న షానికులపావన కుమ్మరి కొక్కయేఁడునుం
గుదియకు నొక్కపెట్టునని కోవిదు లాడరె ఘోరసాధనా
భ్యుదితతపోబలంబిటులయో యొకరక్కసు పాలుచేతురే
మదిమదినుండి మేమెఱుగమా మఱివీని ఖరాపరాధముల్. 37

గీ. ఐన నేమాయె గనుక ధరాధిపతులు, చేయఁదగినట్టి యీదుష్టశిక్షనీకుఁ
బడినభారంబె పాపెడుబండ్లకెదుగు, కాళ్లుసాతురె యోవెఱ్ఱి కానవినుము. 38

చ. ఇదె హరి యాఋతధ్వజనరేంద్రున కిమ్మపు డాన్పపాలుఁడే
కదనములోన వీనిఁ గడికండలొనర్పఁడె నీకునేటికీ
యొదవడనన్నమాట యొకయింత వినంబడునంత మాత్రనే
కదియఁగ వ్రాలెనొక్క తురగంబు వియత్తలినుండి యత్తఱిన్. 39

క. పతయాళుతురగ సభృతో, న్నతకర్ణద్వయమునందునం గెంపులమే
ల్పతకమమరెరవికిరణం, బతిరయమునననుపవచ్చు ననువునటింపన్. 40

చ. కనుఁగొని దాని ఫాలఫలకంబునఁ గట్టినపత్రికన్ లిఖిం
చిన వివరంబుఁ జూచి సరసీజహితుండు దయాళుఁడన్పవ
చ్చినదిదియంచు భూవలయసీమ దిరంబును జుట్టివచ్చునం
చనఘుతదాఖ్యయుం గువలయాశ్వమటంచు నెఱింగి నెమ్మదిన్. 41

సీ. వరదానములకునై వచ్చువాక్ప్రియకారి ముచ్చాయ లెఱుఁగించు మొగము దెల్ప
యాగభాగాసక్తి నరుదెంచు పాకారి యేఁకారి యిది మాకు నేల యనఁగ
వనవిహారాపేక్ష వచ్చు క్రొన్నెలదాల్పు జక్కిమార్పులకు హెచ్చరిక పడఁగ
మునులసేమ మెఱుంగఁ జనుదెంచు కరివేల్పు దండనాథుని సమాధానమనుప
విని వినమి చేసి పని గలదనుచు వారిఁ, గూడ దనిత్రోయవలెఁ గద యేఁడజోలి
మాకు నేటికి వారితో మచ్చరంబు, సొమ్ము సొమ్మునఁ గూడఁ జేర్చుటయె నీతి. 42

చ. అనితలపోసి యేనిటురయంబునఁ దెచ్చితి నత్తురంగముం
గనుఁగొను మిత్తురంగము వికల్పిత సత్తురహేషచేఁ బరా

కని మహాప్రసన్నమన్మృగముఖంబున సారెకుసారెకు న్నలా
మొనరుచు దీవెఁ గైకొని జయోన్నతిఁ జెందుము రాజనందనా 43

చ. అనిన మహాప్రసాద మిపు డానతి యిచ్చితిరేకదా యిఁకం
గనఁబడెఁ జెల్పనేమిటికిఁ గార్యముఖంబున స్వామిచిత్తమే
యనుచు నదేల కావలసినం దనుజు న్వధియింపఁ జాలరే
నను గరుణావలోకనముసం ఘనుఁ జేయఁగఁగాక వచ్చుటల్. 44

సీ. చాయలొందినదంచు సంతరించిన వాలుచూరకత్తి పరీక్ష చూడఁగలిగె
తరతరంబులనుండి దాఁచినా రనివిన్న కఱకునేజామేలు గాంచఁగలిగె
ననిలోనఁ దనుఁగాదు ననిచెంచులర్పించు కేడెంబువాడి వీక్షింపఁ గలిగె
పందెమొగ్గినఁ గూడఁ బగఱ గెల్చుకటారియిదిదని వగనిశ్చయింపఁగలిగె
స్వామి మీకతమున నిట్టి చాకపసికి, మీరు వేంచేయవలయునే మీగృహమున
కరుగుదెంచితి రందులకనుట కాదు, పదములెక్కుడ బడలెనో కద మునీంద్ర. 45

చ. అనిమహిజాని యూడిగపుటాప్తులఁ గన్గొని దండు చాలుగాఁ
జనుపుఁడటంచుఁ బల్కి మునిపాలకమౌళికిఁ గేలుమోడ్చి స
ద్వినయవినమ్రుఁడై నిలిచె వెంబడిగా నరుదెంతు మున్నుగాఁ
జనుఁడని వీడుకొల్పి హరి సాహిణి నీవశమంచుఁ బల్కుచున్. 46

చ. గడెలు పదాఱు చెల్లె ననఁగా విని కట్టికవారు మ్రోత గ
న్పడ నవధారు దేవ జతనాయన గద్దియ డిగ్గి యందటి
న్వడివలకంపి మౌళిసరణిన్ హరిగల్గిగుడంగ జెట్లు వెం
బడి కయిలాగొసంగఁ జెలిపావలు మెట్టి యొయార మేర్పడన్. 47

శా. కోణేవాకిట వారినిల్పి కులుకుంగుత్తంపుఁ జన్గుబ్బలే
జాణలర్కారవఱ కుంచెలండి యడపా ల్పాగింప వాణీరణ
ద్వీణాపాణులు కొంపటారతిగముల్దిద్దుంగఁ గక్ష్యాంతర
శ్రేణుల్దాఁటి నృపాలుఁ డంతిపురముం జేరెం బ్రమోదంబునన్. 48

వ. అంత. 49

క. దనుజాతఖండనోద్ధతిఁ, జనుమనుజాధిపప్రతాపజాతము మునుముం
గనిపించె ననుచు జనము, ల్గనుఁగొనమార్తాండమండలం బుదయించెన్. 50

క. ఇటువలె వేఁన నరపతి, పుటభేదనమునఁ బ్రయాణబోధక భేరీ
పటహాధమామికాహళ, పటుటవనులు నిండ్రలేపి పయనము దెలుపన్. 51

సీ. పటుచక్రగతి నేలపాఁతు పెల్లగిలంగ విమలమణిస్యందనములు పనర
మావటీలకు మింటిదేవత ల్మంత్రాక్షతములీయగజయూథపములు వెలయ
ధారాసమున్నమద్ధవళచామరలు పెక్కులభంగిఁ దగఁ దురంగములు నెలఁగ
జయలక్ష్మిలవరింపఁ జను పెండ్లికొడుకుల గుంపులై భటరాజకోటియొనర
నడచి తమగపుబైట సన్నాహమెల్ల, నమరఁ బౌజులు దీర్చి నిజాప్తమంత్రి
వరముఖాంతరమున సరివారితోడ, మాటలాడించుకొనుచు సామంతనృపులు. 52

చ. గొనబుపసిండి కీలరిగె గుంపులనీడ వసింప నంతలో
జనపతి మేలుకాంచి హరిచందనగంధిలమైనవారిఁ గుం
దనపుమెఱుంగుగిండ్ల వసితల్గొని తన్ముఖమజ్జనంబు నిం
పొనరఁగఁ దీర్ప నద్దమొకయుగ్మలి పూనఁగ నామతీర్థమై. 53

చ. మినుకుఁ గడానితాయెతుసమేళపుఁ గ్రొవ్విరిదిండుదండఁడా
ల్పునవలెవాటు చల్వవలిపంపురుమాలువు గట్టి దట్టిఁ జె
క్కినవిడి కెంపువంకి జిగి కెంపగు దుప్పటిదాల్చి యాతఁడే
మనసిజుఁడాయన న్సొగసుమార్గముగాఁ గయి సేసి వేడుకన్. 54

సీ. సమదవేత్రకరాతిసాహోసనాదంబు గదలివచ్చె నటంచు మదికిఁ దెలుపఁ
జామరగ్రాహిణీసరళకంకణరావ మివలి కేతెంచె నంచెఱుక సేయఁ
గమనీయయవనికాకాంచికానిస్వన మల్లన వచ్చెనం చానతీయ
సంగీతవిద్యావిశారదాగానంబు లిదె యరుదెంచెనం చేర్పరింపఁ
జనవరులు లేచి నిల్వ హజారమునకు, నరిగి చౌకట్లముత్యాలయందుహస్త
మిడఁగఁగొల్చుచు నిలిచి సాహిణులు మ్రొక్కి, తెచ్చిముందఱఁ దొలునాఁటి తేజినిల్ప

క. వడిఁగట్టికవారలు పా, వడమిడి హెచ్చరిక రాయవరగండ యనన్
బెడయంకెవన్నెపైఁగా, లిడకపుడు చివుక్కుమనఁగ నెక్కెం దేజిన్. 56

మ. చనవుల్మీఱఁగ మ్రోల నూల్కొలుపు బల్సాంబ్రాణిధూపంబు వా
సనకు న్వేలుపుముద్దరాంగ్రు కచముల్లార్పంగఁ బుణ్యాంగనా
వనజిన్యబ్జకరాపత చ్చిత్రమణు ల్వర్ణింప ఛత్రంబుపై
ననువౌ బంగరుగుబ్బ పొద్దుఁ దలఁ బ్రాలై ముంచఁ జంచద్గతిన్. 57

చ. జనవరహాళి కొంతవడి సాహిణి నివ్వెఱగంది చూడ జో
డన రవగాలు చూపుచు హుటాహుటి నేగిపరాకు వీరువీ
రని తముఁదెల్ప నంపఱు రయంబున వెంబడ వాగె సళ్ళిదొ

య్యనఁగనుమూసి కన్దెఱచునంతటిలో మునిసీమఁ జేరఁగన్. 58

క. అరుగఁ దదీయమనస్స్ఫుర, దరవింద మరందబృందమై మధురసుధా
చిరకంపమై యొకానొక, పరమానందంబు హృదయబంధం బొందన్. 59

సీ. మధ్యసంధ్యాస్నాన మౌనీంద్రలూన తాపసగంధపవనంబు భ్రమరివాఁడె
నంబుపన్నసమిత్కుశాయాతపటుజాత సమదనాదంబు మీసంబు దీఁడె
సవన ధూమాబ్దవీక్షణనటత్కేకికాంతావిలాసము తోడల్తట్టుకొనియె
నన్యోన్యవైరాసహమృగేంద్రమత్త వేదండ కేళికలు పంతములు వలికె
నీకరణిమున్నుగాఁ బరాకిడియె మౌని, యాశ్రమంబని తన్మార్గమభినుతింప
మోదమునఁ దేలి నృపమౌళి మోము చూడఁ, జనవుమైఁ జేరి నిజకేళిసచివుఁడనియె.

సీ. చలువలు నించు నచ్చపుమంచుఁ జిలికించు తోరాయఁ డెడ లేర్పఱించువాఁడు
గలభి గాకుండ వేల్పుల నొక్కనొక్కనిఁగా ధనరాజు వెలినుండి యనుపువాఁడు
వారివారిప్రభుత్వతారతమ్యమెఱింగి గిరిశుండు బంతిసాగించువాఁడు
ప్రొద్దుపోయెను జూచి భుజియింపుఁడని దేవపతి యుపచారము ల్పలుకువాఁడు
తగినవారల వీక్షించి తమ్మిబోఁటి తోఁడు మాటికిఁ జవు లెచ్చరించువాఁడు
జనవరాఖండలా యిందు సంయమీంద్రు కాండకృతమైనసత్రయాగంబులందు. 61

చ. మునివనిత ల్శచీముఖ తమోనిభ వేణులకుం బతివ్రతా
జనతతిఁ దెల్పఁబోఁబరవిచారము గాదని వేల్పుటోజ్జజ
వ్యనిమొగ మడ్డముంజొనుప వారలు నవ్వుదు రామె సిగ్గుపెం
పునఁ దలవంపఁ జందురుఁడు పొంగగ నిచ్చట యాగవేళలన్. 62

సీ. సాలీఁడు గాఁబోలు సమద వేదండంబు తెలినారచీరలుడులిని తెచ్చుఁ
బనివాఁడు గాఁబోలుఁ బటుఘోణిపోతంబు బలుమోర నివ్వరి కలుపుదీయు
గొల్లఁడు గాఁబోలు భల్లూకపాకంబు మేలిజన్నపుఁబసి మేఁపి తెచ్చుఁ
జనవరి గాఁబోలు గొనబుఁ బ్రాయపు జింక యలరిపై పారుపత్యంబు జేయుఁ
గూలిగొను నొజ్జకాఁ బోలుఁ గోదమ చిలుక, తపసిబుడుతలగమికి వేదంబునుడువు
సుసరముగఁ బారికాంక్షు లేజోలిలేక, జపతపంబులు సాగింప జనవరేణ్య. 63

చ. మునివరులేగ వెంట మృగము ల్నడికిం జని యంతనంత మే
పున కటు నిల్చుతు న్నియమపూర్ణత వారు నిజాశ్రమాళికిం
జనినఁ బదార్ద్రిబంధురవిశాలజటల్ గరజీవకాజ వె
న్నొకని చెవి బక్కరించి యుటుజు బొజకట్టిన వెల్ల దాఁటుచున్. 64

ఉ. ఎంతదినంబులుం బడగ లించుక నీడఁగఁ బట్టి మౌనులం
గొండొక సేవ దేర్చు ఫణికోటులఁ జేరి యిదేటికార్య మా
లెందు మకేమి మే మిచట లేమె యటంచు మరల్చి చెల్వమై
నింప మయూరిక ల్చికిలినిద్దపుటెక్కలు విచ్చు నక్కడన్. 65

మహాస్రగ్ధర. జనవన్మౌనీంద్ర వేదాక్షరయుత తతహస్తస్రుగ్వాజ్యాహూతిప్రో
ద్భవవహ్నిస్ఫారకీలాప్రకటితకరదీపప్రభ న్వ్యత్తు రౌరా
హవిరగ్రాహూతు లింద్రాద్యమరు లననికై యాస ప్రేరేపఁగా వీఁ
దినపాంచ ద్ధూమధూమస్థితులు నిబిడమై దృష్టి చీఁకట్లు గప్పన్. 66

క. వేలిమియగ్గి పొగల్దగు, వేలుపుడిగ్గియ ముసింగె వెలువడు నమరీ
జాలము తిన్నని పెన్నెజ్జె, వాలుఁగురుల కగరుధూప వైఖరి యగుచున్. 67

చ. ఇనహరిదాంకరశ్మి కెడమీయని యవ్వనిఁ బంకజాకరం
బునఁ గవజక్కవ ల్వగవఁ బ్రొద్దులు గ్రుంకుట దెల్లవారుట
ల్గనమి జలాగవర్తి కులకాంతల మోమును కల్వరాయనిం
గనుఁగొని విచ్చిపోవుటయె గాని వియోగ మెఱుంగఁ డెన్నఁడున్. 68

చ. అని తెలుప న్మహీశుఁ డవుఁగా యని మెచ్చి పటాని తేజిడి
గ్గినతఱి మూఁగి గచ్చు టరిగె త్తెలిపావడ వైచి యచ్చపుం
బని మగటాతి చెక్కడపుఁ బావలు నిల్పిన వారలం గనుం
గొని యటు నిల్పి యాప్తులొకకొందఱు వెంట నెరామునంబునన్. 69

క. చని నృపతి గనియె మునిజన, వనితాజనతానితాంతవర్ధితకేళీ
వనపాళీ కుసుమాళీ, జనితాళీనలినఘనము సంయమివనమున్. 70

క. కని పర్ణశాల ప్రోలఁ, జని యచ్చటివారిచెంత సంయమిపతికిం
దనరాక తెలియఁ జేసి త, దనుమతిచే వేగఁ జని తదంతర సీమన్- 71

సీ. అచ్ఛపంతచ్ఛవి యామస్తకన్యస్తభసితాభఁ జేరి కేకిసలు గొట్ట
మోఘావిరుచి గండమిళదురుశ్మశ్రుగుచ్ఛయములఁ జప్పట్లు చఱచి నవ్వ
జడలఁ బర్వినడాలు శాతేరధారాళి కాంతులఁ గికురించి కన్నుమూయఁ
బటునఖద్యుతి కరస్ఫటికాక్షమాలికా చ్ఛాయల డాసి కేకేయనంగ
నవ్యశార్దూలచర్మాసనంబుమీఁద, యోగపట్టె బిగించి కూర్చున్నవాని
గాలవుని గాంచి చేమున్న కట్టి మంత్రి, యందికొనఁ జేరి సాష్టాంగమాచరించి- 72

క. నిలిచినఁ గనుఁగొని నడవ, కులపావన యిందువచ్చు కూర్చుండ నను నా

నిలిపితివి తండ్రిపగ్గలు, వెలసితి వీటు లతనికన్న విక్రమ గరిమన్ - 73

ఉ. అనుచు బహూకరించుసమయంబున నూరకయుండి యుండి యం
జనరుచి పుంజమంజిమకచగ్రహ మైనతమంబు పర్వె తో
డన హరిచందనప్రతిభటం బగువెన్నెల దోఁచె వెంటనే
కనఁబడియె న్నిరస్తకనకస్తబకస్తుతు లైన యెండలున్ - 74

క. అది చూచి మేదినీవర, భిదురీ మృదురీతిగా దభేద్యము గంటే
యిదెసుపుమ్మ దనుజశాంబరి, గదిసె న్వరిపూర్తి దీని ఖండింపు మికన్ - 75

గీ. విజయ మగు నీకు గెలుపు మోవీరవర్య
యనుచు గాలవుఁ డాడుచో నచటఁ గలుగు
పారిగాంక్షులు కటకటం బనుచు శిష్యు
లంటి చనుదేర నప్పోటి కరుగుదెంచి - 76

క. మునిచంద్ర వచ్చి మావెం, టనెవచ్చు నటంటి వీతఁడా నృపుడేమ
య్యా నరేంద్ర కన్నులారం, గనుఁగొంటిమె వీని యనవగాకి తనంబుల్ - 77

ఉ. అయ్యయొ మాకు పంపమిడినంతిఫలంబు నరేంద్రచంద్ర యీ
దయ్యము తోడి జాగరము దాఁటఁగఁ జేసి శుభమ్ము లిమ్ము లే
దయ్య కొమాళ్ళతండ్రి వయి యాశ్రితరక్షణ దుష్టశిక్షణా
క్షయ్యదయాపరాక్రమ విశాలుఁడవై మనుమయ్య యిమ్మహిన్ - 78

సీ. చనవుకొన్నామంచు జట చెప్పుచుఁ బరీక్షఁగొని వరింపు మటంచుఁ బెనఁగువారు
ననుజూచె ననుజూచె ననుచు రిత్తకురిత్త జపలు వట్టుక పోరఁ దొడఁగువారు
బులకము లెమ్మనిట్టపాడువంగ వడి నోరుదెఱచి మేమేఁ జూపఁ దిరుగువారు
జేసన్న నటజంబు చెంతకు రమ్మని మును దొంగమొక్కులు మొక్కువారు
నగుదు రీయయ్యలెల్ల వాఁ డపరుగడగ, గులుకుగుబ్బలు దళుకుఁ జెక్కులు మిటారి
మొలకనవ్వులు గలమోము ముద్దుగులుక, మాయపుం డెక్కులాడిన్ని డాయునపుడు -

సీ. అటుమొన్న భార్గవజటికి శౌనకమౌని కొకవాదుమై నోంటకుండఁ జేసె
మొన్నఁ బారాశర్యముని యోటరాఁ గూఁతలెగయించి వెరవేఁకి యెత్తఁజేసె
నిన్న విశ్వామిత్రునికిఁ దంపరఘుటించి యొడలెఱుంగక పడియుండఁ జేసె
నేఁడు మార్కండేయునికి సివంబెత్తించి తలవీడఁగ బయళ్ళ మెలఁగఁ జేసె
మానవాధీశ విను మింతమాత్రమైన బ్రతుకవచ్చును వీనిచేఁ బడినపాట్లు
కొల్లఁబాటయ్యె మాకునిందునికి యేమి, చెప్పెడిది మాతపంబు నీచేతి దిఁక - 80

చ. అన విని యంతయేమిటికి నానతి యిచ్చెద రిన్నినాళ్ళుఁ ద
ద్దనుజుని నొంచి మీపద ముదారముదాకృతి నొందఁ జేయఁగం
డినయది నాకు నేర మవునేకద యాకొదవ ల్సహించిన
న్ననుపుఁడు వానిఁబట్టి నుఱుమాడెద నొద్దికఁ జెల్లఁజేసెదన్- 81

చ. అనిన రిపుక్షయోస్తు విజయోస్తు పతేభవతే యటంచు వా
రనుపదురాపకోప తరుణార్క విభాదళితారుణాంబుజా
బనఁగను మోము కెంపుగఁ దదర్థరణోన్ముఖభృంగయుగ్మప
క్త్రిగ నటనభ్రూకుటిక్రమము దెల్పఁగ నవ్వుటుఁ దర్లి నిల్చినన్- 82

సీ. అధిపభృత్య పరస్పరాన్వేషణాకారణప్రతివక్త్రృతన్నామకార్య
మననుగతస్వామి హయవేగభూరుహచ్ఛాయాసమాశ్రితచ్ఛాత్రకంబు
ధావనాయాసాస్వజీవనవృత్తిధిగ్వాదకాందోలికావహజనంబు
సమ్మర్దబహుళాది సరణికోభయపార్శ్వచారితవారణా ధోరణంబు
సరయ సరదుష్టనిష్పతజ్జరతధూర్త, గణ్యాగాణిక్యసంభవత్కమనహాస్య
వారణక్షమతత్పుతాక్రూరదృష్టి, సంవృతాశంబు సైన్య మచ్చటికి వచ్చె- 83

క. ఈరీతి సైన్యమంతయుఁ, జేరిన నొకబయట రాజసింహము భటులం
దేరిజ వేయంబనిచి గు, డారము లెత్తించి యంతట ప్రవిగుర్వింకక- 84

గీ. పటపుటంగడి వీథులేర్పఱచి కొంచె, పాటి నడగని నెక్కి యాపాలె మెల్ల
విడియ నియమించి తిరిగె వేవేలు దివ్వె, టీలవెలుఁగున సంగీతమేళమమర- 85

చ. తిరిగి యతండు వచ్చి వడఁదేర్చుచు ఘుమ్మను వట్టివేళ్ళచ
ప్పరము కురంగటందగు తుషారము చేరువఁ జారువజ్రపాం
డరరుచిగ్రమ్ము గుమ్మెతగుడారమునం గొలువుండి పట్టనాం
తరముననుండి వచ్చునరనాథులకమ్మలు వించు నున్నెడన్- 86

గీ. ఊడిగపుటత్తెకాఁ డొక్కఁ డొఱుఁగుఁ జేరి
విభుని చెవిలోన నేమేమొ విన్నవింప
నతని కనుసన్న గనుఁగొని యయ్యె మంచి
దతనిఁ బిలిపించెద నటంచు నరిగివాఁడు. 87

సీ. నేవమై సగము దీసిన బూదెపండుతోఁ గూడినబంగారు లాడె సింగి
బారసీలిపిని జొప్పడ భగవద్గీత లెన్నికవ్రాసిన చిన్నిపలక
బుడుత పసిమిరుచి పులితోలు చుట్టతో బనసిక ల్పించిన పట్టుజోలె

యొకత్తి బరదేశుల కొసంగఁ గూర్చిన రసవాదపు మెఱుంగుఁ బసిఁడి బుడ్లు
కొండపలె నెత్తిపైఁ జుట్టుకొన్న జడలు, వెండికట్టులబెత్తంబు విడెముమీఁద
పిడియముగల్గుదొర పాతలాఁడెజోగి, బిలికొని వచ్చి పొడఁగనిపించుటయును.

గీ. పతికరముఁజూప రత్నకంబళము మీఁదఁ, గడవసమునైచి కూర్చుండి బుడుతవీచి
సురటిగాడ్పుల నుదుటి కస్తూరి బొట్టు, రవలు రాలంగ నాతఁడా రాజుఁజూచి-

సీ. ఇది చేత నుండిన నిసుమంతవడిలోన నేదేశమునకైన నేగవచ్చు
నిది మోళి పైనున్న నెదుటి చేవెళ్ళిన వైరికైదువజాటి దారితప్పు
నిది దట్టిపొఱ నున్న నెటువంటిరూపైనఁ బ్రాపించి వేడుకఁ జూపవచ్చు

*   *   *   *   *

*   *   *   *   *

*   *   బడనికలోసంగి యొకమాయ పన్నుటయును.

ఉ. కంటెఁ దగిల్చినట్టికొన గల్గిన చందురుఁగావి జాళువా
జంట పయంటపై నిగుడి చక్కని జక్కవ నిక్కు చొక్కపుం
జంట చెలంగు బంగరువు చాయలు దూచియనంగఁ జాలు వా
ల్గంటి మెఱుంగుఁ జూపులు దళారనవచ్చె మహాద్భుతంబుగన్- 91

ఉ. చొక్కపుఁ బంజుకమ్మల రుచుల్మెఱుఁ గెక్కిన చెక్కుటాలువా
నక్కలచక్కజక్కిణిగొనం బిగిగుబ్బలు పిక్కటిల్లఁగాఁ
జుక్కలరాచడాలు తెలిచూపులు త్రొక్కనిచోట్లు ద్రిక్కనా
చక్కెరబొమ్మయమ్మహిపచంద్రుని చక్కటికేగి గ్రక్కునన్- 92

ఉ. రంగు చెలంగ గుబ్బల ధరాస్థలివక్షము మోపలేమి సా
ష్టాంగ మొనర్ప సిగ్గువడె నంచు నభంగురపాకభిన్మణీ
సంగతకంకణారవముచాటఁగఁ బైటచెఱంగు కేలితో
ముంగలఁ గొంకుచుం గొలువుమొక్కుఘటించి పిఱింది కేగినన్- 93

సీ. సయిదోడ చూడు నస్నాయ యిల్లేజ యిల్లేశవోజులపతి యింగిలయ్య
* జగ్గుమంటివి వచ్చిశాణ నిద్దాహుంత్త కారి బుర్నాపుత్త గాలిసుమ్మ
అట్టెచూస్తుండది యడెనన్నెమోసిలి గలవాఁడ నని యదిగాక గడిని
చిక్కారిసాదన జేసెనదియింన్న దొభాజలల్ల మెలుద్రిబజారి

---

* యీపద్యమును బ్రత్యంతరము లేకపోవుటచే నిచ్చవచ్చినట్లు దిద్దినఁగవిహృదయము చెడునని భీతిచేనా భారముఁ జదువరులకే వదలినాము.

దీనిపైయేకుస్తై సేసి నానువాని, చిక్కటారికొలారికఁ జిస్తిరోలి
రాజపాలానవిను యిటురాయటంచు, రాచదేవళ్ళ కెరలి విరాళిగొనిరి. 94

గీ. అంత వారెల్లఁ బత్కారణాభినూత, నాతివాచాటతాజ్ఞప్రభూతరోష
వీతిహోత్రసముజ్జాతధూతికీలి, కాత్రుతిస్ఫీతతామ్రాక్షులగుచు లేచి- 95

సీ. ఒఱలతోడుత వట్టిపారల వంకులు దూస్సి తెలిచల్లడములతో నిలుచువారు
నింటి కిమ్మని పిల్లబంటు చేతికి సొమ్ము లొసఁగి వీరావేశమొందువారు
జౌనన్నఁ జేవెళ్ళ మనిహెచ్చరించుచుఁ జికటారి పొవలికిఁ ద్రోయువారు
దీని ముంపరనొంచి వానిపైఁ బడువారు * * *
వాలు గొని లేచివచ్చు భూపాలుఁ ద్రోచి
యవ్వలి గుడారమున కేగుఁడనుచుఁ జెనకి
యతనిగద్దింపులకు భయమందువారు
నగుచు నంపఱు దొమ్మిగా నరయుటయును. 96

గీ. అంత నాలాడెజోగి మాయావిధిప్ర, పంచమంతయు నుపసంహరించి నిలిచి
మునుపుఁ గొలువున్నవేళ నేయునికినుండి, రట్లయుండఁగఁ గైవార మాచరించి- 97

క. పాతాళకేతుఁ డంపిన, దూతన్నా సామికెదిరి దురమున నిలువ
న్నీతరముగాదు వినుఁడీ, వేతెంచి బలంబుతోడ నిటు విడియుటయున్- 98

మ. తనచారుల్గని వచ్చి సైన్యమున నేతద్వార్త విన్పింపఁగా
విని మీసంబులుదిద్ది దైత్యుఁ డహహా వీరా వడిస్వచ్ఛపో
రనునన్నుం గది యించువారు మఱివారా నన్ను మార్కొంచురం
చనుమానింపక వచ్చి నిల్వఁగల వీరాగ్రేసరు ల్పాపురే! 99

క. పెంపు విచారింపక విని, పింపఁగ రావనక వచ్చి ప్రేలెదు వీరిం
జెంపలు వేయరె యనుచు ని, లింపారి నిజాప్తులం బిలిచి యిట్లనియెన్- 100

ఉ. వింటిరె యొక్కవార్త మనవెజ్జులు చెప్పిరి తాముకన్నులం
గంటి మటంచు నీతబిసిగాండ్రు మదీయమహోగ్రమాయకై
డంటతనంబునంజని ఋతధ్వజు సైన్యసమేతుఁ జేర నా
బంటుఁ దనంబుఁ బాపుటకుఁ బన్నినవాఁ డఁట వాఁడు వాఁడిమిన్- 101

సీ. గరళకంఠద్వేషి కరకకాయలు గొన్ని తినియైన నాఁకలి దెచ్చుకొనుమ
దేవేంద్రమదభేది తెలిచాయ గలకోర పంటిమొన ల్పానఁ బట్టుకొమ్ము

ధూమ్రముబర్బర కేశ తుప్పువట్టినఘోరజిహ్వ మిక్కిలివాఁడి చేసికొమ్ము
కుటిలాక్షు మాంసంబు గొంతునఁ బడినోరు దెఱన విప్పుడు సిగ్గు దెచ్చుకొమ్ము
తపవులకుఁ గర్తె మనుజయూథప్రచండ, పలలపారణ తద్రక్తపానకేళి
లాలసామోద మీసుమాళంబు మీఁద, నరుసరంపలు గంతులు నైపుఁడింక 102

క. అని నన్నుఁ బనుప వచ్చితి, మనుజేశ్వర బాఱువెట్టుమా రాజుల ని
వ్వని తూర్పుదెసకు మాదొర, చనుదెంచు న్యోన్యనహన సన్నాహనమునన్- 104

గీ. అనినఁ జెలునవ్వు నవ్వి యజ్జనవరాగ్ర, గణ్యుఁ డతనికిఁ గట్టువర్గం బొసంగి
మంచి పటునలెనే నడిపించు కొంప, మంచు వీడ్కొల్ప నా హైత్యుఁడరుగుటయును-

గీ. అధిపతియుఁ జల్వలుధరించి యారగించి, హితజనులు గొల్వఁ దగువారి యిండ్లకెల్ల
గేలిగలిసేగి యిది వేళ కీర్తిఁమాట, వాసులకటంచు లాలించి వచ్చెనంత- 105

సీ. బొంగులు నిల్పియుబ్బగఁ బైఁడిప్రాఁత బొమ్మలగుడారంబు లమర్చువారుఁ
గొయ్యలు నాఁటి యాకులతోఁడిరెమ్మలు వాటంపు గుడిసెలు నైచువారుఁ
బొక్కళ్ళవలెఁ గుంతములు చెర్చి యామీఁద గడితంపుఁ బచ్చడాల్గప్పువారుఁ
బచ్చికల్చెక్కుడుపాఱలఁ జెక్కి పూబొదరిండ్ల మున్నుగాఁ గదియువారు
నచ్చుయాగ నీటికంమునలరయువారుఁ, ఫురుఁగుఁబుట్టలు చెదర నుబ్బుచునునొక్క
పరిగ నవ్వుదుఁ జప్పట్లు చఱచువారు, నైరి తద్వేళఁ బాళెంబువారలెల్ల- 107

సీ. రాతిరి పొక్కళ్ళ రాలుకొల్పిన వహ్నిగలిగినపొగలు చీఁకట్లు గప్పె
గాళ్ళలచే నూఁదకయ బగ్గుమను శిఖుల్నిగుడుచోటులు పట్టపగలుచేసెఁ
దగవార్చి మూకుళ్ళ దిగువాఱునుంచిన కూటిబల్తావు లాగుబ్బుకొనియెఁ
బొరలించి చంద్రనిప్పులమీఁదఁ గాల్చిన కఱకుటల్లవాసనల్గ్రమ్ముకొనియెఁ
ద్రోవఁ బోనీక బల్లెపుల్ ఉవ్విలెత్తి, కడిగి జింకల ప్రేలాడఁ గట్టి తిత్తు
లాలుచ భీభత్సరసము మహోగ్రమయ్యె, భుక్తిగొన్నట్టివారి తేఁపులుఁపొసంగ-

క. చాలఁ గురంగటిమడు గుల, గాలాపుస్వేఁటలాడఁగా దొరకినబ
ల్మీలు చవిఁ దేల్చె నపుడా, పాలెంబున డిగిన బక్కబంట్రౌతులకున్- 108

సీ. వలసినయెడకుఁ గమ్మలు ప్రాయు ప్రాయసంబులవారి గంటాల కిలకిలలును
దొరపలంపిన కార్యసరణు లెంచు నమాత్యకుంజరంబు లొనర్చు గుసగుసలును
బొలదిండి రాయల యలవుల గనివచ్చి సలుచు వేగులవారి కలకలములు
వసన కంపఱటంచు వంతులేర్పడియున్న బలకరంబులవారి యులబలములు
సెపుడు వెదలు నొకోయంచు నెంచి యాడఁ

జూచు సంగీతమేళంబు సొగసుకాండ్రి
ధిమ్మనెడి మద్దెలలమ్రోత గ్రమ్ముకొనియె
రాజు పవళించు తెలిగుడారంబుమ్రోల- 109

చ. నలుఁగిడి చల్వదాల్చి పయనంపు టలంతల నిద్రఁ జెందరో
వెలఁదులలేపఁ గొంకి పతివింతగుడారపు పారివారిగం
టలరొద కుల్కి లేవఁ జిఱునవ్వులతోఁ దమవారిఁ గూడి యిం
పులతమి దీఱినన్ నిదురవోయిరి నవ్యభుజంగు లత్తఱిన్- 110

చ. గుమిగొని తెచ్చికోలుకుసిగుంపులఁ జెట్టులనీడఁ బొట్టిమం
చములపయి న్శయించి పటసారకుటీరము లెత్తి మేలిజా
నమున రమించు పల్లవులనంటున నేరము లెన్నుచున్నృప
ప్రమదల మ్రోల నీటునెఱపం బనిపూనిరి గుత్తలంజియల్. 111

చ. కనుకని తెల్లవాఱుపనుక న్నతిగోరెదు పల్లవాళిమే
ల్లనఁగొని వీడెముంగలుపులాహిరిమేపుల నిద్రఁబుచ్చి చెం
దిన చిఱునవ్వుతో నపుడె నిద్దురలాయని వింతపైఁడి ప
ట్టిన వెలముద్దుగుమ్మలు వడిన్నయనించిరి చప్పరంబులన్. 112

క. అల పాళెమునకు నిలుపని, బలకరమై పారివారిపరిపై తగును
కక్కళమై నిదురించని సరి వలపుల వెలచెలుల విటులవతిఁలు టమరెన్. 113

సీ. ఒక్కండు పట్టుగా నూఁకొనఁ దబ్బిబ్బుబాటు గొల్లసివాలు పాడుకొనుచుఁ
బాముపాడించు నేర్పాటునఁ దలయూఁచికొంచును జెంగు విన్పించుకొనుచుఁ
దమవారి గుమిగూడి దమ్మరాజులకత లొన్నటికష్టములేక నొడివికొనుచు
లయయొక్కత్రోవతాళంబొకత్రోవఁగా నేమేమొ ఢక్కవాయించుకొనుచుఁ
జిటుకుమన్నఁ బరామరిశించుకొనుచు, నంటుకత్తెలు తమపయనంబు నమ్మ
తించకాడిన వగఁ జెప్పుకొంచుమింది, రుక్కళిపునల్లమందుల యొంటికాండ్రు. 114

సీ. వెఱవకుమని వెన్ను చఱచి వేలుపుఱేఁడు తెలిపిననింద్రాణి తెలియ దయ్యెఁ
దనుతానె తెలిసి మూసినకంటితోవాణి వీనులపైఁగేలు మానదయ్యె
నది పరామరిశింతునని యేగు పతినాఁగి జలధినందనకొంగు విడువదయ్యె
దడదడమన గుండె తాళిబొట్టుచర గుబ్బలిపట్టి పడుకయిల్వేళలవయ్యె
బాళెమున నక్కడక్కడఁ బదిలముగను, మ్రోయఁజేసినతముకుల మొదలిపోటు
దారమ్రోతల పటహంపుధణధణలకు నొంతిగా సంజ్ఞనిటులున్న యంపలోన. 115

క. అలరాజు విజయ మెనయం, గలఁడని చంద్రుఁడును దారకావనితలతోఁ
గలహించి ముడియవైచిన, పొలుపలరన్ వేగుఁజుక్క పొడిచెం బెడఁగై 116

క. అంతట దనుజేంద్రుం డొక, దంతపుఁజవికెన్ బ్రధాన దైత్యులతోడ
న్మంతనమాడుచు నృపుబల, వంతపు వైఖరులు వేగువారలు దెల్పన్ 117

క. దడవాళ్ళఁ బిలిచి బలముల, వెడలింపుఁ డటన్న వారు వెసఁ జని నిద్రా
జడులను బలాళి వీరుల, వడిగా మేల్కొల్పి ప్రకృతవార్తలు దెల్పన్ 118

చ. అదరుచు వచ్చె నొక్క పలలాశి నిజాంగన సిగ్గుతోడి న
వ్వొదవెడు చూడ్కి చేతఁ దనయుల్లములోని సురతక్రియా
భ్యుదయపు వాంఛ దెల్పఁ గనుబొమ్మ నదల్చుచు మీఁదివేలుపు
న్ముదితల నంటు దానిపయి ముందుగఁ జొక ఘటించెనోయనన్ 119

చ. ఒక దనుజాధినాథుఁడు మదోద్ధతి గంధములందికొంచు గొం
చక చనుదెంచె నుగ్రరణసన్నహనంబున రాజమార్గణా
ళికి నిఁక మీఁద డెందము బళీ యిరవౌనని యొమ్ముగోడపైఁ
జికిలియొసంగి వన్నియలఁ జెన్నగు సున్నము పూయుకైవడిన్ 120

గీ. విరులు సిగఁ జుట్టికొని యొక్క వీరదైత్యుఁ, డరిగె నిఁకమీఁదఁ గల్గు కల్పావనీజ
పుష్పముల సారసౌరభంబునకు దాని, వలపునకుఁ బూని సరిచూడవలయుననఁగ. 121

క. ఈ నేలచుట్టుఁ దిరిగినఁ, బోనీయఁడు రాజు పాఱిపోరాదనుతీ
యానఁగ నొకనక్తంచర సూనుఁడు చక్రంబు ద్రిప్పుచుం జనుదెంచెన్ 122

క. అనలోపమనృపశరముల, మొనలంబడి తరణిబింబముం జొచ్చుగతిం
దనుజుం డొక్కఁడు గ్రక్కునఁ, గనకరథం బెక్కి యక్కు గ్రిక్కుచు వెడలెన్.

సీ. దడవాళ్ళగమికిఁ జేపుడికి దబ్బఱనొప్పి పైపైచుకొని వసాలఁబడినవారు
నిండ్ల లోనన యుండి యెటువోయిరో కాన మనిపించి కనిపించక డఁగువారు
నింటికావలికి నన్నిచట నిల్పిరు గదా యని వేల్పులకు మ్రొక్కఁ జనెడువారుఁ
దొలునాఁడె నృపుసవార్తలు విని యొక తేనిపనిఁ బూని యెందెందొ చనెడువారు
గ్రాసములు చెల్లదని గాసిచేసి, కొలువుజీవితముల కొప్పుకొననివారు,
నగుచుఁ గోఁచపిశాచము ల్దిగులుపడఁగఁ, దక్కురక్కసిదొరలు ముందటను నిల్వ

సీ. నిలుచుండి వీణ చేతులఁబూని తెఱగంటిబయకాఁడు మేల్కొల్పు పదముఁబాడ
నలుసుతో నాల్గుమోముల దేవుఁ డొకరోవర దినశుద్ధి దెల్పి వేవనుక కొడుగఁ
దనయూరినుండి తెచ్చినపూలమాల జేజేలరాయఁడు చేరి చేతికొసఁగఁ

జోరవచేసికొనిశంకరుఁ డిచ్చుకాలకు సఖుఁ డౌకుబేరుపైఁ జాడిచెప్ప
గడియక్షుడుక మునుంగుటఁ గని గురుండు, తెల్లవారెడునని పఱతెంచి పలుకఁ
గటికవారెల్ల దొరలువచ్చుట వచింప, దనుజపతిలేచి యొకభద్రదంతినెక్కి 125

గీ. కోటకావలికై యాప్త కోటితోన, నీవు నీవని నియమించి నిలిపి తక్కు
రక్కసులు వారణంబుల రథములందుఁ, దురగములయందుఁ బొడసూపి తోడనడువ

సీ. చెకుముకి యగ్గిజానకిత్రాటిమిడుఁగురుల్గ్రాఁలెడునది యెలగోలుమూఁక
వెదురుమల తోపెచ్చు విధమున నీటియొద్దాల్చిపాల్చియది దండిబారు
తిరుగోవ్రలను దుమ్ము రెగయించునదిసిలేముస్తీబుగల కాలుమొకరిపౌజు
కొమ్ముకత్తుల మెఱుంగుల వెల్లవావపఁ గ్రాలునది మస్తైనుఁగులచయంబు
సురగికింద్రంబపిల్లలై చుట్టు నున్న, కనకరథముల నడుమ సింగాణి విల్లు
దొనలు మెఱయంగఁ దేజిపైఁ దోఁచువాఁడు, ధారుణీశ్వరుఁ డని వేసువారు దెలుప

చ. అరిగి మహాభయంకరతరాహవదోహలబాహవప్రతా
పరుచులు వోలు చెందిరప్పుఁ బావడచేఁ బుఱుచేయి వీసిసు
స్థిరమతి నంపపెట్టుకొలఁదిం గజరాజము నిల్పి దానవే
శ్వరుఁ డెలగోలనర్వఁగ నిశాచరుల న్నియమించి సంతటన్. 128

చ. అలరు మొగంబుతోఁ గువలయాశ్వము నిల్పి నరేంద్రపాళి తూ
పులపొదిదోయి వీఁపుకడఁ బొందుపడం బిగియించి మించురా
చిలుకలప్రాఁతగచ్చుపనిసింగిణి చైకొని యెక్కువెట్టి సే
నలు తనసన్న గోరఁగ గుణధ్వనిచేయుచుఁ జేయి వీచుచున్. 129

క. పేరెములువాఱి యొక్కొక, చేరువ గుంపగుచుఁ దారసిలి యిరువాగుం
ఘోరప్రుబాణపుఁ జువ్వలు, బోరనఁ గొనవిఱిచి వైనఁ బొసఁగ న్మోపటన్. 130

క. కొనద్రుంచివైచు బాణపుఁ, బెనుజువ్వలు పాఱి నేలపెట్టుగఁ బడుఁజీ
బున సిగిడి కాలుసేతులు, దునియలుగావించి ముందు దుఱుసున నడిచెన్. 131

క. ఉయ్యాలచేరులనఁగా, నయ్యిరువాగులును దఱిమి యటు దిరుగుచు బ
ల్కయ్య మొనరించి యించుక, డయ్యక యొడ్ల పయిఁ బెట్టుటయు న్నిట్టియెడన్,

చ. ఒకపరియొడ్లలోని రిపులుగ్రతవైచు తుపాకిమందు గుం
డ్లకు వెనుదీయకాఁగి యచటంబడు నాప్రులఁ గోలుగొట్టనీ
య కనిఁ బెనంగి యంతఁ దరియం బడి యచ్చటివారలం గకా
వికలుగఁ దోలి యొడ్లు విడిపించిరి చేరువకాండ్రు మెచ్చఁగన్. 133

గీ. అలసినట్టి జనులు తేలి యవలికరుగ, వేఱుతుటుములు పెనుబోటు భేరిమ్రోఁత
లమర నరుదెంచి దొడ్డకయ్యమున నవియుఁ, బవలనంతయుఁగని చండిబారుగదిసె.

క. అంపఱునిట్టులు వచ్చిన, యంపము గనుపట్టెఁ దక్షిణాంభోనిధి దాఁ
టం జెప్ప గట్టఁ బూనిన, చందంబున నలుగు లరిదిచాయల నీనన్. 135

గీ. ఒకఁడు కుంతానఁ బగవాని యురము గ్రుచ్చి
వెంటనేయాతఁ డీటెచే వెళ్ళఁ బొడువ
వెలసె నద్దఱు నిల్చిన నిలువు కదన
కాళికై కానడించిన కానుకనఁగ. 136

క. పగవాని గ్రుచ్చి యీటెని, నెగనెత్తె నొకండు రణమహీందుమాలమునం
గగనమునుండి వ్రాలెడు, ఖగపాళుల కంది యిచ్చు కైవడిమెఱయన్. 137

క. జముదాడి నొక్కవీరుఁడు, విమతేంద్రుం బొడిచి వాఁడు వెస నిజభుజసా
రము మెచ్చి చల్లునవకుం, కుమబలెఁ దద్రక్తమున నిగుంభితుఁ డయ్యెన్. 138

క. అలుగునగచూపువేళం, దలతలమను సంతసోఁకిన న్మగవానిం
గళదాఁకఁ బెనఁగు నొకమెం, కక్కలపుదొరకరాని నీటుకత్తియ యగుటన్. 139

చ. నిగళము లూడ్వనెత్తి కరిణీపతిచేరినఁ దేజిపావడన్
మొగమునఁ గప్పినూకి యొకమొక్కలపు న్నెఱరౌతు కుంభము
ల్పగులఁగ సేసిన న్వెడలెఁ బట్టనువెంటనే మౌక్తికావళు
ల్మగఁటిమి మెచ్చి చేరి జయలక్ష్మిసుమాంజలి యిచ్చుకైవడిన్. 140

మ. బలియుం డొక్కపటాని రౌతు తనబాబానూకుచు న్సెందువీ
థులమాస్ట్రీలతలల్కరాసిలతికం దుండించుచుం జుట్టిరా
నలరెం దత్తనువు ల్లరంబడుట భూతాజ్ఞప్తిచే వెట్టిమో
పులు నేలం బడవైచి కూలఁబడుకాపుల్పోలె నప్పట్టునన్. 141

క. నరపతి యంతట దనుజుల, యురువడిఁ గని చేయివీవ నుగ్రాకార
స్ఫురితంగరులకుఁగరులున్, హరులకు హరులరదములకు నరదము లెదురన్.

సీ. రాజ నాచెయిచూపు గ్రాసంబు ఋణముగాఁ జేయుదునే యంచుఁ జేరువారు
లలితంపుఁ దులశిప్రోగులు ద్రుంచి నోటిలో నైచికొంచుఁ దురీనవచ్చువారుఁ
గలనిలోఁ బొలియుటకంటె భాగ్యమ్ములున్నవెయంచుఁ జెగి యనికఱుమువారు
నేలినవానికట్టెదుటనే పనికివచ్చుటగదా మేలని చొచ్చువారుఁ
బూర్వవైరంబు మాని సొంపులు జనింప

ఒకని గొకఁ డెచ్చరించుచుఁ జికిలియొఱలు
పాఱవైచుచు వడిఁజొరఁబాఱువారు
నగుచుఁ దైజీతములవార లనికి నిగిడి. 143

క, దనుజులఁ గదిసిన నత్తఱి, జనితంబగు ధూళిపాళి చదలఁ బొదలఁగా
ననిమిషకోటికిఁ గరములఁ, గనుదోయిం బులుముకొనుచుఁ గనుఁగొనవలసెన్.

సీ. అరదము ల్దరదుర నరుదార నరుదేఱ నరదము ల్దరదురనరిగె నెదురు
కరులు ఘీంకార బంధురములై నడతేఱఁ గరులు ఘీంకారబంధురత నెదురు
హరులు హేషాతిభీకరములై పఱతేఱ హరులు హేషాతిభీకరత నెదురు
భటకోటి చటులతోద్భటములై చనుదేఱ భటకోటిచటులతోద్భటతమీఱు
సారథులు వ్రాలఁగొమ్ములు చదిసికూలఁ, బక్కెఱలు వ్రీలఁ గరవాలపటలితూలఁ
కేడివారంగ నవి పోరు ఖేచరాళి, హర్షమునఁ జూడఁగా బొమ్మలాడినట్లు. 145

మ. చదిసెం దేరులు పాఱె వారణము లశ్వమ్ములొరం గూలెఁ గం
జెదరెన్ సైన్యము వ్రాలె బాహువులు ద్రెస్సెన్మాంసము వ్రాలెనం
గదము ల్దీలెఁ గిరీటము ల్పఱచె రక్తశ్రేణి కయ్యంపుఁ జో
కుఱ్ఱదనర్పన్ భుజదర్పమొప్ప నిరువాగుం జేరి పోరాడఁగన్. 146

సీ. ప్రేగులుమీఁదఁ గన్పించి నవ్వేడు తలల్బూఁడులుగల తమ్మితుటుముఁ దెగడెఁ
గెంపుటుంగరపుడా ల్గీల్కొన్న బాహువు ల్ఫణమణు ల్గలయహిప్రభులఁ దెగడెఁ
బలు జముదాడి పోటులమించువక్షము ల్నెఱియ లానిన భూమిసీటుఁ దెగడెఁ
వ్రేటులరక్తము ల్వెడలించుతొడలు కుంకుమనీటి చిమ్మనగ్రోవిఁ దెగడె
దనుజమనుజేంద్రసైన్యముల్ దైన్యమెడలి
కయ్యమొనరింప సంగరాంగణము చూచు
దివిజవర్యులు మొగములు ద్రిప్పికొనఁగ
నప్పు డమ్మక్క యనిపించె నమృతముగను. 147

వ. వెండియు నుద్దండతరదండధరకోపాటోప విభ్రమభ్రమిత నయనభ్రమావహస్యంద
నసహస్రసంగతరథాంగనికరాపభ్రవిభ్రమణ విధూత ధూళీపాళికా ధరాధురావ
హ గిరీశవరిణకరీశ్వరంబును గరీశ్వరధారాధరక్షతజపూరపారావార దుర్వారత
రంగాయమాన కనకపరికరంబును భోరనెడఁదగాయంబులవారలం గుంతసంఘ
టితద్విషేటి కాడోలికలం గొనిపోవువారును మున్నఱకమై నెక్కొనకత్తలాణంబు
లం బరులపాలు చేయ నోపక డిగ నుఱికి కటారుల డొక్కలు విదారించి

నడచి పడువారును క్షతంబులవెడలు ప్రేవుల నూడనీక యదిమి కదనోన్మాదంబున దుష్టులు బిగియించి యెదిరించువారును గెలుపుగాయంబులఁ బడియుండియు మండిగాలిడుకొని కైగువులు జడిపించుకొనుచు రౌద్రాకారంబున నున్నవారును గళదెలిసి నలుదిక్కులుం బులుకుపులుకునఁ జూచి మానధనంబునం దొడిగినచల్లడంబు లక్కడక్కడఁ జించుకొనువారును బ్రాణనిర్యాణసమయంబునందును నిజస్వామివిజయంబె విచారించువారును నడుగకమున్న యభ్యర్ణంపునుడుఁగుల జలంబుదెచ్చి దప్పినివారించు బంటుల బుణంబులు దీర్చుకొని వారితోనాత్మీయులకు వలయు బుద్ధులుపదేశించువారును దెట్టువలుగట్టియున్న క్రొన్నెత్తురులు గనుంగొని నెత్తురుకళవట్టి తమకుఁదామ త్రావువారును దోలఁగకక్కడక్కడభ్రపడచిన ముదురుమానిసులకతంబునఁ బోఁగూడక నమోనమో యనుచున్నవారును గ్రించుఁదనంబునఁ గొంచెపాటిచెనకులఁ దెచ్చికోలు వేదనలంబడి తన్నుకొనువారును గలిగి సంగ్రామంబు గావున నధికధామంబును జన్యంబు గావున భూతక్రియామాన్యంబును సమరతలంబు గావున ధర్మోజ్జ్వలంబును నై యాసమీకంబు సమాకులితనాకలోకం బయ్యె మఱియు. 148

గీ. పోరఁ బెనువానగా రక్తపూరమొలుకు, గాయములు పూను భూతనికాయములరెఁ
గేళిగతి నిల్చు రణభద్రకాళిమ్రోల, వరలు పన్నిరుతిత్తులవా రనంగ. 149

సీ. గ్రుడ్డులు మిడికించుకొని దప్పికిమ్మను దమవారినొక్క బేతాళమాళి
గ్రొంతుమ్రోచిన దిగుల్కొని నోర వ్రేలిడి క్రక్కునొక్క పిశాచికావిభుండు
అన్నువట్టినను మ్రాగన్నుతోఁ బొర్లాడు నేలపైనొక డాకినీవరుండు
కక్కుర్తిమెక్కి యగస్త్యమంత్రమువల్కు బొడ్డు నంటుచు నొక్క భూతనేత
తనివితీఱనత్రేఁపు విన్నునకునిక్క, శతపదాల్దొర్కు నొక్క నిశాచరుండు
పలలరాసుల బువ్వంపుబంతివిందు, మించుబోఁడులతో నారగించువేళ. 150

గీ. ఒక్కనికళేబరమరసియుఁ దగఁదినక, వీనిఁబడవైచె నాతఁ డాపీరుఁ డనుచు
గాపనుచుఁ గుమ్ములాడునక్తంచరాళి, యెంతకార్యంబు దమకేమి యెవ్వఁడైన. 151

క. ఒకవీరవరుకబంధము, నకుమూఁగి పిశాచికాగణము భూతావే
శకమున నది యెగిరినచోఁ, బకపకనవ్వించె నులికిపడి డాకినులన్. 152

* సీ. శౌనకమౌని విశ్వామిత్రుతోఁ దెమ్మ పన్నిదం బనుచుఁ జేపట్టి తిగుప
శుకుఁడు * * * *

---

* ఇక్కడఁగొంతగ్రంథభాగము మాప్రతిలో లేదు.

మాలిని. ధరణిభరణశేషా దర్పకద్వేషవేషా, శరనిధిసితకీర్తి సౌధయూథాగ్రవర్తి
వరగుణమణిజాలా వర్ణితోద్దీప్తలీలా । నరపతికులహేళీ నారనఘాత్మజమౌళీ

గద్య

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయాభరణ నారాయణభూపాలతనూభవ శరగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మానసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్రి కాశ్యపగోత్రపవిత్రి జాతివార్తాకవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రం బనుమహాప్రబంధంబునం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరమణీమృదుపదలా, క్షారసకోపారుణప్రసారితవీక్షా
దూరితవైరికలాపా, నారీనవకుసుమచాపనారనభూపా! 1

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడంగె
నట్లు పాతాళకేతుఁ డయ్యాతుధాన, పటలికన్నను మున్నుగాఁ బాఱుదెంచి. 2

క. దళవాయితోడఁ గోటకు, వెలుపటియిగ్గిల్లుగొట్టి వేయించి పిరం
గులు లగ్గంబులమీఁద, న్నిలిపించఁగఁ బనిచి నిగుడు నెవ్వగతోడన్. 3

చ. అరిగిపురంబుసొచ్చి పలలాశనవాళి కుమారుతోడ మే
ల్పరియగు దైత్యులం గవనుల న్నిలువ న్నియమించి యాయస
స్ఫురణఁ బనర్చు కోటతలుపు ల్బిగియించఁగఁ బంచి ధీరతా
స్థిరమతిఁ జేరఁగా నగరుఁ జేరి హజారము నందు నిల్చుచున్. 4

క. మించు తమిఁ గణజము ల్దెఱ, పించుచుఁ గైజీతములకు వేర్వేఱ ద్రవ్వా
యించుచు నెలకొలువునకుం, బంచియిడుచు నందుగుండుబాణములెల్లన్. 5

క. ఇటు లుండ నచట నృపుఁడు, చ్ఛటగతి దానవుని కూటిపాలెం బెల్లం
దటుకునఁ జూఱ లొసంగుచు, నటు నిలువక సేనతోడ నప్పురిఁ జుట్టెన్. 6

చ. అచలితవృత్తి నిట్లు విడియం దళవాయి పలాశివీడు మె
చ్చుచు నలకోటకేగు జలసూత్రపుఁ జోటు లెఱింగి యడ్డక
ట్టుచు రసవర్గ మచ్చటకడున్వడిఁ జేరఁగ నీక శూరతా
రచనలఁ జిల్లరల్చులుపు రక్కసిపాలియగాండ్రఁ గొట్టుచున్. 7

క. ముత్తికె వేయించిన దిశ, జొత్తముఁ డించుకయు బెదర కుద్భటధీరో
దాత్తమతి నగరు సొరక వి, యత్తటి నటునూను గవనియందె వసించెన్. 8

సీ. తెఱగంటిదొర నరాధిపు మెచ్చఁ జనుటకై నలువతో నాలోచనంబు సేయ
నిలనుండి వచ్చు వేగులవారి వెంటనే సురహాని గొణుగుచు సుద్దులడుగ
గిరిభేది నగరివాకిటివార్త లడుగంగ దిగధీశులు నియోగి తెగల నంప
అడ్డెలు విడి వేల్పు లమరగాండ్రసురేంద్రు కార్యకర్తలబందు గట్టికొనఁగ
భూరిభుజశక్తి ముచ్చిమిపోటుగాఁగ, మేదినీభర్త పాలెంబుమీఁదఁ బడిన
దానవులమూఁక తన్మహోత్కటశటోగ్ర, ఘాటఁ గొఱిడించి కన్మ్రుఁ గోటఁ జేరె.

సీ. అచ్చర చెలువ లుయ్యాలచేరలు సేలవై చితి రని తోడి వారిఁ బవరఁ
జోటించుకయు లేక కోటరంబులలోని యిరవుపాములు పెఱ బొఱియఁజొరఁగ
నఖిలపక్షులకులాయములుఁ బోఁ బిల్లల గఱచి యవ్వలి కోనకడకుఁ బఱవ
ముంచి చీఁకటులుకల్పించు నీడలు పోవఁ బద్మాకరంబుల పాఁచి విఱుగఁ
జెట్టుగులులేని పెనుగారుచిచ్చు వచ్చె, ననుచుఁ జెంచెత లెంపకై యలమటింపఁ
బార్థివేంద్రుని భటులు డాబాలు నడుప, నఱకి రయ్యద్రిపై విపినంబు నెల్ల. 10

క. దనుజుల తుపాకిగుండు, ల్గనఁబడు డాబాలు పలకలందాఁకి బిరి
లునఁ దిరుగుఁ దమనియోగిం, చినవారల నొంచ మగుడు చెలువం బమరన్. 11

క. మనుజేంద్రుఁ డంత సేనలఁ, బనుపుచు సురతాణి బగ్గఁబట్టించిన న
ద్దనుజపతి వీరధర్మం, బునఁ బెగువకుఁ జొచ్చి యెదుర ముదిరిన కినుకన్ 12

మ. అరరే వేఁడి మెఱుంగు తూపుఁ గొనియయ్యా యెంతయో వింత యా
నరనాథాగ్రణి యేయఁగా నది దిశాంతభ్రాంతరోచిర్నిరం
తరమై వాని శిరంబు ద్రైకొని యనంతాకాంతపైఁ దార్చెపం
తురసంతోషహృదంతులై దిగధికాంతుల్చెంత చింత ల్విడన్. 13

ఉ. అంతటఁ జేరవచ్చి వియచ్చరనాథుల దీనకల్మహీ
కాంతుఁడు గాంచి వారి కృతగౌరవసారవచోవిభూతి న
త్యంతము సంతసం బొదవ నచ్చు నిజాంచితసైన్యము న్వహిః
ప్రాంతమునందు నుంచి పరహాసవిలాసవిభాసమానుఁడై. 14

క. నగరిపురిపునగరుంద, న్నగరీరథయూథసౌధనానావిధరు
గ్గగధగలు చూచువేడుక, చిగిరింపఁ గరింపరాని చిడిముడి వొడమన్. 15

క. ఒక్కఁడె పవనోద్భవజవ, ధిక్కరణధురీణ మైన తేజిన్వడిగా
నెక్కి ప్రకాశాత్యవశప, దిక్కంబగు పురముసొచ్చి ధృతి నచ్చోటన్. 16

ఉ, గోడలుగోష్ఠముల్గరిడి గుళ్లు గృహాంగణము ల్గజస్థలు
ల్మేడలు మేలుకట్లులును మిద్దెలు ప్రాకలు మేలుమచ్చులున్
వాడలు వేదులు న్విపణి వర్గములు న్వనజాకరంబులుం
జూడఁ బదాఱువన్నె గల శుద్ధసువర్ణము లౌట మెచ్చుచున్. 17

సీ. పరఁగఁ బిరంగీల బలుగుండ్లకై డాఁగఁ బఱుక లమర్చిన పాఁతరల్లును
వెలుపటి మంచుతిత్తులు గూలిన యరాబు కొఱకమర్చిన పచ్చిగోడగుంపు
లెసఁగి మాస్తరు ల్గకెక్కఁ దుందంగఁ దార్చిన కాంచనంపు సందనపుఁ జేతు

లెవటి సురంగంబు లెఱిఁగి యా చాయఁగాఁ గల్పించు ప్రతి సురంగముల గములు
ప్రతిబలము ద్రేయు తిరుగుడు డాళ్లకతనఁ, గుమ్ము లానిన బంగారు గోడలురలి
పడిన మగరాలు చూర్ణమై పుడమి రాలు, నీలములచాలుఁ జూచి వర్ణించుకొనుచు. 18

క. ఘోరవశాఘార నిశా, చారికృశాంగులను జూచి జడియకుఁ డనుచున్
సారతరదాత్మమహిమం, బూర ధరాజాని యభయ మొసఁగుచునంతన్ 19

సీ. కోటపెట్టికి ముద్దుగుమ్మలతో మట్టి తట్టలందిచ్చు గంధర్వచయముఁ
గనునీళ్లు పులిమికొంచును బానశాలలో మంచు గట్టించు నమర్త్య కులము
మలఁగికొంచును ఫిరంగుల లగ్గములమీది కురువడితోఁ జేర్చు నురగగణము
బలిమికాండ్రగు రక్కసులకు సంకెళ్లతో జలకుంభములు మోచుసాధ్యపటలి
విబుధరిపు పాటుఁ జెప్పుకో వెఱచిముత్తి, యపుహజారాన గుసగుసలాడుమన్న
కిన్నరశతంబుఁ గని బుజ్జగించి పనిచి, నసుచు వేడుక తోడుగా నగరు జరిసి. 20

సీ. నలఁగిన మైలచీరలకు మైఁ బొంగారు సిగ్గులు బంగారు నీరుగాఁగ
ముడివీడు నిడుదక్రొమ్ముడుల డాలు శరీర మునకు నల్లని మేలిముసుఁగుగాఁగఁ
బరపించు కఠినభూభాగమ్ము మీఁద నిబ్బరపుఁ జూపులు కల్పపాన్పుగాఁగ
నాఁకటి కన్యోన్య మలసతమై నాడు మాటలె యప్పుతెంపు తేటగాఁగ
దనుజ చెఱసాల నున్న గంధర్వకాంత, లవరిపాటునఁ దనుఁజూచి బెదరిలేచి
కొంకుసిగ్గులతో మఱుంగులకుఁబోవ, నిలచి వారలఁ జేర్చి మన్నించిపనిచి 21

క. తోవరాచరాతినిద్దపుఁ, జవికెల తెగల న్నగళ్లచా వళ్లను నుం
బవడపుఁ గొణిగెల లోగిలి, నవరనికేరులునుదాఁటి చనఁ జననెదుటన్. 22

గీ. పచ్చిదేరఁగఁజిలుక బాబా వజీరు, జగడమునఁ గుమ్ములాడు నచ్చరమిటారి
కతెయలవేల్పు నెఱనీటు కాంప్రదరూప, ముందు బొమ్మలుగల మేడయొకటిగాంచి.

క. తగురా మగరాసిగనిగ, లగురా తోగరాచసాలల స్వాన్నువుం
బిగడాలడా లిడెంతటి, సొగసని తేజీని డిగ్గి చోద్యంబలరన్. 24

మ. చనుచో నాతని కందుఁ గర్ణపవ విశ్రాంతంబు లయ్యెంగడున్
పటా యెంతటి వేల వే నెలఁత యైనం జింతనే చింత నుం
దురటే యంపని ప్రాని పండులకుఁ జేతుల్ చాతురే యైన న
ద్దను జోవంత మెఱుంగు నంతకును గాంతా తాళుమ న్వాక్యముల్. 25

క. అది విని మఱియున్ విని విని, యిదియేమో కాని చూతమిపుడనియవనీ
ధవనేత బూరికోరిక, నవలికి జని జనిత విస్మయ నిమగ్నుండై. 26

సీ. పలచనిపావడపై నొంటి కట్టుగాఁ గట్టిన వలిపె చెంగావికవను
పాన్పుపైఁ బోరల నిబ్బరపు గుబ్బల వారపటలి పెట్లిలునఁ జిటిలిరాల
కెరలు నిట్టూర్పులఁ గెమ్మోవి, బగులంగ గోరునఁ జిమ్ము కన్నీరుపడిన
బంగారు గోడకరంగిపోవఁ బలాట బటువుల్లంతటఁ బడఁగనేమె
పనికిదిగ్గనలేచి పూపాన్పుమీఁద వ్రాలి కూర్చుండి ముక్కుపై వ్రేలు నిలిపి
యొక్క చెలికత్తె యూరార్పఁ బెక్కుతలఁపు, లన్ను కొననున్న యొకవన్నెలాడిఁ గాంచి.

మ. భళిరా కన్నులు మీలఁ కీసొగసు రూపా చాల సేబాసురా
కళలందించ్చు మెఱుంగు ముద్దుమొగ మింకం జంద్రుఁడాదీనిముం
గళ నౌరా బలితంపు గుబ్బలివియే కాబోలుఁబూచెండ్ల మిం
డలు పేళే కురు లింద్రనీలముల కన్నన్ మిన్నలౌనేకదా. 28

క. నెమ్మిగదానడ తుమ్మెద, దొమ్మిగదా బెడఁగుగురులు తొలుకరిమించుం
గమ్మగదా మెయి మరు దో, దుమ్మిగదా తగిన చూపు తొయ్యలికిభళీ. 26

ఉ. పబ్బర కౌను మాట వనితామణి కౌను మెఱుంగు జాళువా
గుబ్బలి జేని కోటవలి గుబ్బెత చన్గవ వేల్పుఁరాచరా
వ్రబ్బల మేలితేట యలరాజముఖీమణి వేణికారుచుల్
లిబ్బిపడంతి పట్టి కవలీల జయంబగు దీనిప్రాపునన్. 31

చ. కలకల నవ్వునత్తునుఁ మొగంబు పరాలను చారెడేసి క
న్నులు పిడికింటిలో మిను మినుక్కును కౌనును ముద్దుగారు ప
లుకులుఁ జెవికమ్మచేఁ బలుతలుక్కను చెక్కులుఁ పట్టెడేసి గు
బ్బలుఁ గను చూపు మేరకు గుభాలను తావులు దీంకే తగున్. 32

ఉ. జక్కవపిట్టకున్ గలికి చన్నులమిట్టకు నేమిపుట్టువో
చక్కెరబీవికిన్ వనిత సన్నపుమోవికి నేమి వావియో
నిక్కువదానికిం జెలువ నిద్దఁపుమేనికి నేమినేస్తమో
చుక్కలకొటికి న్మగువసొంపుల గోటికి నేమి కూర్మియో. 33

క. అనియెంచి యించువిలువీ, రుని యలుఁగులగుంపుమది చురుక్కన నాటన్.
జనియించిన తమకమురఁ, గొనిమించినఁ గఱఁగి తెచ్చికొల్ ధృతిమించన్. 34

క. ఎంత కడంగి నుతించిన, నంతకుఁ దగునేకదా మహాళి నవాళీ
కుంతల కాంతనసుమనః, కుంతలసహపాంగకంది కుండెడిదేమో. 35

చ. కనుగవకెంపు కొప్పువిడఁగా ముడిగొల్పెడు బొందిమీఁది జం

కెనసెజ్జచూపు నెవ్వరు నగించని నవ్వు బయల్గుఱించి ప
ల్కును గళదేరు మేనుఁ గనుఁగొన్నను జక్కరబొమ్మయొక్క చ
క్కని మొగవానికి న్వలచెఁ గావలయుం గలయం బలంపఁగన్. 36

క. బలవంతపు వలవంతలఁ, జెలువంతయు నేరిపొమ్మఁ జేసెనొకోయీ
వలపునఁ బగిలినవానికిఁ, దలపున లవలేశమైన దయలేదె మో 37

ఉ. వానిదిగాక జన్మమను వారము నీరమణీలలామ య
య్యో నగుబాటుగా నతని యొద్దకు నెచ్చెలిఁ బంచి పంచినం
దాని టురాక వేఱిమియొనర్చునో నావలపంచు నించు వి
ల్కానికిలోంగి నెమ్మదిఁదలంచుకొనన్ వలపించె నెవ్వఁడో. 38

క. అవ్వల నొకనికి మీఁదుగ, జవ్వనమిటుగట్టియున్న జలజేక్షణతో
నెవ్వగఁ బలుకులు పలికిన, నెవ్వగ యేకాని చేర నేరవు కోర్కుల్. 39

గీ. ఐన నేమగు దీనివృత్తాంత మెల్ల, దెలియవచ్చుగదా యంచుఁ దొలఁగియొక్క
లోవమఱుఁగున నిలువ నాలోలనయన, జేరి నెచ్చెలిహారాళిఁ జిక్కుదీర్చి. 40

మ. తలిదండ్రుల్ మన మీనిశాచరునిచేతం జిక్కి దిక్కెది యీ
యిలఁ గాసిల్లుట గానకేమయిరో వారేమైనఁ గానిమ్ము నీ
యెల ప్రాయంబు నిరూఢి కాసపడి వీఁడేమేమి గావింప వ
త్తఱలుచున్నాడో యెఱుంగ మిందులకె యింతీ వంత లేదాయెనే. 41

క. అక్క ఋతధ్వజభూవరుఁ, డెక్కడ నీ వెక్కడే యిదేమిటికే నీ
చొక్కపుఁ జక్కని నెమ్మొ, మిక్కాఱియ కోర్వనేరవే వగయేలే. 42

చ. తలపున నెంత మోహ పరితాపము గల్గిన దాచుకొందురో
యలయక లేక యీకరణి నంగడి వెట్టెదురో వధూటులో
పలుకవు నిన్నువంటి కులభామలఁ గానవో వారికాత్మ నా
ఘులపయి బాళిలేదొ తమిబుట్టిన పట్టున మట్టుపెట్టరో. 43

క. తగులెఱుఁగఁ జేసి కూడఁగ, మగవానికిఁ జెల్లుఁగాని మఱియింతైనన్
మగువకుఁ జెల్లదు మీఁదట, నగుబాటగుఁ బిన్నపనులనన్ రాదు చెలీ. 44

ఉ. నీమది నింతకోరిక జనించినయప్పుడు యెట్లు కూర్చునో
యేమఱుఁ డింక నిన్ను వసుధాధిపమౌళికిఁ గూర్చుకుండ నే
మీమనమంతగా రిపులమే మఱివానికిఁ గానఁగీఱగా
దేమరియాద తప్పినసతీవిను మొక్కటి సావధానవై. 45

క. మనలం దెచ్చిన దూతై, త్వనిబాధలఁ గలఁగి మునులతో తెరఁగన
జనపతి యాతనితో నిడె, యని సేయుచు నున్న వాఁడటంచును వింటిన్. 46

క. పురదనుజ కామినులు కా, తరలై తరళైకవ్యాపయుతం గుందుచు నా
తురలై గరళైధిత వా, క్పరతంత్రత మాని యునికి గనుఁగొనుమబలా. 47

క. గావున నృపతిజ యించెం, గావలయుం జూడు మెడమ కన్నపరు నసం
గావిని పలికిన దానవు, నీవాయని చూరి కామినీ మణి కలఁకన్. 48

గీ. యేటి పలుకమ్మ యతడు నన్నేల యేలు, తిరిగి సంధించి నన్ను బోధించరాకు
మింత యేమిటికింక నాయించు వింటి, వాని కెక్కిన ప్రాణమే వామనయన. 49

చ. అనిపలుకం ధరాధిప సురాధిపుఁ డీసతి నెమ్మనమ్మునన్
ననుసెనయం దలంచుట కనంబడె బోటి ఋతధ్వజేశ్వరుం
డని కొనియాడె గాన నటులైనది నిక్కమయ్యె నేని నే
దనువిపుడీ వధూమణి పదంబుల పైవఁగఁ దామసింతునే. 50

శా. నాభాగ్యం బదిరయ్య యీయతివ యందంబిందు భావించినా
కేభంగిం గవయంగఁ గల్గునని యూహింపన్ మదర్థంబుగా
నాభీలాభవ భూరి ఘాలపహనాభానంగ కౌక్షేయక
క్షోభక్షయ్యతఁ జెంది యున్నయది యిచ్చో మెచ్చ వచ్చుంగదా. 51

చ. ననుఁగొని తెచ్చినట్టి మునినాయక నిన్ను నుతింతు నోబలా
మునిఁగొని యాడనేల పెను మొక్కలి రక్కసి జేనికై కదా
యనుకల భావనాపరహయంబుగ వచ్చితి గాన నింక నా
తని యవదానమెంచవలదా జలజాలక నిందుఁ గాంచుటల్. 52

చ. ఇపుడిటు కానుపించుకొని యేను ఋతధ్వజరాజనంచు
దట్టపు దమిఁ దెల్పి జాణయగుటన్ జెలి యెవ్వలికేఁగ సిగ్గదో.
రపువగకొంత జారఁగ బరాబరి సేయుచు నిందు మారుక
య్యపురుచిఁ జూపి దీనివిరహాంబుధి కింగడఁ జేరనిత్తునో. 53

సీ. యీగుబ్బలిఁకమీఁద నాగోటికొనఘాటి గదిసిన గజిబిజి గాకయున్నె
యీమోవియిఁకమీఁద నామోము మునిపంటి ఘాతచే నలిబిలి గాకయున్నె
యీదేహమిఁకమీద నాదు కౌగిలింత వగచేత నసిఘార్లువాడకున్నె
యీకురు లిఁకమీఁద నాకూర్మి పెనఁకువ, పాటు చేవడిఁ జిక్కువడకయున్నె
చిక్కువడుగాక యేమి నా చింతదీఱ, ననుభవింపక పోనేర నకటయిట్లు

శేల తలచితిఁ బుష్పవంటి దీలతాంగి, గానవోక యింతయోర్వదోకద యిదేల 54
క. భళి యేటి కోర్కు లివితో, య్యలిచేఁజేర్కొన్న యట్టి యాతని ననుఁగా
దలఁచితి వేఱొకఁడెమో, యిలలోన ఋతధ్వజేంద్రు లెందఱుగలరో 55
గీ. ఐన నోకసాధనం బున్న దా ఋతధ్వ, జేశ్వరుండీ పలాశిలో కేంద్రుతోఁడ
నని యొనర్చుచు నున్న వాఁడని వయస్య, పలికెఁగావున నతఁడకావలయు నేను. 55
క. అన్నిటికిని మంచిదియే, సన్నలతాంగులను డాయఁ జని తద్వచనా
చ్ఛిన్న మకరంద ధారా, భ్యున్నతికిం గర్ణపుటము లొగ్గుటయనుచున్. 56
ఉ. లోన మఱుంగువాసి జనలోకరసాకర బాక శాసి మై
తావులకంటె మున్నరుచి ధారలు బారులు దీర్పఁగా రతి
స్త్రీవిభు రంభ చుట్టమును జెక్కిలి గొట్టు నొయార మొల్కఁగా
నావనజాక్షులున్నయెడ కద్దరిపాటున వచ్చి నిల్చినన్. 57
చ. కనిహృదయంబు ఝల్లుమన ఝల్లుమనంగఁ బదాంగదంబు ది
గ్గన వెస లేచి లేనవ యొయారముతోఁ దెరచాటుఁ జేరెఁగా
మిని చెలికత్తె తత్తరము మెక్కొన గద్దియఁ దెచ్చియుంచ మిం
చిన తమినందు మీఁద నివసించె ధరావరుఁ డాదరాత్ముఁడై. 58
ఉ. అంతటలో ఋతధ్వజ నరేంద్రుని మోహనమూర్తి మున్న గ
న్నంతయుఁ గన్నులంబడిన నాతఁడు కాఁడ యతండె యాగదా
కంతుని దాడికిన్ వెరవగా యని డెందమునందు నెంతయుం
జింతవహింపుచుండె సరసీరుహ లోచన బోటి యచ్చటన్. 59
చ. ప్రకట గుణాంక యోపురుష సింహమ నీమహనీయమూర్తి మా
మకహృదయాంబుజమునకు మక్కువ నెక్కొనఁ జేసె నింకఁగొం
కక కనిపించుమంచు నడుగన్ బనిలేదయినన్ శుభాభిధా
యకమగు నీచరిత్ర మువయంబులకుం దగు నంద మొందఁగన్. 60
చ. బహుతరదేహధామ ఘనబాహు విహారముఁ జూచినన్ మహా
మహుఁడవు గాక యొక్క నరమాత్రుడవే యనిదానెఱింగియున్
సహజపుముగ్ధతా గుణమునన్ వినఁగోరితి గాక నీశుభా
వహన ధురీణమైన గుణవారము నే విను నంతదాసనే. 61
గీ. ఓ మహాభాగ నీకథాభ్యుదయమెల్లఁ, దగినచందాన వినినయందాక లేదు
పారవిరహిత ఘోరార్తి వారిరాశి, మగ్నమామక చేతోతి మహిమకతన 62

క. కతలయ్యా మావితమా, వెతలన్నియుఁ దెలుపఁదున్న వీటివు వినుమా
జతనమున గుణము లనియెడు, రతనంబుల గని యటంచు రమణివచింపున్. 63

వ. అని చెప్పి మఱియు నెచ్చెలి యిట్లనియె. 64

సీ. అనఘ విశ్వావసుండనియెడు గంధర్వరాజు దుర్గాపురిత్రాత వెలయు
నతని పాణిగృహీతి హారిణియను పేరుగొరి కాంచినముద్దుగుమ్మమించు
నాయమ్మ సుతులెంపనైన గల్గియు కూతు, రొక తెలేమికిఁ జాల నున్మలించి
యాత్మ జాత నొసంగుఁడనుచుఁ దేవుండనియే, కంటఁ బడురాతికెల్లమ్రొక్కి
నట్టిదకదా వధూటుల కల్గుఁడనుచు, నగవు పగవులటంచు నెయ్యంబులంచు
సంపకములంచు మఱియెన్నియైనకలవు, కాంక్షలవియుండె మీఁపటి కతలువినుము

గీ. అంతనక్కాంత గర్భాలసాంగియగుచు, నాకుఁదెలియదుగా యొకనాటిరేయి
నంపఱును మంచిశుభవేళ యనుచుఁబలికి, రప్పుడీ యుద్ధరించెదు నమ్మఁగనియె. 66

గీ. పుట్టినప్పుడె జవ్వనంబును సమస్త భామినీకోటిఁ దలవన్ను పాటిచెలువు
గలిగె దీనికి నదియె దుఃఖములకెల్ల, మూలమైనది యంత నాలోలనయన. 67

క. అసమాన వయోమపమున, లసమాన కలాదులం జెలఁగఁ జూచిముదా
లసయను పేరిడె విశ్వా, వసుఁడున్ హారిణియు గౌరవంబునఁ బెనుపన్.

ఉ. అయ్యా పరాకు మా ప్రియవయస్య యటంచు వచింపలేదు మా
తొయ్యలి వీథిలో నొఱపుతో నడయాడఁగఁ జూచెనేని యా
తియ్యని వింటిజోదు శరధిం గదియించిన పూవుఁదూపులే
యెయ్యెడ వైచికొంచుఁ దమిహెచ్చినఁ బోఁ బొరలాడకుండునే. 68

క. ఏటికి మాటలు నాఁటికి, నేఁటికి మగవాఁడు వలచునే కద వినుమా
బోటి తటాలునఁ జూచిన, నాఁటదివలచు న్మనోంబుజాగ్రమునందున్. 69

సీ. బలవైరి పనిచినఁ బిలువ వచ్చినవానిఁ, గనుసన్నచే నిల్పి కడకుఁ బనిచి
మూపుపైఁ గేలుంచి ముచ్చటాడుచు వచ్చు నలకూబరుని మన్ననలు వరించి
నెనరుతోఁ గడునాచి కొనివచ్చు నును గచ్చు టరిగెలవారి నందందు నిల్పి
కడువేగ మడుపులుగైకొని యుడిగంపు రాజీవముఖిహజారమున నిల్పి
కొలువునకు నేఁగు రంభ నిచ్చలముగాగ, నగరులోపలఁ జొచ్చి మానాతిఁ జక్క
దనము వీక్షించి యామెనిద్దంపుఁ జెక్కు, నొక్కముద్దిడుకొనిపోవునొక్కవేళ. 70

సీ. శచిచేత జంభశాసనున కొక్కొక వేళ స్వారిసరాగాలు జరుగఁ బాసె
రంభచే నల యక్షరాజపుత్రకునకు లలి హుషారుగ వెఱలంగఁ బాసె

పార్వతిచే నష్ట పద్మారి వాళికి నిట్టట్టుఁ బీరంబులెత్తఁ బాసె
కమలచే నీలమేఘశ్యామమూర్తికి గరుడు నెక్కి వయాళిగనఁగఁ బాసె
నెందుసర్వసుపర్వపర్వేందు ముఖుల, చేతనిశ్శేషదేవతాశ్రేణికెల్ల
సపన కొటులలోఁగట్టుగపలఁబాసె, ననఘ మానాతి జాతురో యనుభయమున. 71

ఉ. అవెతలెన్నియైనఁ గలవయ్య మహాత్మ వచింప భారతం
బీవనజాక్షి మెచ్చఁ జనదెవ్వరినెట్టి మహానుభావుతే
జోవిభవంబు దెల్పినను జక్కను నెవ్వరి రూపమెంచినం
దావిననట్లు పోవునొక తప్పుపనుల్ గదియించి యవ్వలన్. 72

గీ. అంత నొకనాడు తలితండ్రు, లనుప భూమిఁ గలవిశేషంబు లీక్షింపఁదలఁచియేను
లోనుగాఁగల నెచ్చెలుల్ వేనవేలు, గొలువ సిగ్గజయాన యియ్యలకు డిగ్గి. 73

క. ఇందుఁగల పుణ్యభూముల, నందందుఁజరించి కోకిలాళిమదాళీ
కందళిత కేళిపాళిన్, నందనముం గేరు నొక వనంబున విడిసెన్. 74

చ. విడిసినయంత నొక్కదొర వేఁటకు వచ్చెనొ కాని కొంచెపు
న్నడగని నెక్కిచేతను గనంబడు నెట్టెము మీఁది డేగయున్
బడలినమోము గువ్వగుమి పట్టుల బారెడు చూపు మించఁగా
దొడిఁదొడినూడిగంపుఁ దెగతోఁ జనియెన్ మముఁ జూడఁడేమియున్. 35

గీ. అతనిఁ గనుగొన్న నేకన్నెయైన వలచు, నమ్మహారాజుదురగవేగాతిశయము
నంది చనలేక యంతంతనరుగువారి, నడుగవారు బుతధ్వజుండనుచుఁ జనిరి. 76

గీ. అతనిఁ జూచినపఁట యీసుధాంశువదన, యదియనెపముగ రతిదేవియాత్మమెచ్చి
నోటికందియ్య వగకోటి నూటికోట్లి, యొసెనేర్చి మనోజాతుఁ డింతిమీఁద. 77

చ. అదిమొదలీవఘూటి విరులంటదు కస్తురి గీరుబొట్టు పె
ట్టదు పువుఁదోట రాయదు పటంబులు వ్రాయదు వీణచెంతఁ జే
రదు నెనరైన చిల్కనుకరంబున దాలిని ముద్దటంచుఁ దా
గదియదు కంజకాండ కరకార్ముక కర్మహతాహతాంగియై. 78

చ. చెలుల మొరంగినిల్చి తనసిబ్బెపు గుబ్బలు నారుతీరు ని
గ్గులుగల కేలుఁదమ్మి కనుఁగొంచు నయోయిటువంటి మేనికిన్
వలదె తదీయచారుతర వక్షమునం బువుపంపుఁ బోలె నీ
యలసత దీప నిద్రఁగననంచుఁ దలంచి వితాకురాలగున్. 79

చ. ఎలమినరేంద్రవాళి తనయింటికివచ్చిన యట్లుగా మదిం

దలఁపుచు నిస్సుతో మఱుఁగునన్ నిలువంబడి వచ్చినాతఁడా
చెలువుఁడు చూడ రేయనినఁ జెల్వలిఁ డెవ్వరిఁ గానమే యనం
దలఁకుచుఁ జూచి కల్లయె యనంగడు వెల్వలఁ బాయ దీనయై. 80

సీ. అధిపప్రతాపాగ్ని నరికట్టుకొన్నట్టి, సొంపునం గనుఁదోయి కెంపు వనరఁ
బతికీర్తిచంద్రికాపటలిఁ గౌఁగిటఁ జేర్చు మాడ్కి మేనున బాండిమంబు వెలయ
విభుదానధారాంబువితతికిఁ జోటిచ్చు పోలుపున శ్రమజలంబులు చెలంగ
నాయకధైర్యంబు బాయకుంపఁగబట్టు కైవడి నైశ్చల్యగరిమ మెఱయఁ
గడపట నిజేశు మదిలోనఁ గట్టివైచి, కొన్నగతి సంతతధ్యానగుణము వనర
నమరియునతండు గనిపించినట్టులైన, నదరిపడి లేచు రేయెల్ల నిదురలేక. 81

సీ. తలఁచూపవెఱచు నీయళివేణి సమరంపసుమబ్ర్యాంతనవకాంచనములు గన్న
పెదవెత్తవెఱచు నీబింబోష్ఠి తరువార సుకుమార తతధీర శుకము గన్న
బొడఁగట్టవెఱచు నీపువుఁబోఁడి ఝుంకార భారాతిభయషట్పదము గన్న
నడుగిడ వెఱచు నీయబ్జపాదసమీప వికటానుభావహంసికలఁ గన్న
వెడవిలుతుచేతనగు నలజడియుఁ దేనె, జడియుగమ్మని డెమ్మెరల్ తొడరుజడియు
నలయు నెమ్మనఁ జలువఁ దాకలపరించుఁ, గలవరించు నొకానొక కలవరించు. 82

క. పొన్నలకుం దెలిజాబిలి, మిన్నలకుం దలఁకు చిలుక మేలిమిపలుకుల్
విన్ననగున్ విన్ననగున్, గ్రొన్ననగుంపులకు దిగులుకొని మదిఁ బొగులున్. 83

క. ఈరీతి నారికీరీ, శారీభారీకృతోక్తి చకితాత్మికయై
పారరహితవిరహదశా, పారావారమున మునుఁగఁబడియున్న యెడన్. 84

మ. తనరెన్ మన్మథజైత్రయాన సుముహూర్తప్రక్రమంబేను పే
యనిశృంగారము భూరుహాళికి రతివ్యాలోల బాలామనో
జ్జనవప్రేమలకుబ్బు మంపలి వధూజాలంబు పాలింటి పి
ల్వని పేరంటము వాసనాజనకమై వాసంతమాసంబిలన్. 85

క. ఔఁగడరె లతావనితలు, నడతెంచు వసంతరాజునకు నడుగులకున్
మడుఁగులు వఱచినకైవడి, నడరెడు తెమ్మెరలఁ బండుటాకులు రాలన్. 86

చ. తనరసమెల్లఁ జూపవలదాయని వేళ యెఱింగి యత్తఱిన్
గనఁబడు మన్మథాగ్ని మొలకల్ వలె పోసులుగా జనించి యా
మని పథికాంగనాపురుష మంపలి డెందములొందఁ బంచివే
సినగతి కెందుఁ దాఁగ విరిసెం పలిరాకు వనాంగణంబులన్. 87

క. తను కుసుమేయుష్టాము, కోమిరెల మృదుపాద మగుటకు నైన్యోన్య
క్రమ మొందిన సరణి రసా, లములుం గెంపలియటూసలం బన రెక్కెన్. 88

గీ. చలితె వనరాశిలోనఁ బ్రవాళపాణిఁ, గాంచి యీసునఁ బలెఁ బొడకట్టినట్టి
ముత్తియపు గుంపులను బలంపులు జనింప, తారకతమోనివారకకోరకములు. 89

క. మనలతకూనల మాధవుఁ, డనువుగఁ గూడెనని యుస్సురను వనపద్మాం
గనల ముకుళీకృతాస్యము, లనఁగాఁ దరులందు మొగ్గ లరవిరి యయ్యెన్. 90

క. మనసిజుఁడు రోఁజుమంది, మ్మను తుమ్మెద నల్ల ప్రజలకై నానా పు
ష్పరికరపళీసవ్యాజం, బున సత్తతిఁ దేనెకణజము ద్రైఅపించెన్. 91

గీ. లవలసామ్మెన కుసుమజాలంబు లొరయ, నకరువులపెరి యెమ్మెమ్ము పెకలిరాలఁ
దొడిమలకట్టుఁ బచ్చతొతుటుము గాసి, పించె ననఁ బసరుఁజాయలపిందెలమరె.

గీ. మన్మథబ్రహ్మమునకు సమానదేవు, నొకని గల్పించి కైకొనరోయి యనుచు
నలుసంతుఁడు గట్టి వ్రేలాడు పసుపుఁ, బూఁతెజాలెలవలె ఫలంబులు నెలంగె. 93

క. ప్రాలిన విరిజొంపముపై, రాలినపుష్పాళులు ప్రసవరస మనుముద్ర
గ్గీలుకొనఁ బొలుచుచిలుకగు, జాలరు నేదారి కొలుచురాసులనంగన్. 94

సీ. దాఁచఁబెట్టినవా సుధామాధురీసురీణమరందపబ్బంపనూనప్రజములు
కాకాచులా యన్నగళీపచేళిమఫిదేళిమచూతపోతావళీఫలములు
సంతరించినవా విశాలమార్గ ననిర్దయోల్లూనకమకాక్షాపల్లవమ్ము
లప్పళించినవా వియద్ధరాపస్థశిప్రాయూఘసంచారిసౌరభములు
దొమ్మిగాఁ దుమ్మెదలుమూఁగి తొక్కులాడు
ప్యాగయతోఁ గీరములు చేరి జగడమాడు
గొంటుగాఁ గోయిలలు రేఁగి కుమ్ములాడు
మొనసి వలితెమ్మెరలు కొల్లె పెరుగులాడు. 95

చిలుక బాపఁ కొలంబుల బందుగులకెల్లఁ గలితామ్రఫలకోటి గ్రాసమొసఁగు
నెలదేఁటి రాచగుంపుల చుట్టములకెల్లఁ బలుసఁదేనియ పల్లెబట్టులొసఁగుఁ
జలిగాశ్ప కోమటి చాలుసజాతీయములకుఁ దావులసంచి మొదలొసంగుఁ
గోయిల నాలవకొలము నాయాదుల కేలఁ కోఁ జిగురాకు నేలమొసఁగు
కొమ్మల నెలవు సోలజాలమ్ములోనఁ, జిలుకసాంబ్రాణితేజీవజీరుఁ డనుపఁ
దాక్షిణ్యమున్న వసంతుని రాజువెల్లఁ, గన్నుగట్టెడు కడుపుంజి గనుటకతన. 96

క. ఎకెలె సిస్తాఁ దిల్లతేజిని జానాయించాగఁ బల్మూఁఘ బ

ల్పడి సంచరిసమొక్క తేఁజెలువమే ల్విల్లెక్కడించంగ న
న్విడవిల్కానికి దూరదేశగమిఖోవిశ్లిష్టమోహావల
జ్జడిమాకంపితధైర్యదంపతిహృదచ్చిత్రాదియాత్రారతిన్. 97

క. ఆతఁడెం దమి వెగ్గలమై, శాతోదరి పొగుల మిగుల జడిసి శరీర
ద్యోతకము లైన చిహ్నల, చేత న్విరహ మని తెలిసి చెలువలు తమలోన్. 98

సీ. ఆయెనమ్మ యిదేటి యాగడా లిదియేమి యెఱుఁగు నిన్నటి నేఁటి మెఱుఁగుఁ బోఁడి
యెఱుఁగునా యనఁగూడ దిప్పు డిప్పుడు కొంత గడిదేఱలే నలకారిపగల
గడిదేఱ కింక నెన్నఁడు మంచిమగవానిఁ గోరించు జవ్వనం బూనఁజేయ
జవ్వనం బౌనెకా చదువుకొన్నది గాన మనసు నిల్పఁగలేక మరులుకొనియెఁ
జెలువ యీబాము లనుభవించినను గాని, తెలియదే ప్రేగులోపలి తీఁట వంటి
వలపుకసికోఁత లివి పగవారి కైన, వలదుగా దీని కిపుడేల వచ్చెనమ్మ. 99

చ. తపఁబడు మాట గద్గదిక వార్కొను నిల్చినచోట నిల్వరా
దడుగులఁ దొట్రుపాటు గదియంబడుఁ గంపము చెందు నిద్ర రా
దెపని కోర్కె హెచ్చు మది సేమొ వితావిత జాలిజాలి యా
నడిగినఁ జెప్పఁగూడ దకటా మరులెత్తిన యాఁటదానికిన్. 100

క. ఇవి యన్నియుఁ జెలులారా, చివురాకుం బోఁడియందెఁ జెలువొందెడు ని
క్కువ మింతకు విరహమహో, దవమే కార్యమ్ము మీఁదఁ దగ వెయ్యదియో! 101

మ. అతివా యింతవమున్న నవ్విలిచె డాయంబోయితిం బోయిన
న్వ్రిటివా యంచనె నేవ కంటి నదెరాజీవాక్షి యే లెస్స నేఁ
డితీఁగా నిన్న నె నేటికే చెలువ యంటి న్నావెత ల్నీకు న
మ్మతమా యన్న వితాకురాలయితి నమ్మా కొమ్మ యమ్మాటకున్. 102

క. అని పట్టుసేయు బోఁటులఁ, గనుసన్నలఁ గడకుఁ బోసఁగాఁ బనిచి నసుం
జనవిచ్చి మనుపఁ గావున, నెనసినచెలిమి ననితఁ జేరి యొ య్యెయ్యమునన్. 103

గీ. వచ్చి తపవారయెఁ గద మహీవలయమహిమఁ
జూచిన ట్లాయెఁ గద యింక శోభనాంగి
పోసవలదె మనపురంబునకు మగిడి
తల్లిదండ్రులు కడుఁ దల్లడిల్లకుండ. 104

క. తెలిసె నిఁకఁ గొన్నినాళ్ళ, యిలఁ గల చెలువములు చూడ నిచటనె నిలువం
దలఁచినకైవడి నున్నది, చెలువా మది లెస్స యట్లు సేయుము నేమిన్? 105

క. అనవస్నుఁ జూచి తలవాంచిన వస్గఁ జేటి యేమొ చింతాసంతా
పనిరూఢిఁ జెందునందము, గనఁబడియెడు నిట్టు లౌనొ కాదో యెఱుంగన్. 106

చ. సరసిజగంధి నీమది విచారము దోఁపఁగ వేఱొకండు లే
దరయఁగఁ గారణంబు నవయౌవనరూపకళావిలాసభా
స్వరుఁడగునట్టి యొక్క మగవానిపయిం గనుసైచి తేమొ దు
ష్కరతరచింతచే నదియె కానలయుం దలపోసి చూచినన్. 107

మ. బలభిన్నీలకచామణీ యిదియుఁ దప్పా కాంతులంగోరి కాం
తలు చింతింపరొ కంతుకుంతముల సంతప్తింపరో లేక నీ
తలనే పుట్టెనె యైన నేరమొకఁ జేతత్కార్య మాద్యంతమున్
దెలియం బల్కకయుంట నీవలన నింతీ యంత నే వింతజే. 108

క. నావంటి బోంటి గలుగం, గావగవఁగ నేల యెంతకార్యంబైన
న్నీవే కావలె నన్నుం, దైవకటాక్షమునఁ గరగతము సేయ వలెన్. 109

చ. అనవిని యాలతాంగి నగవామతిలన్నునుఁ జూచి భావజే
దినివి గదమ్మ నీకు నికఁ దెల్పకయుండఁగ నేర్తునమ్మ నీ
యనువు మదీయఘోరవిపదబ్ధికి నోడ గదమ్మ వాఁడిమై
నొనరినకంతుతూపులకు నోడఁగదమ్మ యికన్ వధూమణీ. 110

గీ. నాతి యెఱుఁగుదువా యల్లనాఁడు డేగఁ, జేత వహియించి చిన్న తేజీదువాళిఁ
గాఁగఁ దోలుచు నీత్రోవ గానె చనియె, నామనసు వానివీఁపనె నాటెనమ్మ. 111

చ. కలకల నవ్వుమోము పురిగట్టిన నెమ్మియి నూగునూగు మీ
సలు నసరంజిడా లెగుబుజంబులు చక్కనిముక్కు తేటక
న్నులు నిడుసోగకన్బొమలు నెక్కిన గ్రక్కునఁ బాలుగాఱు చె
క్కులు నిసునంతకాను తళుకుందొడ లాన్ప్రపమాళికే తగున్. 112

క. కనమో వినమో ఘనమో, ఘనమోహనమోదకారికచ మగవానిం
దినమును భువనంబులనా, మనము హరియించువాని మఱిగంటి మటే. 113

గీ. వనజలోచన నేనుగానలసినట్టి, దానసైతేని నెటులైన మానవేంద్రుఁ
గూర్చి నా ప్రాణ మిపుడెత్తుకొమ్మ లేని, పక్షమైనను నామీఁది బాళివిడుము 114

క. అని పలికి సొమ్మసిల్లినఁ, గని దీని మనంబు తెలిసెఁ గద యికమీఁదన్
మనసిజుఁ డదయుఁడు శరమే, సిన నేమగునో పరాకు సేయుదమనుచున్. 115

గీ. ఎంతలే దింతి యిఁక లెమ్ము వంతయేల, యిందులకు నట్లు యొనఁగూర్చి కొండ మబల

యప్పుడు నీచిత్తమే వచ్చె నిప్పుడు వట్టి, మాటలాడినఁ గలవమ్మ మానుమమ్మ. 116

క. కొమ్మలకుం బురుషులకుం, గమ్మని విలుకాఁడె వేల్పు గావున నతని
న్నెమ్మదిరాఁ బూజింతము, రమ్మో యలకేలివనికి రాజీవముఖీ. 117

క. అని పలికి యేను నెచ్చెలు, లును మచ్చిక హెచ్చనీవిలోలేక్షణఁ దో
డ్కొని వచ్చి కుసుమవిస్మయ, వనిఁ జొచ్చి రసార్ద్రవచనవైఖరి బెరయన్. 118

చ. అలవడఁ జంచలాలియుతమై సుమనోహరచాపహార్యన
ర్గలగతిమించి పాదపవికస్వరవైభవహారియైన యీ
యలఘువనోల్లసద్ఘనమహత్త్వము నేమని చెప్పవచ్చునో
లలితలతాంగి కామితఫలంబు లొసంగుచుఁ బ్రోవనంపఱిన్. 119

మ. పొలఁతీ యాపొన గున్నపొన్నవిరికిం బూఁదేనె బల్కాల్వగా
యలరన్ సారెకు నెక్కుచుం దిగుచు చాలై దుమ్మెద ల్మించె ని
చ్చలపుం జాయలతావిజాజివిరి నేజాజోడు న్మైకొన్నక్రొం
దలుకుం బచ్చలమేడ దాఁకు జలయంత్రంబో యనం గంటివే. 120

మ. సరసాభిఖ్యజగంధమానుచుఁ జరించంగుం భిన్నీజాతము
ల్వారుసం జుట్టుఁ జెలంగుచుండఁగ మహావాలంబుకుంజాళిచేఁ
గర మొప్పార సుధాప్రభావమధువృంగారిల న్వివాహోత్సవ
స్ఫురితంబై విలసిల్లె నోయబల యీపున్నాగముం జూచితే. 121

చ. అరవిరివెండిచెంబుల నయంబునఁ దేనియపానకంబు లేఁ
బరువపుగుజ్జుమావి చలిపందిరుల న్లతకూన లియ్యఁగా
నరుమగఁ గ్రోలియు న్సరసిజాస్త్రగుణస్థితిఁ గందుదేఁటి ని
బ్బరమగుబాళిమై నధరపల్లవమంటుటఁ గంటివే చెలీ. 122

చ. హితగతినిందుబింబరుచు లింపుఘటింప మనోజకాంశసం
గతిఁదగు కైరవారముల గర్వము మించె వధూటి కంటివే
హితగతి నింబుబింబరుచు లింపుఘటింప మనోజకాంశసం
గతిఁదగు కైరవారముల గర్వము మించుట చోద్యమే చెలీ. 123

చ. తనతను వెల్లఁ జాఁచికొని దక్షిణమారుతచోరకుండు నే
ర్పునఁ జనుదెంచి తావిఁగొనిపో వనదేవత హెచ్చరిల్లి కో
యని పెనుఁబోటుఁ గూఁత లిడునట్టిగతి న్వినవయ్యె వింటివే
యనుపమగాత్రి కోకిలకులాళికేళి కుహూకుహూధ్వనుల్. 124

గీ. మేలితేనియనిండిన మెట్టతమ్మిఁ, జేరి కొలనాడి పుష్పాడిపేరి రక్ష
పొసఁగ నవ్వలిక్రొవ్విరిపురుటియిల్లు, వింతగాఁ జెందెఁ దేఁటి బాలెంత కంటె. 125

క. అనిమాలివితతకేళీ, వనపాళీగరిమమెూలి నర్తించుచుఁ గ్రొ
న్ననగుంపుఁ జిదుముదేమక, జనియింపఁ గడంగి సరససల్లాపములన్. 126

రగడ.

ఆతివరో చూచితే యలరెడి మావులు—జతగూడిన విరి చల్లనితావులు
ఏలకిపొదలివె యిటురారాదటె—యేలపోయెదవ నింతనె వాదటె
చాలుచాలు నీసంపెగ మొల్లను—బాలకంటివే పాదిరిమొల్లను
నెలఁత రాఁగదే నిమ్మల నీడకు—వలుకనేలనే యంతటిప్రోడకు
ఎగిరి పడకులే యీకంకేళికిఁ—జిగురుచాలదే చెలి నీకేళికి
నాసలేటికే యంపని పొగడకు—వేసటలే కీవిరులనె పొగడకు
పడఁతి రాకు నాపాలిటి పొన్నకు—ముదివిడెరోసము మొన్నటిచిన్నకు
వాసంతికకై వచ్చెదు చిన్నది—నోసమొఝంగని తొయ్యలి నవ్వెను.
యీవిరవాదుల కేటికి ముచ్చట—తావులవిరికే తలుచుకు మిచ్చట
నెఱసిన విరికంటివె వాసంతులు—యెఱుకలేదె నీకేటికి దంతులు
పొదలిరవచ్చటి పుష్పాడితిన్నెలు—అదిగైకొనిరే యప్పుడె కన్నెలు
తెలిగ దాఁటితే తేనియకాల్వలు—వెలసిరి నేఁడీవిచ్చకుఁ జెల్వలు
సరసను మొలచెను జాలుగమొల్లలు—దొరసెడు నచ్చటఁ దుమ్మెదపిల్లలు
బొండుమల్లెలివె పొలఁతిరో మెచ్చితె—వండలు కడువింతలుగా గ్రుచ్చితె
పలుకకు కోయిలపదువులు మూగెడు—బొలఁతి వెఱచితే పూఁబొద లోఁగెడు
వెలఁది చూడు కురువింపలయందము—కెలఁకులఁ గడుఁ దొలఁగించె మరందము
సురపొన్నల కీసున వెన్నాడకు—తరుణి వెఱకు నిత్తఱి నన్నాడకు
కోవిదారములకును వాదేటికి—నేఁగయ్యముల కేగెదు మాటికి
వనితలు బడలిన వగకనిపించెను—గొనకొని తుమ్మెదకోపము ముంచెను. 127

వ. అని పుష్పాపచయంబు గావించి చాలించినంత. 128

క. మధురిమధురీణసవిధవి, ధనమాధవికాప్రసూనవిస్ఫురమారం
దధునీమిధోవిహృతిమ, న్మగసపథాళింపమందమారుత మొందెన్. 129

ఉ. మానవతుల్గనుంగొని రమందమరందనవారవింపబ్బొం
దానుసరన్మిళింపనికరాంధుకబంధురగంధసాంద్రమం

దానిలమత్తసింధురవిహారవిలోలతరంగజాలడో
లానిశఖేలనాకలితహంసము నొక్కసరోవతంసమున్. 130

వ. ఇత్తెఱంగునం గనుంగొని జలమానవకుమారు లెమ్మెలకై చిమ్ము క్రొమ్మెఱుంగుజము దాడుల పెక్కునం బెళుక్కున నెగురునిడువాలువాలుగుపిల్లలకై నికటతటతరు పటలశాఖాశిఖానికరంబులనుండి దుముకు లకుముకులగరుత్తులం బెనుఁగు మరుత్తులం దొరఁగు సరాగంబు లగుపరాగంబు లందగిలి యరవిందమందిరకుం దార్చినగం దవొడియబ్బెట్టైలచందంబున నీషదుచ్ఛలితతరభంగంబు లగుతరంగంబులసందున సద్భ్రమవిభ్రమంబునం దిరుగుజలభ్రమంబులం బగిలి నిగనిగనికెంపురాలు నింపిన గోముగను వామనగుంటలం బలపించుటకు శిరఃకంపనంబు సేయుచు జలబిందుసందోహకంపలితచిత్రశతపత్రపత్రసమావేల్లితం బగుహల్లకంబు వారిదేవత కెత్తురకతపాత్ర మౌక్తికారాత్రికంబుల డంబువిడంబింప నందులకు సోబనలువాడు ముత్తైదువులచెలువున మ్రోయు తేఁటినీటుకత్తియల తేటపాటలకుం జొక్కనోయన నాయకులతోడిపాలయలుకలం దొలంగి చని వనజకుడుంగంబులం గపటనిద్రాముద్రితలై చలితజలాంబులికలు సోఁకిన నులికిపడి యనునయింపం బతు లేతెంచిరని బయలుజంకించు నీటుకత్తియల తేటపాటలకుం జొక్కనోయన నాయకులతోడి పాలయలుకలం దొలంగిచని వనజకుడుంగంబులం గపటనిద్రాముద్రితలై చలితజలాంబులికలుసోఁకిన నులికిపడియనునయింపం బతు లేతెంచిరని బయలు జంకించు జక్కవమించుబోఁడుల యలఘుబహుతరాక్షేపంబుల పెల్లునకుం గొల్లన నవ్వుచుఁ బువ్వింటిసాది మవ్వంపునవిగేరు మారుతమానవునకుం దీరసంచారిశిఖావళకుమారికాకేకారావంబు లను గద్దింపులం జళుకు వొడమించి నవదిద్దునెడం బర్విన రజంబువిధంబున దుమారంబుగా నుప్పరం బెగయు పుప్పొడి పేరింట నుల్ల సిల్లు నుల్లసనీవలవీడుజోడాడు వేడుకలఁ గమలినీకమలబంధుపాణిగ్రహణంబునకుఁ గులదేవతల నెదురుకొనుచదురన లజ్జించుచు పుటసముంచితసకోరకబిసాగ్రపాలిక లగుచు వచ్చు మరాలికాబాలికలకలకలంబులు సంగ్రమ్మికొని తమ్మిమేడలెక్కి పెక్కువగల జేనుచి క్రొన్ముల సందునం దొంగిచూచు మధుపానరోధవధూమణుల మిథస్సమ్మర్దకలకోలాహలబాహుళ్యంబులకుం దగవు లూహించుచు నాళీకముకుళంబులను కలశకులంబులం బరీక్షించి నిస్త్రాసంపదం గలహంసదంపతులు పరిభ్రమసమాగమంబునం బుణ్యాహం బాచరించి యెదురు నూడం బొడసూపిన యజ్ఞాతప్రభాతం బగు నిశాసమయంబు విధంబున దనరు పరిసరతనుచ్ఛాయామాయాంధకారంబునకుం దిగులువ.

డి యప్పటప్పటికి వికసితాంబుజంబులు గనుంగొని యవియు ముకుళింపమిం బొం
గు రథాంగకామినుల వినోదంబులకు ఖేదమోదంబు లనుభవించుచుఁ జెంగటఁ జె
లంగు చెంగలువమాలెపై నంకించిపాడు పెక్కుల తేఁటిజక్కులవారియాలాపంబుల
లకుం బరిఫుల్లసరోజం బనుకామిన్ని చేయవఁ బరఁగు విగళితప్రసవపరాగపరంపర య
నుపరిక్రముగ్గుల డగ్గఱ నంపం బగుమందమరుదాందోళితేందీవరముపైనుండి శివ
మాడు సారసవరారోహలకు సమీపంబున శైవాలకలాపంబు లనుధూపంబులర్పిం
చుచు మూఁగికొని యాగామికార్యంబు లడుగునమ్ములక్కులచందంబునం బొసంగు
నానావిధజలవిహంగమాంగనావ్యూహంబున కుత్సాహంబుఁ బొందుచుఁ గమలాక
రాభిధానంబుగానం గంకణవిరాజమానంబై పుష్కరస్వరూపంబు గావున రాజహం
సకలాపంబై శోభితరంగవిశాలంబు గావున శైలూషప్రముఖానుకూలంబై సారం
గవిలసితంబు గావునఁ బద్మకరేణుభూషితంబై యొసంగుటకు నంతరంగంబున నా
నంద మందుచుం జేరి. 131

సీ. వారు మీకును నొక్కవయసువారలు గాన నువిద వారికి మీకు నుద్ది యనుచు
నోడినదానిపై నోడిసిన నేలికసానిపాదములపై నాన యనుచు
నాజతతోడ నేకాంతమాడితివి మాగుంపులో నీవుండఁ గూడ దనుచు
నంటిమి గాక మర్యాదతో నిచ్చనే యప్పటికైనయట్లగు నటంచు
బాలయలనాఁడు నామీఁద నోలవెట్టి, తిచ్చనిఁక మీఁదఁ జరియింపుమీ యటంచు
నంచు కేమాయెఁ గాని లేవమ్మ యనుచుఁ, బలికికొంచును దెగలుగాఁ బంచికొనుచు.

మ. మెలఁతల్ తుమ్మెదకంటుకమ్మవిరిరుద్ధి పాడుపాడూను మా
టలతబ్బిబ్బుల కుల్కికీలుజడఁ గొట్టం బూను జేజేలయొ
జ్జలయిల్లాలని వ్రాసినట్టి వలువ ల్వాలించి యచ్చంపు ని
చ్చలపుంజందురుకావి పావడలు మించన్ ఖేలనాలోలలై 133

గీ. డాసి దరి నిల్వ వారినీడలు పొసంగె, నీటిలోఁ దమ్మిమేడల నీటు రోసి
తన్ముఖాంభోజముల నిల్వఁ దలఁచి వచ్చి, పద్మ తాల్చిన విశ్వరూపము లనంగ. 134

చ. సుదతులు బంతిగాఁ గొలనుఁ జొచ్చిచనంగఁ గ్రమక్రమంబునం
బదములు మించి పెందొడలఁ బైకొని పొక్కిట నాఁగి చక్రసం
పదలు సహింపలేని కుచభారము లోఁగొని కంఠదఘ్నమై
తుది నటు మించదయ్యె నలతోయము కంబులు నాఁగమించుటన్. 135

మ. కొల నయ్యింతులు సొచ్చినంతరఁగసోఁకుల్ హెచ్చిన స్వేఁగుఁ ద

మ్ములపైఁ దేఁటులు వేఁటు దామరలపై మూఁగం బదియాళికే
ఖలు వాటింగదుమంగఁ బధ్వనికి రేఁగం జక్కన ల్దాఁటు చె
క్కలతేఁజమ్మెరపుష్పాళుల్ చపలనాఁగం జిత్రమయ్యె న్వడిన్. 136

చ. చెలువ యొకర్తు క్రొంబసుపుఁజెందొవ బిత్తరిగరంగనైన న
య్యలరు తపాజలిం బకుట యచ్ఛత నయ్యె మదీయపద్మరే
ఖలఁ జెలరేగి గాసియొనఁగూఁ డగునే యని యెంచి చే
తులపయి వ్రాలి వేఁడికొను తోయజబాంధవబింబమో యనన్. 137

గీ. సారసంచ శైలముఖితకాసారజలధి, నప్పడప్పుడు వోడము నజ్జరికరణి
నొకశుకాలాపమించి వెల్లకిల నీఁద, నమరె ముద్దులుగారు చిన్నారిమోము. 138

చ. ఎలమినొకర్తు వెల్లకిల నీఁదఁగఁ జుట్టును గల్వమొగ్గల
గ్గలముగ మించెఁ జన్నుఁగవకాంతులు గన్గొనవచ్చె నయ్యరా
జ్జలముహాగంధి పంపఁ బరిచారిక లచ్చట ముద్దుగాఁగ పొం
దులుగని తెచ్చు నాటములతోడి కడానిగుడారము ల్వలెన్. 139

గీ. మొగము మాత్రంబు కానరా ముద్దుగుమ్మ
యొకతె నిలువీఁత యాఁడెఁ జెన్నొందెఁ గురులు
నీరజాకరమనెడు మున్నీటిలోఁ గృ
పీటములు గ్రోలు మేఘంబు పిల్లయనఁగ. 140

క. బోఁటిగిల నీఁదు నొక్కతె, నూరి వికంకటకటీతటంబొప్పారెన్
సారతరాపరపారా, వారాన్వత మైనభూమివలయం బనఁగన్. 141

గీ. బాలికలు మేలి జీనుగుడాలుతోడి, నీటికై జాతు సొమ్ము సన్నింపఁదగిరె
నలమురాలప్పై నపరంపు సేయు, నల్లవిలుకాని నునుదోనియమ్ములనఁగ. 142

సీ. చనుఁగవమీఁది చందనము చెందినచోటు వెలిదమ్మిపుష్పాళి గలసికొనఁగ
మొగల కుంకుమపష్పు మించి మునిచినచోటు చెంగల్వవిరిగుంపు చేరికొనఁగ
సారఘనుచుటి కస్తూరి మీటినచోటు తేఁటిలేజవరాండ్రు మాటికొనఁగఁ
నెమ్మినిఁ బసుపువన్నియలు పన్నినచోటు నవకంపుటకరులు నాఁచికొనఁగఁ
జెలువలీకేళి నీరాడి కొలను వెడలి, తమముఖాంభోజముల నిండు తావిఁ గ్రోలఁ
దేనియలు గ్రాయు కప్పఁ గలిగె తేఁటులనఁగ, జలజకణములఁ గీలుగంటులు సెలంగ.

చ. తటమహిఁ జేరి యంతట మదాలసనుం గయిసేసి తాము న
త్కటమణిభూషణావళులు దాలిచి యేటిపరంగులన్నీ యి

నక్కటిలకచా శిఖామణికిఁ గోరికలిచ్చు రమాకుమారు నె
క్కటిభజియింపకున్న నిది కార్యముగా దని యేగి యవ్వలన్. 144

ఉ. చెలువగు పూఁబొదన్ వలపు చల్లెడు కస్తురి తిన్నె యందుఁ గెం
దలిరుపంరగిపీఁట పయిఁ దామర శేకునఁ జెంతనున్న నె
చ్చెలి మొగ మోరసేయ రతి చెక్కులు నొక్కుచు మోవి యానుచున్
గలరన మిచ్చు పచ్చవిలుకాని లిఖించి సఖీశిఖామణుల్. 145

చ. అలిగిన వెక్కి చుక్కజవరా లవలించుచుఁ గాలఁ దన్నినం
బులకలు దాల్చు చందురుని పొంకముఁ వ్రాసి వసంతు మత్తకో
కిలములఁ దేఁటులం జిలుక గేస్తులఁ దెమ్మెరయాక తాయలన్
నిలిపి యమర్చి తెచ్చిన వనీకుసుమంబులు కుప్పవోయుచున్. 146

క. పూజించి చిలుక ముక్కు, తేజీదారఁ గూర్చి వికచదీర్ఘసంగా
రాజీవ నవమధుద్రవ, రాజీవర వై ఖరీపరంపరదారయన్. 147

మ. హిమరుగ్బాంధవ మంత్రహీనము క్రియాహీనంబు సద్భక్తిహీ
నము మత్కల్పిత మైన యీనిఖిలనానానూనపూజావిధా
నము సంపూర్ణముగాఁ దలంచి దయ నానందింపు నీవంటి దై
వము చిత్తంబున మెచ్చినం గలుగ లేవా మన్మనోభీష్టముల్. 148

గీ. అరయ హరునంతవాఁడు త్వద్ధనుశరాగ్ర, దళితపురవర్వుఁడై మహాదరముతోడ
నబ్జశరపాలిఁ గని హాళి నావహించు, నన్న నీశౌర్యసార మేమనఁగవచ్చు. 149

క. దైనం బనిన న్నీ వే, దైవము గాకింక నొకఁడు ధవళాక్షుల నా
శీవిషవిశిఖ శిఖార్తులఁ, గావింప న్వారలఁ గూర్పఁగా నెన్నఁడేఁకన్. 150

సీ. వేఁడి యాఁగదవయ్య విహితశైత్యాంథమంథరగంధవాహాస్తనంధయంబు
వాఁడి యాఁగదనయ్య వనజాతిసహజాతి మార్దవనవకౌసుమవ్రజంబు
చేఁదుచూపుఁ గదయ్య జితసుధామాధురీసారకీరారావగౌరవంబు
వింత సేయుఁ గదయ్య సంతతాత్యంతపోషితహంసకాంతానిషేవణంబు
కామినీకాముకులకు యోగప్రసక్తి, దక్షుమగునీకటాక్షము దప్పెనేని
గాన నిను గొల్చువారిదే కౌశలంబు, భువనమోహనప్రతారిణ పంచబాణ. 151

సీ. పీటఁబుచ్చవె దాసవిభుకన్యఁ గను బరాశరమౌనివరుసదాచారగరిమ
బైటనైనవె బృహస్పతిభార్యఁ గనుఁగొన్న తారకాకామినీధవునిగుట్టు
నగుడుసేయవె యహల్యాకాంతఁ జూచిన యమరలోకాధినాయకుని నవత

కొఁద వొనర్పవె కూర్మికూఁతు నీక్షించి యిచ్చినపద్మసంభవు పెద్దతనము
భావభవ యమ్మచెల్లగా నీవుచేత, నేఁజఁ బట్టిన నెవ్వారు నిలుచువారు
మారమణి నింతయేఁచిన యామకరధ్వ, జేంద్రుఁ జెనకంగఁ జాల నదే మొకాని. 152

క. మారామపట్ల నీసుమ, మారాజచ్ఛరము దాఁపుమా రాజ యిదే
మారాటమునకు నోర్వదు, మారాజముఖీమణీకుమారా మారా. 153

క. అని మఱియు నప్పుడు మఱుదం, బనివడి పొగడ స్మరధ్వాంతపాంథజిగీషా
తనుతత్తురంగ హేషా, ఘనతరఘోషాప్తి యొదవఁగాఁ గలఁగుటయున్. 154

శా. చీనాచక్కెర ఖాణపుంబులుఁగుఁ దేజీజోదు కేదంగి బ
ల్నానాకత్తికిఁ దత్తరిల్లి నవలా సాయంసమారంభవే
లానాలీకిని లీల సొమ్మసిల బాలాపాలికల్ చంద్రకాం
తానర్ఘ్యాంతికవేదిఁ జేర్చి బహుచింతాకంపితస్వాంతులై. 155

సీ. మదనుగుణధ్వనికిఁ బొదలెడు తేఁటులే మంచకింకను ఝుంకరించఁ దొడఁగె
మానసప్రేమ యేమఱని రాయంచలే మించికొంకక హుంకరించఁ దొడఁగె
సహకారవృత్తిచే జరగు రాచిల్కలే కొంచకిక్కడ వెక్కిరించఁ దొడఁగె
ఘనమైత్రిచే నెమ్మిగను నెమ్మిగుంపులే ధృతియింకఁగా హుంకరించఁ దొడఁగె
నేమిచేయుదుమే బోఁటి యింక నేటి, మాటలే పోటుమదనకు మఱువమీఁద
నింతపగయేల బాలవాఁడేమి చేయు, మనలపాపంబు పొలియింప ననుచు మఱియు.

ఉ. కొమ్మ చిగుళ్లు డెమ్మ లతకూన విరుల్గొనిరమ్మ పద్మినీ
తమ్ములు గొంచురమ్మ వనితామణికి న్నవశీతలోపచా
రమ్మొనరించకున్న నలరాయని రాయిడి నేమి పుట్టునో
యమ్మకచెల్ల యింకఁ దడయం బనిలే దని సంభ్రమంబునన్. 157

సీ. అడుగునఁ బవడ్డై చి రని దళం బెత్తునో నెత్తమ్మి పదముల నిలుపనేల
యంకంబునకుఁ దార్చి రని పొరవిచ్చునో యనఁటు లూరులచెంత నునుపనేల
యధరభూమిని నిల్పిరని మొనచూపునో చిగురాకు కెమ్మోవిఁ జేర్ప నేల
యంబకమ్ముల నుంచి రని యొట్టువాలునో హల్లకంబత్తుల నలమనేల
యిచట సమస్తుసంయోగమేల యమ్మ, యిదియుఁ బగవూనె నేని నీయిగురుఁబోణి
తాళలే దమ్మ మీనేర్పు చాలునమ్మ, తరుణియివి యెల్ల మదనసాధనములమ్మ. 156

క. అనుచుఁ బెనఁగొన్నతత్తర, మునఁ దగు శిశిరోపచారములు చేయుటయుణ.
మనసిజశిఖి బగ్గురుమన, నెనరునఁ దల్పమ్ముగుండె నెగ్గునుమాఁగన్. 158

సీ. తనులతమీఁద జివ్వనినంకి మిహికాంబుకాండ మెంతయు నిరాకార మయ్యె
నలచేతిపైఁ జాఱుచుఱ స్రుక్కియుండఁ గెందమ్మి పుష్పరాకృతి వహించెఁ
గలికి కన్నులమీఁదఁ గమలిన పరువంపు ననగుత్తు లరయ సూనంబు లయ్యె
మినుకుఁ జందోయిపైఁ దునిసి మౌక్తికరాశి తిలకింప ముత్తెంపు తెరలువూనె
బళిర యివియెల్లఁ దమపాటు దలఁప కిప్పు, డంగజాగ్నికి సాహాయ్య మాచరించి
క్రొమ్మపై వేఁడి చూపె నాకమ్మవింటి, యెమ్మెకానికి విజయకాలము సుమ్మ. 158
గీ. ఆదియుఁ గాకిందుఁ జను దెంచునపుడు తమ్మి, విరుల దగుకమ్మ దెమ్మెరల్ వీచెనమ్మ
నైకొనక వచ్చినంతయుఁ గంటిమమ్మ, యబలనిందుండనీయరా దమ్మయనుచు. 160
క. ఇందీవరలోచన లిం, దిందిరకచ సేవ దేర్చి తెచ్చిరి సుషమా
కందళితైందవరుచిగిరి, మందిరమగు ధవళవసన మందిరమునకున్. 161
గీ. ఇట్లు చెలువలు దోడ్కొని యేఁగుదేర, నంబుజాననతనగు డారంబుఁ జేరె
ననిన జైమినిముని యావిహంగములన, నంతర కథావిధం బెట్టిదని యడిగిన. 162
శా. లక్ష్మీశోపమ వీరవేంకటనృపాలశ్రీమహారాయ ద
త్తక్ష్మామండల మండనాయిత యశోదామాభిరామాంశునీ
రక్ష్మాసతక్షణ కార్త్తికీకుముదినీప్రాణేశ చారుప్రకా
శక్ష్మాభృత్ప్రతిపక్షభూమిపతియోషాలోచనాంభోరుహా. 163
క. ఘాటీఘోటీఖురఖుర, కోటీపాటితవిరోధికుతలపతిశిరః
కోటీరహారశకలవ, ధూటీనవమదన విభవధూర్వహసదనా. 164

పంచచామరము.

వదావదాహిభోగిరత్న వర్ణవర్ణితక్షమాం, గదాగదాసిమద్విరోధిఖండనాత్తలోకస
మ్మదా మదావళారివిక్రమస్ఫురద్యశఃకలా, పదాపదానవద్రుమలోకపారిజాతవైభవా.

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయా
భరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మా
నసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజి
తచైత్రకాశ్యపగోత్రపవిత్ర జాతివార్త్తాకవిజనామోదసంధాయక చిననారాయణనా
యకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరాజద్వేంకటగిరి, శౌరిపదాంభోజభజనజనితోజ్జ్వలతో
దారవిభవేంద్ర సవరము, నారాయణభూపచంద్రనయగుణసాంద్రా. 1

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
నమ్మహాలస పటకుటీరంబుదారి, కమ్మతావుల తెమ్మెరల్గమ్మదారి. 2

క. వనిసొచ్చుట మఱునకున, ర్చన లిచ్చుట సొమ్మసిల్లి సఖియలవలనం
గనువిచ్చుట వారచటికిఁ, జనుదెంచుట యెఱుఁగలేక తన్మయదశచేన్. 3

సీ. మనవులు విన్నవించిన వినునోయంచుఁ జేతకన్నియమిన్న చిన్నఁబోవ
ననబంతి కానుకిచ్చినఁ జూచునోయంచు వచ్చునెచ్చెలి తలవంచికొనఁగఁ
నెనరుతో హెచ్చరించినఁ బల్కునోయంచుఁ గదియు పైపలి సిగ్గుగాంచి యొదుగఁ
గసపించి జాతిచెప్పిన నవ్వునోయంచు నరుదెంచుహరిణాక్షి యవలి కరుగ
వినక చూడక పలుకక వేదనాప్తి, నవ్వకాపద్మనయన కాంతవశరాగ్ని
తప్తకిసలయముక్తనూతనపునఃప్ర, వాళకృతశయ్యఁ బొరలాడు వేళయందు. 4

ఉ. ఈవనజాయతాక్షిఁ దరుణేక్షుధనుష్కతురుష్కమాళి యా
హావెతవెట్టెనంచు హృదయార్ద్రదయాభ్యుదయాప్తి చేత రా
జీవశరప్రహారగతిఁ జెందుట తెల్పఁగ నేగె నాఁగ గం
గావిభుఁ జేరెఁ గింశుకనఖద్యుతిఁ జొత్తిలి మిత్రుఁ డయ్యెడన్. 5

శా. ఛాయాప్రాగవకర్షణంబు సరసీజాతాంతభోగంబు కా
లాయానీకపతంగపాకపితృజాలప్రాప్తిపాంథప్రజా
స్థేయస్థానగతిప్రబోధకము దూతీప్రార్థనార్యాఘజా
రాయత్నంబు జరన్మహాతప ముదారంబయ్యె నంతంతకున్. 6

చ. వడి నపరాద్రిఁ జెంద నని వాసిగఁ బద్మిని నెత్తిమీఁదఁ జే
యిడి కరసంగతి న్నమయమేఁగఁ దదాశఁ గుఱించి రాగమే
ర్పడఁగఁ జనంగఁ దేజమెడఁ బాయఁడె యీయినుఁ డంచుఁ బ్రొంత్త పె
ల్లడరఁగఁ జాట్లుహూటి సరసాళిశతుల్మొఱసెం గొలంకులన్. 7

చ. అవిరళనిర్గళన్మధురసార్ద్రనిబద్ధ నిజానుబింబకై
తవమున హేళి కాలవశత న్నిజపద్మగృహంబుఁ జేర మా
ధవపద మాటచే రమ మదభ్రమరాళితమంబు వాని వెం
దవులక యుండఁగాఁ దలుపుదార్చె ననన్ముకుళించెఁ బద్మముల్. 8

ఉ. ఏకరథాంగభావము వహించిన నన్నిటు డించి పోవుట
ల్లీకుచితంబు గాదయిన నీవల నేనును నీరధిప్రవే
శాకలనంబు గాంతు నను నాకృతి భానుని దేఁజూచుచుం
గోకము బాష్పవార్ధి సమకొల్పె భవిష్యవియోగఖిన్నమై. 9

ఉ. ఎంతయు బాడబంబు తనయింటికడం జెలువొందు జీవనం
బంతయుఁ గొల్లలాడ భువనావనశాలివి నీవుపేక్షఁ గ
న్నింతువె యంచుఁ బాశి మొఱ వెట్టఁగఁ జక్రము దానిపై రమా
కాంతుఁడు నైచెనో యన వికర్తనుఁ డయ్యెడఁ గ్రుంకె వార్ధిలోన్. 10

చ. కరముల బల్మిచే మెఱయు కంజహితుం డను మేటిజెట్టితో
నరుసుగఁ బోరిపోరి సమయప్రతిమల్లుఁడులేంగ్రుఁ డాతనిన్
హరువుగఁ ద్రోచి మేనిచెమటూరఁగఁ దాల్చిన యొఱ్ఱమట్టినాఁ
గరమమరెం బ్రవాళరుచిగంధసురంధరసాంధ్యరాగముల్. 11

సీ. రవిగ్రుంక ముకుళించు రాజీవములఁ బాసి గమిఁగూడు తుమ్మెదకదుపనంగ
విభునిఁ గానక భూమి వెదకనేతెంచి చొప్పడు చాయ విశ్వరూపం బనంగఁ
దొంగనంటు సోమాఖ్య నెగడి రాఁగలఁ డంచు గుమిగొన్న తామసగుణ మనంగ
రేకొన్న పతిరాక కైకొప్ప ఘటియింపఁ గొనవిప్ప కురులడాల్గుం పనంగ
కాముకాగమనప్రతీక్షాపరాయ, ణోత్పలాక్షీజనాంజనవ్యూఢవిస్మ
రాయతాక్షీణనవవీక్షణౌఘమనఁగఁ, దండిచీఁకటితండం బెండుకొనియె. 12

సీ. నటదుగ్రధకార్కనినాదభిన్నాంతరిక్షమునఁ దాల్చిన వెండి కట్లనంగ
జవమునమ్మందగంధవహాప్తి మింటిపై రాలు వేలుపుఁబ్రాని పూలనంగ
యామినీవిధువివాహమున కంబరవేది వరలు ముత్తెపురంగవల్లు లనఁగఁ
దమపుష్కరాభిఖ్యతథ్యంబు కా వియత్పథము చెందిన వెల్లవమ్ములనఁగ
సమయమనుయాత్ర నాళీకసార్వభౌముఁ, డంబుజంబులఁ జెందురోలంబపఙ్క్తి
యనుతుపాకిని గగనలక్ష్యంబు నైవఁ, దగులు సీసంపుగుండ్లనాఁ దారలమరె. 13

క. అలపాపుపుగట్టు నగరు, న్వెలువడు రాజునకు మ్రోల వేళాసతి మె

చ్చులనుచ్చుఁ బట్టివైచిన, వెలిపావడ యనఁగఁ దూర్పు వెలుఁగం బాఱెన్. 15

సీ. తనభానుసంతతి ధరమీఁద వెలయింప భువిఁగాధిపతి గురుస్ఫురణఁ బెంప
రహిఁ బాపమహిమచే జాతినాతి నొనర్ప నభవోగ్రధర్మ మొప్పారఁ జేయ
మానిత ధరణిజాతానంద మొనరింపఁ బాంథరామాత్మదర్పంబు లడఁప
వనభూతికములుదగ్రస్ఫూర్తి నూయింపఁ దారేశరూఢివర్ధన మొనర్పఁ
జేసె రాయనిగర్వంబు గామపింప, సమధిక పలాశపరచక్రసమితి నొంచ
నమితకువలయపరిపాలనము మెలఁగఁ, దూర్పుదెస రామచంద్రుఁడు తోఁచెనపుడు.

• ప్రాగ్దిశాంగన కెంగేలఁ బట్టినట్టి, పురుతకాంస్యపాత్రిగవిసెన పొముపు వలన
నంద మొందిన నిష్ఠాపుటస్థమనఁగఁ, బొడుపుఁగెంపున జాబిల్లి పొడిచె నపుడు. 17

చ. అమలిన శుక్లపక్షమెనయం దగు తద్ద్విజరాజు మించి భే
దము సవరించి తేర్చు తెలితల్కులపాలనఁ బాంథదేహపాం
డిమ బలెఁ జంద్రిక ల్నిగిడె డించిన నీరనఁ గాము కాత్మమో
హమువలె నంధకారనివహం బది యెక్కడనో యడంగఁగన్. 18

క. ఆకరణిఁ బొలుచు హృదయ, వ్యాకులతాతాపకారి యగు శోకారిం
జేకూరిన వగ వేఁడుపు, రాకూరిమిపట్టి యబ్బురంబుగఁ బలికెన్. 19

మ. నెరరొంపం ద్విజరాజుగా యితఁడు పోనీ యంచు నే నూరకుం
డిన నీ వెంచక యేతువే యిటులఁ గానీ మంచిదే చంద్ర నా
నునువాలుంజడ చిల్వరాయనికి నిన్ను న్మ్రోఁతగావింతురా
వినురా యేటిపరాకురా కుసుమధన్విం గూడి వే రాకురా. 20

గీ. అమృతరామకమండలు హరిణకృత్తి, కాసమన్వితు నుద్దండకరుని నిన్నుఁ
గన్న సన్న్యాసిగతి దోఁచుచున్నదరయ, గగనమధ్యాభియుక్తి నీకగునె చంద్ర.

గీ. శరధిఁదోఁచుట నాళీకపరవిధంబు, గోరికాంచుటయును మ్రోయుగుణముగల్గు
వింటనంటుట మమ్మేఁచుచుంట తెలిసె, నేయువారలఁ గానమో తోయజారి. 22

క. నళినాప్తువలన మండల, కలితుఁడనై వెలయుటెల్లఁ గలిగిన కరణిం
దలఁతువె శంబరహారికిఁ, గలదే యుపకారమెందుఁ గమలకులారీ. 23

సీ. నినుఁ గడుపారఁ గాంచినవారిరాశికిఁ గడలేనిపాటులు గాంచవలసె
నిను నారికోరి కైకొను కల్వచెల్వకు విమములోఁ బ్రతుకుఁ గావింపవలసె
నినుఁ దలమీఁదఁ దాల్చిన శూలపాణికి నవిభవోపేతుఁడై యమరవలసె
నిను నమ్మి కొల్చి నిల్చిన తారకాళికిఁ జింతింప దుఃఖంబు చెందవలసె

నెవ్వరికి మంచిపాఁడ విల్లెంచి చూడ, నించువిలుకాని కొక్కనికే మొకాని
వానిప్రథమాస్త్రి విభవంబువారి కౌనవె, రాదు నీచెల్మి చేయఁ దారాసహాయ. 24

గీ. పాంథమదఖండనోద్దండపక్షకాండ, గర్వసాహాయ్యకలయొందు గన్న నీకు
నమరభోజ్యకళల్గలవంద్రుఁలోకు, లొకటికిఁ బదాఱు గల్పించి యుత్పలాప్త. 25

గీ. అనుచురామాలలామ పాంథాతిభీమ, ధామచయసీమ యగుచంద్రమామఁ గినిసి
వినిశితాంభోజనారాచమెనసి యేఁచు, మనసిజు గుఱించికొనుచు నిట్లనుచుఁ బలికె.

గీ. అబ్జవైరి నీతండ్రి యైనగరుడ, గమనకేళికిగుఁ ండెలోగాల మింత
కొదవలే నీదుతల్లికిఁ గొంప చెఱుప, వీసితోఁ గూడి యేఁచకు విషమబాణ. 27

చ. కమలశరా నినుం జెఱుపఁగా నియమించినఁ జేరియుండుగా
శ్శ్రీముసలి కావునం దయలలాట విలోచనకేలి నిన్ను ని
క్కముగఁ గరంచెతుండె ననికాదె గిరీంద్రకుమారి కాపరుం
డమలినమంత్రదక్షుసవనావని నాతనిఁ బాఱఁ ద్రోలుటల్. 28

సీ. భామానిరూఢి గన్పడ మండలాగ్రంబు మెఱయించు మొదట నీమేనమామ
క్రొమ్ములపైఁ బండ్లుకొట్టికి లావులనల్లఘాటి కన్పించు నీఘోటకంబు
కాంతాళిపైఁ బరాగస్ఫూర్తిఁ గల్పించి చెనకంగఁ జూచు నీచికిలితూపు
నారులప్రోఁత నానందించి నిలువెల్లఁ గన్నులు దాల్చు నీకార్ముకంబు
బళిబళీనీకు బాకైన తలిరుటాకు, లడవి లతకూనలన్నఁ బైనంటి నిలుచు
నీవు మామీఁద శౌర్యంబు నెఱపుటరుదె, మానినీప్రాణచోర రమాకుమార. 29

చ. వనజకృపాణ చల్లనయినర్తిలఁగాఁ దడిపాఁత గొంతు గో
సినగతిఁ దప్పిమాలు గొని చిమ్మెదు పాంథులమీఁదఁ దేనెఁబూ
సిన పెనుఁగత్తి కానలయుఁ జేతికి నీకది విప్రయోగమొం
దినయల ముద్దియం దగిలి నెయ్యముఁ జూపఁగ నెట్లు లోర్చితో. 30

గీ. అనుచుఁ జెల్వపుఁజెంగల్వయరిదికిరుసు, చురుసుమాష్టిని బదరి యియ్యరుసుపట్టి
గురుసుమద్యోతనునిదూఱిగరుసుమీఱి, పేరెములువారెదు మరుత్కుమారు ననియె.

సీ. మెడలపై నిడలేక పడగలు చిదిసిపో మేదిని భారమై మెఱయుఁ గాత
గట్టిగా నూపిరికట్టు పట్టంగ నాళీకనాభుఁడు పవ్వళించుఁ గాత
నాభీలపాతాలమైనను జొరఁబాఱి పిల్చి తార్క్ష్యుండు నొప్పించుఁ గాతఁ
గృత్తియైన భాష్యఫక్కికయందు నొకమాట తగుచుట్టుఁ బ్రోవయై తాఁకుఁ గాత
ప్రబలపన్నగకులరాజ్యపట్టభద్రుఁ, డెన్నపసపీడ నొకప్రక్క నిన్ను మెసవి

లేఁడు పొమ్మని యనకున్న వాఁడు గాన, దళితపాంథవిహార శీతలసమీర. 32

క. కడుఁ దాత్పర్యము నాపై, నిడుతామరసాక్షితోడి యీనెయ్యంబు
న్విడు కారింపకు మదిఁ, జెందెడుతాలిమి నొక్కవిడుత తెమ్మెరబుడుతా. 33

గీ. అనుచు నిక్కాంత వలవంతఁ బెంచిపేఁడి, దొరలఁజెందిన కమ్మదెమ్మెరల దూఱి
ముమ్మరమ్మగు తాపమ్ము గ్రమ్మఁదమ్మి, సానుపున సొమ్మసిల్లుచు మేను సేర్ప. 34

ఉ. ఏను మనంబులోనఁ జెలు లింప లలంతలఁ జెందిరంచు
నప్పానుపునందు నిక్కలికి ప్రక్కనె యుంచుక పవ్వళించు న
చ్చోనిఁక నేమి తెల్పుదు యశోధన కోలలఁ గొట్టి లేపిన
స్మై నెఱుఁగంగనీ కొవవె నిద్దుర యిద్దరవస్థకై వెసన్. 35

ఉ. అంతట మేలుకాంచి నయనాబ్జము లొయ్యన విచ్చిచూడ ని
క్కాంతయు నేను నిక్కుధరగహ్వరపట్టనరాజగేహసౌ
ధాంతెమునందు నుంటిమి మహాత్మక యిప్పు డిదేమొ యంచు మే
మెంతయుఁ జింత వంత గుఱియింప భయంపడి యున్న గ్రక్కునన్. 36

క. పాతాళకేతుఁ డంట యొక, దైతేయుఁడు చేరవచ్చి పంభోశిహటా
త్పాతాద్రిభీకరిణీ, రీతింపగు మమ్ముఁ జూచి కృతహాసముతోన్. 37

క. లోకములన్నియు నన్నుం, గైకొనిపూజించు మీరుగామీరానా
శీకాంబకుఁ బూజించితి, రాకామినులార నాకరం బెఱుఁగరొకో. 38

గీ. ఇప్పు డేమయ్యె నింక నాయించువింటి, వాఁడనుఁగు నేఁడు గూర్చి మీవాంఛదీర్ప
నేర్చునో నేరఁడో చూచి నెంచలార, యింపుపసలార నన్నుఁ బూజింపుఁడనుచు.

క. ఒక హెగ్గడి దానవనా, యకుతో నేమేమొ తెలిపి యాతఁడు వికట
భ్రుకుటీపటుతరనిటల, ప్రకటీకృతరోషుఁడై సభాస్థలికరుగన్. 40

క. ఆవచ్చిన చెలి నాతో, నేవగల ఋతధ్వజేంద్రుఁ డితనిం జంపం
గావిడిసినాఁడు బ్రదికితి, రీవేళకుఁ దాళుఁ డనుచు నేగన్వేగన్. 41

గీ. నాఁటనుండియు వలవంత నాట నీవ, ధూటి పడుపాటు కనుచు దోధూయమాన
మానసాంభోజనై యున్నదాననయ్య, యనఘునాపేరు కుండల యంద్రు సురలు.

వ. మహాత్మా! యిది మదీయవృత్తాంతంబు దురంతసంతాపచింతాపరాయత్తం బగు చిత్తంబు వివరింప భవత్కథాకథనంబున కడ్డంబుగా నింతయు విన్నవించితి నీయపరాధంబునకుం బ్రార్థనారంజకంబగు నంజలిరచియించెద నాఁడు ఋతధ్వజవసుంధరాపురందరు దారుణం జూచుటంజేసి నిర్ధారణాసామర్థ్యంబులేమిం జేసి డోలా

యమానమానసనై యున్నదానఁగాని నీయుందలి సౌందర్యగాంభీర్యాదిగుణంబులు సోయం ప్రత్యభిజ్ఞావిధాయకంబులై యున్నయవి. అయినను మద్విలోచనచకోరికా చంద్రబింబంబగు నీమూర్తియుం బోలె యుష్మద్వృత్తాంతంబుఁ గూడ మన్మనఃకమలంబునకు మార్తాండమండలంబుగా నానతీయ నవధరింపుము.

చ. అన విని రాజనాననగుణావని యావనితాశిరోమణిం
గనుఁగొని యింత నేర్పరివి గాక యుండిన నీవధూటి కిం
పెనయ వయస్య వౌదువె భళీయిటువచ్చెను రాక్షసాధముం
డనుచు ఋతధ్వజుం డనవుడున్ భవదూహఁ దప్పు గల్గునే. 44

క. నాళీకతో నీక, న్యాకాంక్షిత మెల్ల సఫల మయ్యెం దివిష
ద్భీకరుఁ డీదనుజుఁడు ఘో, రాకారతఁ గూలె మచ్ఛరావళిచేతన్. 45

గీ. అదియు నెఱుఁగుదు వింక నేణాంకవదన, మంజువాణియు నేను నీమాటలోని
వారమైతిమి మాకు నేదారి నడువ, వలయునో యట్లు నడిపింపు పలుకులేల. 46

చ. అనవుడు నమ్మదాలస ముఖాబ్జమునం జెఱునవ్వువెన్నెలల్
నునుఁ జనుఁదోయిపైఁ బులకలున్ నిటలంబున ఘర్మబిందువుల్
మనమున సిగ్గుఁ గన్నుఁగొనలం బ్రవహించు ముదశ్రుపూరముల్
కనఁబడ నున్నఁ జూచి చెలికత్తియ యత్తటి రాజచంద్రుతోన్. 47

చ. ఇపుడు గదా మదాళి పయి నెత్తిన వింటిపయిం జెలంగు నం
దపువిరివమ్మికోల్ దెసనా దొరకేల్ రతి నిబ్బరంపు సి
బ్బపు వలిగబ్బిగుబ్బకవపై జెరలాడెఁ దొడంగె నేఁడుమా
తపము ఫలించె నింక వసుధావర తామస మేటికియ్యెడన్. 48

సీ. వేఁడిసెగల్గలువేల్పు సాకిరిగ్గైన యప్పుడు గాని కేలంటరాదు
ప్రామిన్కు రోపలు గన్పడఁ గంటెకట్టునప్పుడుగాని గళయుక్తిఁ బొందరాదు
పొలుపుగా వ్రేలిమి బొట్టుమరించునప్పుడుగాని ముంగురుల్ పొదువరాదు
మొకమోరసేయ సన్నికలు మెట్టించు నప్పుడుగాని పాదాప్తిఁ బొరయరాదు
వృష్టదంపతులకు విడెమిచ్చు మోప, మెనయునప్పుడుగాని పాన్పెక్కరాదు
నీవెఱుంగవె శాస్త్రోక్తి నిర్ణయంబు, చావము లుదారకుంభినీజంభవైరి. 49

ఉ. ఏను వచింప నీవు వినుటిప్పుడకా యిఁకమీఁద నీసరో
జానన యొక్కవేళఁ బొలయల్కఁ బరాకున నున్న యప్పుడే
మోనముఁ బిల్లు పెద్దతనముం గనినప్పటికైన నీసుమా

దానతి నాకుఁ బోఁటియయి యప్పుడె యప్పని నేర్పఁగుఁడునే. 50

సీ. రాచిల్క రాయబారమున దారికిరాక చడ్డింపు కోరమీసములు గువ్వ
యదిగా దనుచు నింతటంతటఁ జేరరాఁ గేడింపబట్టుగాఁ గేకసైచి
నీ బంట నన్ను మన్నించవేయన విని వినమి సేయుచు దుంటవిల్లునంచి
దుడుకుగాఁ జెఱగంటు ముడిగొన్న బొమ్మలానించిచూచిన తెగనింపఁ దీసి
యతనుఁ డీయింతికలుక చల్లార్ప నీవు, పాదముల వ్రాల దీనబాష్పములు చూచి
యస్త్రసన్న్యాస మొనరించు నట్లుగాఁగ, నింపు సొంపారఁగా విహరింపుఁడింక.

గీ. అనిన మునమంది యమ్మందరాద్రి ధీరుఁ, డావధూటులఁ దోడ్కొని యాత్మపురికి
నరుగుటయ కాని లేదు కార్యం బటంచు, నగవుదైవాఱఁ గుండలమొగము చూచి.

క. మంచిది మనపురిఁ జేరుద, మంచు న్లేచుటయు నవ్వయస్యయుఁ గమ్మల్
మించుగ నసియాడఁగ భదుఁ, డంచుం జేఁజాపి మందహాసముతోడన్. 53

చ. చెలువుని వెంటఁబోఁ దరువు సేయు మనోజ్ఞము మాట చెల్లనీ
కలమెకు లజ్జకన్న ఘనమైన కటీతటి వ్రేఁగున న్నెడ
త్యైకఁగ నంచబిత్తరినలె న్మరిపంబున నమ్మదాలసా
జలరుహగంధి రా నృపతిచంద్రుని వెంబడి మేడ డిగ్గినన్. 54

మ. అతఁ డచ్చోఁ దురగంబు నెక్కి హృదయాబ్జాపూర్ణమోదార్ణవాం
చితుఁడై వారల వెన్క నుంచుకొని యక్షీణైక్యమాణిక్య దీ
ధితిజాతావృతదిగ్వితాన మగు దైతేయాధినాథాయతా
యతనం బల్లన నిర్గమించి పురబాహ్యక్షోణి కేతెంచుచున్. 55

ఉ. అచ్చట నున్న సైన్యము బలాధిపతుల్ వెనువెంటరా సము
ద్యచ్చటులార్భటిం గువలయాశ్వుఁడు ధ్యాని చౌకుచేసిన న్
ప్రోచ్ఛలితావనీరజము లొక్క మొగంబుగఁ బిక్కటిల్లనై
యచ్చరవీథిఁ గప్ప నదియాత్మపురాంగణసీమఁ జేరినన్. 56

గీ. అచటి కెదురుగవచ్చు ధరాధిపతులు, కామినీయుక్తుఁడై చేరు క్రమ మెఱింగి
దవ్వులనె నిల్వ నిజమణిధామ మొంది, రమణులును దాను సంతఃపురమున కరిగె.

ఉ. అంతట నాసురాంతకుని యర్మిలితమ్ముఁడు తాళకేతుఁ డ
త్యంతమహోగ్రహోముఖక హాకహనాదమహోగ్రహాసవి
భ్రాంతసమీకశోకపరిపాకభయాకరకైకలోకదు
ర్దాంతవిరక్తవోదరగదాశ్రితకేశవుఁ డొక్కయిమ్మునన్. 58

చ. కొలువుననుండి యింద్రుకడకున్నను మంపినవాఁడువచ్చినా
పిలువు మటన్న వేత్రధరబృందము తోకొనితెచ్చి ముంగల
న్నిలిపిన వాఁడు భీతియు వినీతియుఁ దోఁప దురాపకోపచా
పలమున హుంకరించు నిజభర్తకుఁ గేలు మొగిడ్చి యిట్లనున్. 59

క. దేవరప్రతాపగరిమకు, నే వెఱతుం గాని నిర్జరేంద్రుఁడు వెఱవం
డావంతయైన నిపుడే, మోవింతలుపుట్టె దనుజమూర్ధన్యమణీ. 60

సీ. దొర కాపురై కావ్యసరణిఁ దెల్పెడి కవీశ్వరులకు లంచపంచంబు లొసఁగి
సమ్ముఖమ్ముననుండి చనుదెంచు నల్ప్రాయసమువారి కాళపాశలు ఘటించి
బోనవెచ్చము గొంచుఁ బోవు శచీదేవిదాదులకును బరిధాన మిచ్చి
పిలువ నేతెంచు వేగులవారి వెంటనే యరుగు నియోగుల ననుసరించి
కినిసి వాకిటివా రడ్డగించుకతన, నేనువచ్చినమాట దేవేంద్రుతోడఁ
దెలుపు మని యొంతవేఁడినఁ దెలుపరైరె, వినివినమిచేసెనో కాని వేల్పుఱేఁడు. 61

క. మనగురు వఁట నేవచ్చుట, వినెనేమో గ్రుడ్డికంటి వేలుపుదొరతో
వినిపించి యతనియనుమతి, ననుఁ గొని చని సమ్ముఖమ్మున న్నిలుపుటయున్. 62

సీ. ననుఁ గని పాట నిల్పినతుంబురుని జూచి యాతాన మీసాది యనుమటంచుఁ
గమలజోద్భవ సుమాళము చెందినాఁడవు వింతవార్తలు గలవే యటంచు
నీతని నంపరాదే యంచు సన్నగాఁ దెల్పువారలను గద్దించుకొనుచుఁ
గ్రేఁగంటఁ బల్కనుంకించు నన్గని పట్టుగద్దిగ లెస్సయెగా యటంచు
సడ్డ సేయక నిరుపమైశ్వర్యగర్వ, పటిమపడఁతులు జలకంబు పట్టియున్న
దనఁగఁ గట్టికవారింద్లకనిపికొండ, యంతలు నటించు మ్రోయ నయ్యవసరమున.

గీ. మనగురుఁడు చేరి ననుఁ జూపి మనవి గాఁగ
నితని వీడ్కొల్పుఁ డన్న దేవేంద్రుఁ డొద్ద
నున్న గీష్పతిఁ గని కనుసన్న సేయ
నతఁడు నాదిక్కుఁ జూచి యనాదరమున. 64

క. ఏమోయి తాళకేతుం, డేమని పంపించె నిర్జరేంద్రుని కడకు
ద్దామక్షేమాహతసాం, గ్రామికుఁ డాతనికి శుభమె కదయనిపలుకన్. 65

గీ. చఱచుఱను జూచి దొరనిన్నుఁ జూచువాఁడు, నంతలోన నె నీవు నన్నడుగువాఁడ
వాబలా షాట్క్రొవ్వగాకంచు నేను, గోత్రపరిపంథితోఁ గొంకుకొసరు లేక. 66

క. తారారంభలు చక్కఁగ, వారనఁగా మెచ్చి దనుజవల్లభుఁడు నినుం

బేరుకొని వేఁడుమన్నాఁ, డారమణుల నొప్పగింపు మటుగాకున్నన్. 67

సీ. అలవాటు చేసికొమ్మఖిలమరుత్పాలకులఁ గూడికొని కల్వఁగొల్వఁ దను
నభ్యసింపఁగఁ జేయు మలజయంతునకు వేళ యెఱింగి వెండికాలాంచి దాల్ప
దారికిఁ దెచ్చుకొమ్మైరావతిఁ బౌలోమి సైరంధ్రికాసదాచారమునకు
నలవడఁగా నేర్పు మచ్చరలకు మాఱునలుకఁ బొనిసపాటులకును
దలఁపకమ్మృతంబు వైజయంతంబు మఱవు, విడువు వజ్రాయుధముతోడిగొడవ యింక
నిచటనుండక వెడలి రమ్మిపుడు చేన, పట్టనం బేను దోరణకట్టినాఁడ. 68

క. అని నీల్గు నన్నుఁ దప్పకఁ, గనుఁగొనలం గొప్పనిప్పుకలు దుప్పలుగాఁ
గనుఁగొనుప్రథమునకు ప్పెఁ, గని దేవసురుండు రోషకలుషేక్షణుఁడై 69

క. ఓరీ మీదొర గోరిన, తారారంధ్రలవిటావతంసుల చేతన్
మీరజనీచరుఁ డగ్రజుఁ, జేరంజనుఁగాక యని వచించుచు నలుకన్. 70

గీ. వీనివెడలంగఁ ద్రోయుఁ డివ్వీటికోట, దాఁటునందాఁక ననుమాట నోటనుండ
నీటు వోమీటి గరువంబు మాటి యిటకుఁ, బెద్దపర్వత నచ్చితి బెపరువుట్టి. 71

క. ధారాధరవాహను గ, ర్వారూఢియు గురునిశాప మటులుండెఁ గదా
మీరజనీచరుఁ డగ్రజుఁ, జేరం జనుగాక యనుటఁ జెందితి వగలన్. 72

క. పాతాళకేతుఁ డాదృష్ట, దైతేయుఁడు వీఁడుఁ దమ్మదాలసకొఱకై
యేతెఱఁగున నేమయ్యెనొ, కో తెలియ దటంచుఁ దెలిసికొను నట్టియెడన్. 73

గీ. అరితిఘుటిల్లఁ గొందఱు చారవరులు, వచ్చినతిసల్పి కువలయాశ్వక్షితీంద్రు
చేతనైనట్టి పాతాళకేతు పాటు, తోఁపఁ దెల్పినఁ దాళకేతుండు కనలి. 74

చ. ఒదవినశోక మూచికొని యుగ్రతరాగ్రహకేళికావశం
వదుఁడయి యింద్రు గెల్చుటకు వచ్చిననే మటుమీఁదఁగాదె నేఁ
డదయత నన్నరేంద్రుఁడు మదాలసకై కద భాసమానదో
ర్మదుని మదగ్రజుం బిలుకుమార్చెను దాని హరింతు నిత్తఱిన్. 75

గీ. కపటమునఁ దెత్తునాహంసగమన నదియె, ఱింగి మార్కొన్న నాతని భంగపఱతుఁ
బగయడంపకయున్న నీపగిది నెగులు, సైఁచవచ్చునె యిదియ నిశ్చయ మటంచు.

సీ. ఎదురిండ్లు ఫలుసాల లెనసివర్ణింపఁజాలిన మేలిపర్ణశాలికలు కొన్ని
యాగమాతంబుల యందలి యర్థము ప్రకటించు కీరశారికలుఁ గొన్ని
హవిరన్నసంభ్రమద్ద్విజకోలాహలాంకములైన యాగవాటములు కొన్ని
దున్ని విత్తకపుట్టి యెన్నులవ్రేఁగున వ్రాలు నివ్వరిప్రాలచేలు కొన్ని

తోఁపు లోఁకకొన్ని తెలినీటిదొనలు కొన్ని, కొలఁకు లోఁకకొన్ని పెంపుడుపులులుకొన్ని
మొనవు లోఁకకొన్ని చేమంతి పొదలుకొన్ని, బెరయఁగఁ దపోవనంబుఁ గల్పించి యపుడు
గీ. తోడిదైత్యులు శిష్యులై కూడి నడువఁ, దేరు ముండవ్వుఁ డనుచుఁ గల్పించుకొనుచు
గొన్నిమాయలు మదిలోన నెన్నికొనుచుఁ, గువలయాశ్వుని పట్టణ క్షోణిఁజేరె. 78.

ఉ. అంతట పౌరసారసదళాక్షు లుదారవిహారసౌధయూ
ధాంతము లెక్కి కంటి రటవమ్మ మునీశ్వరుఁ డొక్కఁ డిమ్మహీ
కాంతునిఁ జేరి రాక్షసనికాయము చేత మదీయయజ్ఞమా
ద్యంతముఁ గోలుపోయితి నయా యని శోకనిపాతచందముల్. 79.

ఉ. నిన్నఁ గదమ్మ గాలవమునిప్రభు వెంబడి నేగి రక్కసు
న్వన్నియమార్చి రాచిలుకవంటి మదాలసఁ దెచ్చి యుద్వహా
భ్యున్నతిఁ గోరి నేఁటికి ముహూర్త మటంచును నిశ్చయించె నీ
యెన్నిక చిన్నవోవఁగ ఋషీశ్వరుఁ డెక్కడవచ్చె నక్కటా. 80

సీ. తలవాంచి బెళుకుఁ జూపులు క్రేళ్లుత్రిప్పఁగఁ దెరమొఱంగుననిల్చు నెరపుఁ జూచి
చెలికత్తె చేమెచ్చవలెనన్న సిగ్గుతోఁ దలఁబ్రాలువోయు చిత్తరముఁ జూచి
వ్రేలిమిఁ జెమరించు కేలనంటెడు లాజ లందిచ్చునట్టి సోయగముఁ జూచి
కులదేవతకు మ్రొక్కు కొనువేళఁ దనపేరు వలుకఁ గొంకెడు ముద్దుబాగుఁ జూచి
ముచ్చటలు దీర్చుపూనిక వచ్చియితనిఁ, దోడుకొనిపోవుచున్నాఁడు దుడుకుఁదపసి
యతని మాటకు మారాడఁ డయ్యె యీతఁ, డిందుముఖి రాజులకు సౌఖ్యమేమదన్న

క. దొర నయ్యెద నని [illegible]ము, రరయగ జను లెవ్వరైన నాపెనుబెడద ద
ల్పరికింపరు దొరతనపుం, బ్సరవు ల్మతికత్తివిమీఁది సాములు సుమ్మీ. 82

సీ. మంత్రుల మర్మకర్మము లెఱుంగెడు దారి కోటలు కాపాడుకొనెడు నేర్పు
తటికాపు చెడకుండ సరిగోరుకొనుకీతి యీతిబాధలు చెంవనీని సొంపు
పరులయాలోచన ల్పరికించు గరిమంబు నర్థార్జనముమీఁది యాదరంబు
వేఁటతోఁటలమీఁద విలసిల్లు నాసక్తి యొడ్డోలగంబుండు నొప్పిదంబు
తగిలిపిరువీఁకుసేయు నుద్దండవృత్తిఁ, జెలఁగుటయె కాని మనసు వచ్చినమిటారిఁ
గూడితమిమీఱ సయ్యాట లాడికొనుచు, నడువఁ గూడునె మేదినీనాయకులకు. 83

క. అని యాడికొనఁగ మాయా, ముని వెంబడిఁ గువలయాశ్వమున్నాకిరయం
బునఁ జని యారాకొనుఁడు, గనియెం బత్పర్ణశాలికాప్రాంగణమున్. 84

గీ. అంత నమ్మాయతపసి యయ్యాధిపపర్యుఁ, గన్మపమ్ములఁ దుస్మైవధిస్ముఁదోలి

మున్మురపుఁ బువ్వుబోఁడుల్ నెమ్మిఁ గ్రుమ్మరించు, తెమ్మెరలుఁ గ్రమ్ముఁ గమలాకరమ్ముఁ జేర్చి
గీ. అధిప నీవిందు వచ్చిన యప్పుడెల్లఁ, రక్కసులమాయ పద్మాకరంబునందు
వరుణజపమొనరించి యేనమ్మువనుక, నిథట నుంటింగవలయు నీ వేమి యనక. 85

గీ. అయ్య నినునమ్మఁ గూడ దేనరుగుదేరఁ, దామసంబైన జరగెన వేమొ నీవు
కాకయుండిన నిమ్ము నీకంఠహార, మిప్పు డన చిన్నినవ్వుతో నిచ్చుటయును. 86

క. జలదేవతకుం బ్రాంజలి, సలుపుచు నక్కొలను మునిఁగి జనపతినగర
స్థలమున నంతిపురంబున, నలయం బోవ చెంత డిగ్గియుం దేలుటయున్. 87

గీ. కుండలియుఁ దానునవ్వుచుఁ గూడియున్న, యమ్మహాలసఁ గని మంత్రియంద మొంది
యమ్మనుజరాజు పూని గూగమ్ముగా చె, రక్కసులఁ దోలి భుజబలప్రాభవమున. 88

ఉ. అమ్ముని యంత సంతసము నంది యనిందితకార్యధుర్యు రూ
ఢమ్ముగ నీవివాహముచటుం జరగింపఁగఁ గోరెక్కువేడ్క యీ
యిమ్మునఁ బట్టనంబు రచియించెప నాదు తపోబలంబునం
గొమ్మను బిల్వ బంపు మిటకు న్మఱుమాటలు పల్కకేమియున్. 89

గీ. అనిన మాటాడ వెఱచి యమ్మనుజనాథుఁ, డానవాలుగ నీకంఠహార మిచ్చి
నిన్నువేవేగఁ దోడి తెమ్మన్న నచ్చి, నాఁడ రావమ్మ కుండలతోడఁ గూడి. 90

మ. అనియాముక్తికహార మిచ్చుటయుఁ సాంద్రానందముం బొంది మా
నిని మేకోలునఁ గుండలాననము వీక్షింప నయ్యంబుజా
నన కానిమ్మని పల్కఁ గృత్రిమవిమానం బెక్కఁగాఁ జేసి య
ద్దనుజాధీశుఁడు తానదృశ్యుఁడయి చెంతం బోయె సంతుష్టుఁడై 91

వ. అత్తఱిం దటిత్తరుణభానువిరాజమానం బగు నమ్మాయావిమానంబు జలయంత్రంబ్బును
పమఁ బ్రవేశంబునకుం గమకించునంపకంబురకంబునఁ బోవుగా నెగిరి యొక్క
పరిరథంబువిధంబున మింపగతిం జనుచు నొక్కసారి లకోరిధారి రివ్వన నిగుడు
చు నొక్కతేప బొంగరంబు రంగున బిఱబిఱం దిరుగుచు నొక్కమాఱు గాలిప
టంబునీటున నసియాడుచు నొక్కయెడఁ జుక్కతెగిపడ్డ విధంబున డిగ్గుచు నొ
క్కచోటం బుట్టచెండు వడువున నుప్పరంబునకుం బోవుచు నొక్కవంక జేనుది
గనైచిన కప్పలి చొప్పునఁ గదలక నిల్చుచు నొక్కపరి బైరిడేగ యొయ్యారంబునం ది
ర్యక్ప్రచారంబుఁ జూపుచుఁ బోయి మేరుధారుణీధరంబున నిబిడాంధకారబంధు
రం బగునొక్కబిలంబున దమాలతాలతక్కోలరసాలసాల ముఖసాలవిశాలం బగు
వనంబుఁ బునఃపునర్వర్ధమాన గిరిఝరీవితానంబులకు నుబ్బగన్పించు పన్నిటిపిల్ల

కాలువలఁ బ్రోదిసేయు జాదివిరిదేనియవాఁక వెంబడిం బొదుకొనిన పోఁకమ్రాకు
ల కట్టకడపట నెట్టుకొనిన యిందుకాంత వేదికాప్రాంతంబులతోడి గురివిందపందిళ్ళ
నొరసికొనియున్న తిన్నని మగతోతివన్నియలఁ జెన్నగు చిలుకల సమూహముకొన్న క
న్నెసుపపొన్నగున్నలఁ బెనఁగొన్న నవీనయమజాతికి నాధారంబగు గొప్పకెంపుల
బ్బ చప్పరంబులం గప్పికొన గుజ్జుమావులక్రేవలఁ దమ్మితావులకుం దావులైన తెలి
నీటి కేళాకూళినంటికొనిన యనంటులవలనం దొరఁగు కప్పురంపు రవలం బాలు
కొలువుకూటంబు డిగ్గిచను మెట్లసగ్గల నగ్గలంబగు నీలంబు నిగ్గులు గగ్గోలుపడు కో
నపాదిరింగోలగిలించిన పొగడగుంపుల నట్టనడుమఁ బట్టుగఁ బొదరిండ్లఁ జుట్టఁబ
డియున్న బిత్తరంబగు క్రొత్తముత్తియంపుఁ బదుకటింట నపరంజిగొలుసులం జెలం
గు తూఁగుటుయ్యెలచేరువనుం జని యద్దనుజవీరుండు నిరాకారంబుతో నయ్యుద్ద
అం దగ్గ్రహంబున నుంచి యతిఘోరాకారలగు దైతేయభామలం గాపువెట్టి కృతా
కృత్యుసంగాఁ దలంచుకొని యాక్షణంబున. 92

చ. మునుపటిసారికాంక్షి వినయుం భజియించుచు నంబుజాకర
బునఁ బడి తేలి యోన్నృపతిపుంగవ నీభుజసారగౌరవం
బున జపమెల్లఁ దీఱెఁ బొలివోవక నీవిఁకఁ బట్టినస్థలం
బునకయి పొమ్ము రాజునకుఁ బోలునె యాశ్రమవాసఖిన్నతల్. 93

చ. అని యనుపన్ హసాపని నృపాగ్రణి యమ్మునిలోకచంద్రు వీ
డ్కొని తన తేజి నెక్కి గిరికోటులుఁ గాననవాటులు న్మహా
జనపదముల్ నదంబులును జయ్యనదాఁటి పురంబుఁ జేరి కాం
చనసముదార మై తగు హజారమునం దమవారు చేరఁగన్. 94

క. తురగంబుడిగ్గి యచ్చటి, పరిజనుల న్వీడుకొల్పి పార్థివచంద్రుం
డరిఁగి గృహాంతరమునఁ ద, త్తరుణీమణి లేమి నశ్రుభరసమగ్నుం డై. 95

ఉ. అక్కట యెందువోయెనో యొయారపు సంచుల ముద్దుగుమ్మ యే
చక్కిని దాఁగెనో కలికి చక్కనలెక్కనగుబ్బలాడి యే
దిక్కననున్నదో సోలపు దేఱెడుచూపుల హొంతకారి యే
యిక్కనినిల్చెనో యొరపు నీనెఱు చిల్కలకొల్కి దైవమా. 96

ఉ. ఆనప లామెఱుంగుఁదొడ లాకరిగంటన మాఁచుసోయగం
బానెరులామిటారిపెదు లాముదిసంబునఁ బల్కపాటనం
బానొస లామొగంబునస లాతెలిపయ్యెద చక్కఁ జేర్పుపాం

పేనలినాక్షికైనఁ గలదే కలరే యిటువంటి కామినుల్. 97

సీ. గిలుకుబంగరుమట్టియలు జాఱఁగాఁ జక్కనలవరించెద నంచునిలిచినిలిచి
బయట నున్నది చిల్కపంజరమున నుంచి మఱివచ్చెద నటంచు మరలి మరలి
యతివ యల్లపుడేమి యంటివే యేచిరాకయియుంటిఁ దెల్పుమం చడిగి యడిగి
చెమటచేఁ దిలకంబు చెదరెనో యని వింతసొలపుతో నద్దంబు చూచి చూచి
ప్రొద్దు గడపుట కని తోడి పూవుఁబోఁడు, లపరనై నంగఁ దనమాపయానగరిమ
యినుమడింప మదీయమోహనగృహంబుఁ, జేరు టెన్నఁడో యానీలచికుర నికర. 98

శా. కైజాచేసినబొండుమల్లె విరిబ్లుంగాడాజగాజోదు తే
జీజాపం దలవాంచి బోఁటిచెఱఁగుం జేఁ గట్టిగాఁ జుట్టి ను
న్గాజుం గంబము చాఁటున న్నిలిచి క్రేఁగంట న్ననుంజూచు నం
భోజాతాక్షిని సెజ్జకుం దిగుచు నేర్పు ల్గల్గునే మీఁదటన్. 99

క. ఎక్కడి యాలోచన యిది, యక్కట యక్కలికి యున్నయప్పటికిఁ గదా
యిక్కోరికియని నవవి, ల్మోక్కలిదొరవిరిలకోరి మొనకుం దలఁకున్. 100

సీ. పొడఁగనవచ్చు నాప్తుల వేళఁ గాపంచు నేవసరంబులవార లడ్డగింపఁ
బనిగల్గియుండినఁ దనకు మంత్రులకు లేఁజిగురుఁబోఁడులచేతఁ జీట్లు నడున
నిదియేమొ కడువింత గదయంచు నవరోధ బిసరుహాక్షులు గుసగుసలువోవఁ
గొలువుకూటమునందుఁ జెలఁగెడు సింగంపుగద్దియగవిసెన గైకొనంగ
బొక్కసంబులు పెనుబీగములు భజింప, నుడిగములవారలకు నాటవిడుపు గాఁగ
నోలమును మాని మేదినీయుపతిజాని, యింతి భావించు నంతఃపురాంతరమున. 101

క. ఈకరణి నన్నృపాగ్రణి, యేకరణీయములు మాని హిమకరవిలస
ద్రాకలకు న్వలిదమ్మెర, రాకలకుం జాలిగొని విరాళిఁ బడంగన్. 102

ఉ. ఆతని నేస్తగాండ్రు భుజగాత్మజు లవ్విగ లెల్లఁ గాంచి య
య్యో తమవంటివార లిటు లుండియు నీదొర నీ దురంతచిం
తాతనుతానితాంతహృదయవ్యథఁ గూఱఁగ నూరకున్న సం
గాతులమౌదుమే యిపుడుగాక మఱెప్పటికీ వయస్యతల్. 103

క. అని యయ్యిద్దఱుఁ జని తమ, జనకుం డగునశ్వతరుని సమ్ముఖమున న
ర్జనపాలుఁవిరహవేదన, వినిపించి తదార్తిమాన్పవే యనివేఁడన్. 104

చ. తనయులస్నేహబాంధవవిధానము లెంచి నరేంద్రుఁ డంతమా
ఘునుఁ డటువంటివాని కుపకార మొనర్చినఁ గీర్తి చెందదే

యని రజతాద్రికిం జని నగాత్మజతోఁ జదరంగ మాడు రు
ద్రుని గని మ్రొక్కి కుండలివరుం డటు నిల్చిన నావరంబునన్. 105

గీ. అంబికయును నితం డెవ్వఁ డనుచు నడిగి, యధిపుఁ డశ్వతరుండు గాఁడా యటన్న
నీతఁడా యశ్వతరుఁడు సంగీతవిద్య, దొడ్డవాఁడఁట యనిన రుద్రుండు చెలఁగి.

క. వెనుకం బురుహూతు డెసం, దనతంబురవలన గెలిచె నానాగతుల
న్మనతుంబురు నీవెన్నడు, వినవంబురుహాక్షి నేఁడు విను మనిపలుకన్. 107

గీ. మంచిది సగటుపై నిదె మంత్రి కొనవ, లున్నదీచదరంగ మిట్లుండ నిమ్ము
వెనుక నాడుద మని సతి వనజనయన, యభిముఖంబుగఁ గూర్చున్న యవసరమున. 108

గీ. ఔర నారాక ఫలియించె నంచు నెంచి, యచటఁ గూర్చుండి యయ్యురగాధినేత
గవిసెన సడల్చి తంబుర కలికి పైఁడి, బిరడలు బిగించి శ్రుతులెల్ల సరిగఁ గూర్చి. 109

క. రాకాశశాంకవదన ప, రాకా యిటు నీకు మ్రోల రహిఁ గనిపింపన్
నాకుఁ బరమానె యైనం, గాకుండిన నీకు ముద్దు గద యని యంతన్. 110

సీ. శ్రుతి తోడఁ గూడి మెప్పులు రాఁ జంబుగ సంచునంపగ నాలపించు సొంపు
గళియనైనను గుక్కవిడువక హొయలుగా సవరణంబుగఁ దానము నెఱపు నేర్పు
పరరాగముల వింత సారణీక వ్యాప్తి మై మించుగా రాగంబుఁ బెంచు వింత
తాళంబు తప్పక తనువు గదల్పక బాగుమీర పదంబు పాడుదారి
ఎడనెడఁ బరాకు వినుడను హెచ్చరింపు, మీరు మెచ్చిన యీవిద్య మీకొసంగ
నబ్బెనని గర్వపరిహార ములర నతఁడు, గాణ వవుసనపుష్ఠమార్గము నటించె. 111

గీ. గోఁటి వాద్యంబు కిన్నరవీణ బడ్డి, వాద్యము రబాబు వగలుసర్వంబు మెరయ
దురుసుగతి జూపఁ బార్వతీ తరుణి మెచ్చి, జాఱు సరిగంచు పయ్యంటఁ జక్కఁ జేర్చి

ఉ. ఎక్కడి నారదుండు మఱి యెక్కడి తుంబురుఁ డోగిరీశ యే
దిక్కునసైన నీవిధము తేటపడం గనుఁగొంట లేద యే
పెక్కువ తప్పకుండఁ గనిపెట్టుక యుండితి మొందుఁ గానమ
మ్మక్కఱఁ బాసి మేలు హవుసంపు ఫణీశ్వరుఁ జూచి యింపునన్. 113

క. వరమడుగుమనిన గంగా, సరసిజముఖి యీసుతోడి జంకెన చూపుల్
బొరసిన మొగంబుఁ ద్రిప్పెఁ, గిరిజకు డెందమున వింత కినుక జనింపన్. 114

ఉ. అమ్మక చెల్లి యెన్నిఁ బగ లద్దిరనాయకుఁ డొద్ద నుండఁగా
నమ్మలు గాక యేను వరమిచ్చెద నంటి విచేటిమాట దో
సమ్ముసుమీ నగుబాటులకు ఐన్వని నాగు నస్నజ్ఞ లేక యే

కొమ్మని యీఁగఁ జెల్లునె యకుంఠిత చాతురి గల్గియుండినన్. 115

గీ. అని పలుక నెంత లేదామృగాక్షిమాట, వినకు మడుగుము పరమిత్తు విభుఁడుతనకు
నంతచనువిచ్చినాఁడన నవ్వుమాటఁ, జూఱుకు చుఱుకునఁ బార్వతిఁజూచెనపుడు. 116

చ. ఉరగవిభుండు లేది కుధరోద్భవఁ గన్గొని యమ్మ మేదినీ
వరుఁడు ఋతధ్వజుండు భుజవైభవశాలి మదాలసాసతిం
బరిణయమాడునంచు నిజమందిరమం దిరవొందఁ జేసి త
త్తరుణి వయస్యఁ గుండల వితావితఁ గావక వంతఁ గుందెడున్. 117

గీ. వారి నిష్టరి రప్పింపవలయు ననిన, గిరిజ, కానిమ్మనంగఁ దత్సరసిజాక్షి
కాని కుండల రావంచు గంగ పలుక, నభవుడిద్దరియందు మధ్యస్థుఁడగుచు. 118

గీ. మంచిదహిరాజ రెండునాళ్ళించుమించు, గాఁగఁ గుండల చనుదెంచు గాకయిప్పు
డమ్మదాలస వచ్చు నీవఱుగుమనిన, నదియపదివేలుగా నెంచి యాతఁడరిఁగె. 119

ఉ. అంతటి లోననే యలమదాలస నిద్దురవోవ నయ్యుమా
కాంతుఁడు మాయచే నురగ కన్యగృహంబున నల్పనాతఁ డ
త్యంతముసంతసించి తనయాత్మజగా నురరీకరించి య
య్యింతిని గొల్వ వేవుర మృగేక్షణల న్నియమించి యత్తరిన్. 120

చ. తనయులఁ బిల్చి మీరు వనితామణి వచ్చిన మాటఁ దెల్పక
జనపతిఁ దోడితెండనఁ బ్రసాదమటంచును వారలేగి గ్ర
క్కున నుడిగంపుఁ జేడియలు కొందఱు గొల్వఁగ నున్న భూవరుం
గనిన నతండు నిండు కుతుకంబునఁ జేరువ నుంచి యిట్లనున్. 121

ఉ. ఇన్ని దినంబు లంబుజవనీశుఁడు చెందొనయిండ్లలోన ర
క్కొన్న మదాళిఁ బద్మగృహకోటికిఁ బొమ్మని తీపరించు నం
తన్నఁ జేరవత్తురుగదా యొక యామము బోవుదాక రా
కున్న తెఱంగు మాకు విన యోగ్యము యేని వచింపుఁ డింపుగన్. 122

క. పరబల ఖండన మంత్రా, చరణమొ గృహకృత్యగత విచారమొ కాకో
పరపుత్రులార మీ, రిట కరుదేరక యుండ నాఁగినది యెయ్యదియో. 123

చ. అనుడు భుజంగరాజ సుతు లట్టివి యేవియులేవు లెండు మా
జనకుఁడు మీగుణంబువిని సంతసమంది మిముం గనుంగొనన్
మనమునఁ గోరి తాన పయనంబయినన్ వలదా యిలాబలా
రిసదోడిఁ దెత్తునంచు వివరించుటకై తడవుంటి మిత్తరిన్. 124

క. ఆతీయనఁ బలుకఁగరా, దో తెలియదు గాని శౌర్య ధూర్వహసీసం
గాతముచే నీమన్ననఁ జేతందొడి తేరఁ బ్రతినఁ జేసితిమనుఁ దున్. 125

క. మాయురె తా రావలెనా, యాయెడకే నరుగుదెంతు నా యిల్లనఁగా
నీ యిల్లనగా వేఱా, వోయఁగ రా విట్టులైన భువి సఖ్యంబుల్. 126

మ. అనుచుం గట్టికయింతి దేవర పరాకయ్యా పరాకంచు బో
రన మ్రోయన్ వలెవాటు నుప్పటి చెరం గల్లాడఁగాఁ జేఁగటా
రిని లోభాగము నూఁది నిల్పఁదగు వారి న్నిల్పుచున్ మేలిమిం
దనపుం గద్దియ డిగ్గి నిల్చె సురగేంద్రక్ష్మా దివ్యస్ఫూరతిన్. 127

చ. నిలచి పరావనీప రధి నీరధి మంధనమందరాద్రి య
బ్బలి యుఁడొకంత పాప దొరపట్టులు తెన్నెఱిఁగించుచుండఁగా
నలరుచుఁ నేఁగి కాంచె సికతాంచితతీరసమేతకేతకీ
తిలకగ చంచరీక సుదతీ కృత గీతిక గోమతీనదిన్. 128

చ. కనుఁ గొని చిల్వరాచకవ గ్రక్కున నన్నదిఁ గ్రుంకఁ జేసి తో
డ్కొని చనఁ నేఁగి చూచె ఫణకోటి మణీఘృణి వేణి కోర్థ్వ దీ
పనికర భూత్రపాచరిత సౌఖ్యకేళి విధూత రత్నరు
గ్జనిత నవస్మితానన భుజంగిక మొక్కపురంబు ముందరన్. 129

చ. అవటి వియోగిభోగి జలజాక్షులు మారుని వ్రాసి కొల్చి నో
నచలితభక్తిఁ జందురిని యందమెఱుంగమి మున్ వసుంధరా
రుచి గరుణావలోకులు నరుల్ చెలి నీ మొకమబ్జునంటివన్
వచనము లంతలోఁ దలఁచి వ్రాయుదు రున్ముకురాగ్ర వీక్షులై. 130

క. ఈకరణిఁ జూచి డిగు నా, భూకాంతున కొక్కయింపుఁ బొడమించెను ద
ర్వీకర నైశాకర రు, చ్యాకర ముక్తానుషక్తహర్మ్యతలంబుల్. 131

సీ. తీవయుయ్యాలలూఁగు పూవు బోఁడులవీఁగు కొప్పుచీఁకటిఁ డాఁగు కోర్కె యొకటి
నును పుట్ట చెండాడు వనితల యరవీడు జిలుగుపయ్యెదఁ గూడు చెలువ మొకటి
యలయించ నపలించు చెలుల జంకెనమించు బెళుకుచూపులముంచు బెరికి యొకటి
పూవుబంతులు రువ్వు పాలతుల తెలినవ్వు కలికి వెన్నెలగ్రొవ్వు గనుటయొకటి
గాని మఱియేమి వలదని కంకణంబు, గట్టుకొని నల్చుపతి దృష్టి గమ్మరించి
చలిది గట్టించి త్రిప్పె నిస్తుల సువస్తు, నవ్యసంతోషకరమగు నాగపురము. 132

ఉ. ఇటునలెఁ జూచుచుం జను నరేశకు శైశయబాణు చూడ్కి న

న్నిటమసుడించెభోగి పరిణీ తరుణీ ఫణ ధోరణీ నవా
ఘటిత మణీగణీభవదకంప ఘృణీత వియత్ప్రశంగ మో
త్కట ఝరిణీ సరోజ మతికారి నమేరు వహీర మారుతుల్. 133

క. అప్పనముఁ జేరి మున్నవు, జవ్వనవున్ రాచకొమరుఁ జల్లనిసుందుం
దువ్వారల నిన్నాటిల్లెడు, పువ్వుంబొదరింట నునుచి భుజగ కుమారుల్. 134

క. ఇట నుండు మేము నీవ, చ్చట యురగేంద్రునకుఁ దెల్పి శోభనలీలా.
ఘటనాపూర్వంబుగ ని, చ్చటి కేతెంచెద మటంచుఁ జనుటయు నతఁడున్. 135

మ. వెలుఁగు ల్గాఁపగు మిన్నుతీవియల ఠీవిన్ రాయు పన్నీటికా
ల్వల తుంపుర్లకు మారు గాఁబలెఁ జలద్వాసంతికా సూన ని
ర్మల మారందకణాళి జారి తనపై వ్రాలంగ రాయంచ లొ
క్కలు ఝూడించినఁ గ్రమ్ము తెమ్మెరల రాకన్ హాయి మంచున్నెడన్. 136

చ. హడపము వీణ కిన్నెర హిమాంబువు నించిన గిండి చల్వపా
వడలుఁ గురంగనాభియు జవాదియుఁ దట్టుపునుంగు వీవనల్
ముడి విరు లద్దముల్ సురటులుం జెలిపంతపు దువ్వెనల్ ముసం
బరర ధరించి యాడిగపు టబ్బరపున్ వలిగుబ్బెతల్ దగన్. 137

సీ. జిగిచాలు పగుకీలు చిగురాకునకు బ్రాఁకు కలికికోయిలలకుఁ గాలు పనుప
నెలగోవగలమోము తెలిదమ్మిఁగల తుమ్మెదలకు నమ్మిక కమ్మలలవరింప
నెఱికప్పుఁగను కొప్పుఁ నెరిమబ్బునకు నుబ్బు నెమలికిఁ ద్రోవబత్యములనుప
నునుమోవిపైఠీవి మును బింబ నికురుంబములకేఁగు రాచిల్కకొళ్వులియ్య
లెనగవు డాలు కైదండ పూనుచూపు, తళుకుచే మ్రొక్కఁగొనెడు ముత్యాలశెట్టి
పేటి పాపటబొట్టు తుంపిళ్ళ గుజ్జియ, నచటికేతెంచె నొకచకోరాయతాక్షి. 138

సీ. కానలిఁగనునింతి కానుకిచ్చినబంతిఁ గనుసన్న నొకకన్నె గైకొనంగ.
చెలిమూపు గమి తారసిలుచు నిల్చిన యంతఁ బడతులిద్దరు బరాబరులు సేయ
నగుమోము జిగితమ్మి నిగుడు ఘర్మము గ్రమ్మి నంతుకై చెలువపావడలు దుడువ
తొలఁగు బంగరురంగు జిలుగు పయ్యెదకొంగు సకియ యొక్కతె చక్కసవరింప
కట్టిక మిటారి మొకరి చెల్కత్తెగములఁ, బొడఁగనఁగఁ జేయ బంగారుపొంతమెఱుఁగు
టరిగె గుంపుల నీడ నొయ్యారమెసఁగ, వచ్చి పుష్పాపచయకేళివాంఛ దేలి. 139

క. మడమఁబడు నిడుపవాలిక, జడ నడుమున జుట్టిపైట సరిగె చెరంగుల్
బెడఁగుఁ జనుదోయి పొద లే, ర్పడ బిగియించుచు ననుంగుఁ బడతులు గొల్వన్. 140

చ. చిలుకలలోన చిల్కలయి చెల్వపుటంచల లోననంచలై
తెలివిపొసంగు తీవియలఁ దీవియలై సరసంపుఁ బల్కులన్
గులుకునడల్ పసిండి తలుకుల్ గలమేనులు గానుపింపఁ జే
తుల కసివోవఁ దేనియలతో ననతోయములెల్ల గిల్లుచున్. 141

సీ. కలిగొట్టుఁ జేరబో కలి గొట్టు సేయునీ బీరమేమిటికి జంబీరమదిగొ
సిందువారము తెనె సింధు వారములేని పైరుగాఁదేఁటి కింపై రుచించుఁ
జూతము పదరమ్మ చూతము మదవతీగానంబు లచ్చోట గానరావె
రమ్మ మారుని గుడారమ్మ మారు నిజమ్మ గుంపుగోటుల గుజగుంపులేల
యీరమా యీరమానీతి యీప్రసూన, వాసనల్ వాసనల్ వంకనందికొనఁగ
పాటలాపాటలాళిచేపడియె ననుచు మాటకే మాటకేమి తేమావివిరులు. 142

క. అని జవ్వను లవ్వనిఁ గ్రొ, వ్వునఁ బువ్వులు గోసి కడు దవుల్కొను నవ్వుల్
నన రువ్వులు కొంపరు మెచ్చనిచివ్వలు నివ్వటిల్లఁ జని యవ్వలనన్. 143

సీ. కంబముల్ గాన నిల్కడఁ గన్న పోఁక బోదియలపై నడిగాగ దీటుకొన్న
యలదీన చాలు వాకిలి సొచ్చి లేమావి గుమురుల క్రీనీడఁగొప్ప కెంపు
లలితంపు మెట్లఁ గేళాకూళికవ్వల జలయంత్రములవీఁగు బలుసగొప్ప
గదియంగఁ గలువ మేల్కట్టు పూవుల గప్పు సాంబ్రాణి దూపంపుజలపసాళి
నరసిఁ బురివిప్పఁజను నెమ్మి నాస గలుగు, బాని గాఁజేసికొనెడి చిత్తరువుబొమ్మ
చిలువచెలువంపు జడ గుంపు సొలపు నింప, నీఁడుగాననియొకచిన్నిమేఁడమీఁద.

క. చెలువైన పసిడిగద్దియఁ, గొలువై నలువంకఁ జెలువ గుంపులుగొలువన్.
బలువైఖరి పావడ నెల, తలు నైవఁగఁ గన్నెయున్నతఱినటమున్నన్. 145

శా. ఆజన్మస్థిర ధర్మకర్మ నిపుణాం, డారాజు రాచిల్కమే
త్తైజీ జోత్తైదొక పాంతకాఁడయి తనుం ద్రిప్పంగ నయ్యింతి య
య్యోజన్ వచ్చుట గొలెఁ బూపొదలలో నున్నట్లువీక్షించి యా
రాజీవేక్షణ వెంటనంటఁ జని గారామార సౌధస్థలిన్. 146

క. వలభిన్మణిగణగుంభిత, వలభిం దద్రుచి తమంబు వలఁగొని పొదువన్
జలదాచ్ఛాదితుఁడగుత, మ్మలదాయ యనంగ నిలిచి ముదితం జూడన్. 147

శా. ఏకైకాంగవిలోకనాకల నతుష్టైకాంతసామంత భా
వాకూతంబులు తద్విధాత్మరచనా త్యార్చర్య గాధాప్త మూ
ర్ధాకంపంబులఁ దత్సమానకృత మానాఢీన నానావచ

శ్రీకంబుల్ మహిపావనలోకములు నారీమౌళిపై బ్రాలుచున్. 148

చ. అలికచ కావిమోవి బెడఁగానెడు తేనియ సోనవానలన్
నిలిచి శరీరకాంతి ఝురిణీ పరిణీతము లై కుచాచలం
బులఁదప మాచరించుచును మున్ను వరోరువిలాసిరంభతో
గలసిన కొంకుపో విభుముఖంబుఁ గనున్ నృపవీక్షణానలుల్. 149

క. మినుకు చను గుబ్బగుబ్బలి, కొననుండియు గాఢనాభికూపంబునఁ గ్ర
క్కున దుమికి నెలవు మఱఁగనుఁ, గొనమి న్నృపుచూపు లుడ్డుకుడుచు మవెవలెన్.

గీ. కలికిలేగౌను నిలువెల్ల కల్లయగుట
వెస నదృశ్యాంజనంబు సేవించెనేమొ
నెగడపటులయ్యుఁ బతిదృష్టి నెనుకఁ దొడఁగె
వెఱచువారలఁ గనుఁగొన్న వెంటఁ బడరె. 151

క. ఈనటనఁ జూచి నివ్వెర, గానఁ బడెన్ రాజహంసగమనాదృతిచే
మానసము మానసముగా, నానరపతి యతిశయప్రియంబు దగంగన్. 152

సీ. శాబాసు ననచెండు జిగిఁ జెండుచనులాండు గబ్బిగుబ్బలిచాలు గొబ్బఁ జాలు
హాయిసరే నెఱిమించు సవలించుకనుమించు కమ్మపమ్ములమేలు గ్రుమ్మఁ జాలు
చాగురే విరిపువ్వు సరిరవ్వ చిరినవ్వు తొగరాచ జిగిజాలుఁ ద్రోవఁ జాలు
మాయురే యళిపెంపు మరపింపు నెరిగుంపు మేలినీలపుడాలు వేలజాలు
మెలుసంపంగి దండలు డీలుపఱచు, కెలునునుపూలతీగెల గ్రీలజాలు
వాలుగల డాలు దొరచేతి వాలుకలున, వాలుగాబోలుఁ దలఁప నీవాలుగంటి. 153

చ. అనికొని యాడి చేడియ నొయారపు రాశిని జేసినట్టి య
వ్వనజజుచేతికిం బిరుదు వైవఁగవచ్చుఁ గదయ్య దీనిప్రా
పున ముదమొందు కెంపలిరు బొందళపుందొర మాచు వారలన్.
వెనుకొని పూవుటంపరలఁ బెంపరలాడకు మన్నమానునే. 154

శా. ఔనే కా మునుపెన్నఁడో చెలియ చాయంజూచి నట్టయ్యెడున్
గాన స్వచ్ఛ మదాలసావయవ రేఖావైభవం బింత యే
లా! నామాన స మీలతాంగి పయి లీలాడోలికాకేళికా
శ్రీనైపుణ్యముఁ జూపఁగా హావణుఁగాంచెం దద్గుణాలంబమై. 155

మ. వరభామాంగము మించుఁగా నితరముం బాటించకే మన్మనః
స్థిరహంసం బది మానసంబుగను రీతిన్ నాతి నీక్షింపుచోఁ

గరముత్సాహముఁ జెందిపొంగెడు నదే కాదా మహాచిత్రమై
యిరవొందన్ మదినాకు నాకె వెరగయ్యెం గంటివే యిచ్చటన్. 156

క. ఐనప్పుడే మదాలస, గానోపుఁ జుమీ లతాంగి కాకుండినదోఁ
గానీ కాకుండు బలా, యీనిగనిగ జిగులు గందుమే యొండైనన్. 157

సీ. మోముచాయయె కాదు ముద్దుపలుకులలోని తఱితీపు మెఱుగుల్కు దానివగయె
మోవి కావియ కాదు మఱిపెంపు సొంపుతో నాను జంకెన చూపు దానివగయె
పలుసోయగమె కాదు పచ్చిదేఱఁగ నాఁడు తరుణిపై బొమముడి దానివగయె
మోముచాయయె కాదు ముద్దుమాటకుఁ జెక్కులోనిండు లేనవ్వు దానివగయె
అన్నియును నాయెఁగా యీమృగాయతాక్షి, యదిగొ గూర్చున్నదుం బ్రలీలాంబుజంబు
వలని యొల్లమి మూర్కొన్న చెలువు దాని, వగయె కావలె బాపురే వనజజన్మ.

క. అని సమవస్తు నిరీక్షణ, మునసరి సేయంగ బుద్ధి పొడమి తలఁచి యా
జనపతి రతివిపరీస్పృత. మనమతిచంచలము గాఁగ మఱియుం దనలోన్. 159

గీ. ఇది మదాలస యగునేని యిచటకెట్లు, లఱుగుదెంచెనో దీని ప్రాణంబులైన
యల్లకుండల యిప్పుడే మయ్యెనొక్కొ, వీరికెడఁబాయ నలసెనో విధికృతమున 160

సీ. అలనాఁడు మందరాహార్యకందరభాగమునఁ గుంపఁగాఁ బలాశనకులాగ్ర
జాతుమాయాతి విఖ్యాతు భీతామరవ్రాతుని పాతాళకేతుఁ గూల్చి
ప్రమదంబుతోఁ దేజిపైకి రమ్మన నాలుగడుగులు పిఱుదన నఱుగుదెంచి
యటు నిల్చి మురిపెంపు టల్లికసిగ్గుతో గొరలు కొంకునఁ బైట కొంగు నేల
నలమి యాకాంత వింతదైన్యంబు నెట్టి, కొనఁగ ననుఁజూచి దానిఁ జూచిన నెఱింగి
వన్నితతోఁ గూడ దాని నా వెనుకనుంచి, తోడి తెచ్చితిఁగాదె మత్పురమునకును. 161

ఉ. అంబరవీథిపైఁ గువలయాశ్వము మీఱి లకొరి కొలవే
గంబునఁ బోవ వెన్ను వెనుకం దగుదాని వశంబుగాక రాఁగ
గంబున దాని మోవి పలుగంటొనరింపక దానిపాలభా
గంబునఁ జిందులాఁడు నలకంబులు దీర్పక మోసపోదునే. 162

చ. విడివడి రువ్వనన్ గగనవీథికి గుఱ్ఱము చౌకళించినన్
వడకుచు గబ్బిగుబ్బల మొనల్ వెనవెన్నున నాఁటి రొమ్మునన్
వెడలఁగ గోలతుంగె భయవిహ్వలమై ననుఁ గాఁగలింప న
ప్పడతి మనీయ వేగ రసభంగ మొనర్చె భయంబుఁ దెల్పుమన్. 163

సీ. ఎదురుకోవలెనంచు నేతెంచుచున్నవారలఁ జూచి నవ్వునవ్వుల నెఱుగ

దొరలు వచ్చిరటంచుఁ దిరుగు త్రోఁకళ్ళ నియోగులొక్కొకచోట నొదిగినిల్వ
నలయమాత్యులునిల్చి టపసిపాటులను గంచుకిముఖ్యు మొకముఁ జూడక యెతలుమ
గట్టికవాని యాగ్రహవృత్తిఁ గని పౌరు లంతంత సన్నఁగ నణఁగుదేర
నభ్రయానంబు వీడి హయంబు పురముఁ, జేర నీనారి తిరిగియాచెలువ నడుగ
యదియు నావల్లఁ దెలిసి యియ్యధిపవర్య, కటకమని తెల్ప నలిగితిగా దెమున్న..

క. అటువంటి కూర్మికత్తియ, కుటిలాలక నెడసె నేమొకో యది విధి సం
ఘటనము గాఁవలె నీవలఁ, గటకట యీకార్యమెట్లు గాఁవినఁ బడెనో. 165

క. ఆనిపతితలపోయఁగ నిం, పున వీణియలందు గీతముల్ వడిఁ బలికిం
చినగతి వినఁబడె నిద్దఱ, వనితల యన్యోన్యకలహ వాచాప్రౌఢుల్. 166

సీ. చనవరివలె నెందుఁ జనెదు వష్టములేక మాకును నొకయుష్టమా మృగాక్షి
యంతటి దొరసాని వగుదు వెవ్వతెవీవు, తెలియదే యింద్రునికొలువుదాన
నతనిఁ గొల్చిన వారలరయ నెంపరులేరు వారిలో నెంచఁగ దొరగానె
యిటు నిల్వ మెవ్వతె నైన నేమిభయంబు నిలుపదీరదు పోవవలయుమాకు
యెంతవేగిర కత్తివే యింతికాన, మామగునగొల్వ వచ్చితి మోమిటారి
యేరిఁ బోలుదు కొలిచినవారిలోన, సుదతి యాకారగరిమంబు చూచినల్క. 167

క. అనుకలకలంబు చెవిఁబడఁ, గనుసన్నసె యవసరంపుఁ గల్కిమిటారిన్
వినిరమ్మని చెలిపంపిన, బనివిని యది వచ్చి వినయపరవశయగుచున్. 168

చ. సముఖము వారిఁ ద్రోచి బురుసాపని చీరజరీచెరంగు వ
క్త్రమునకు మాటుసేయుచుఁ బరాకు లతాంగి సురేంద్రు కొల్వుబో
గముపంట వేరుతార యనఁగా నుతిఁగన్న మిటారి యొంతగ
ర్వమొ యిటుచొచ్చి రానచటి వాకిటి కావలి చెల్వ నిల్పిరన్. 169

క. వారల జగడపుమాటల, తీరిది వేఱేమిలేదు దేవి యనఁ గఁగ
న్యారత్నంబును విస్మయ, మారంగను గొమ్మనిక్కమంటియు వినుచున్, 170

గీ. ఎదురుగా నేఁగి యానెకా యచట నిలిచి యెంతవింతనటించితి విందువదన
చాలురావక్కయనుచుఁ గెంగేలు వట్టి, తోడుగొని పోయిబంగారు మేడమీఁద.

చ. కలప మలందుచో నొలుకు కస్తురి చిందులచేత ఘుమ్మనన్.
వలపు నెఱుంగు బంగరు తివాసిపయిన్ దగునొక్క రంగుకే
ల్సలువు పరంగిలాగి జిగిచొక్కపుఁ గద్దిగ మీఁద నిద్దరల్
దలగడఁ జేతులూఁది చిఱునవ్వులతో వసియించు యున్నెడన్. 172

గీ. రాజముఖి కొంతవడికి దారానఘూటి, సొగసు నెమ్మోముఁ దప్పక మాచిపెక్కి
నువిద నీ వెంత కొంచకత్తైవె జయంతు, గాపుఁ జేసిన గరితవు కావె నీవు. 173

క. అనిపల్క నందులకుఁ బ, క్కునఁ దారయు నవ్వ నచట హారజూటననీ
వనితామర లోకఘనీ, వినుత ఘనీభూత రుచుల వెన్నెల గురిసెన్. 174

ఉ. ఆననజాక్షి యంత దివిజాంగన కేలుదెమల్చియా నెకా
యావిధమేమొ లెస్స విననైతి పరాకున మున్ను నీకథల్
నీవె వచింపఁగా వినవలెన్ వివరింపుమటన్న నేమితే
దే; వినవే యటంచు నది తెల్పఁదొడంగె సుదంతమంతయున్. 175

చ. కమలదళేక్షణా యమరకాంత్తు జయంతుఁడు నేను గూడియుం
టి మి కద నాఁడు వాని నెఱినీటులవెక్కడ వాని వింతయం
దములకు వాని యిచ్చకపుఁ దల్కులకున్ మఱి వానిమేనిడాల్
కొమరున కేను మేలువడి గుత్తకు నిచ్చితి నేమిచెప్పుదున్. 176

సీ. ఇంద్రుకస్తైదుట నే నృత్య మాడెడు వేళ బుడుతలచే నాకు నుడుపులంపు
అమ్మతో నొకతేని నలుక గడింపుచు నెటులనో నాయింట నే వసించు
తోడఁబిలోత్త మాదులు వచ్చిపోవఁగన్న ననుఁజూచి కనుగీఁటి నవ్వఁజూడు
నెవ్వరు వినిపించి రేనియు విననట్టి మనవి నే తెల్పినంతనె ఘటించు
ప్రొద్దుపోకకుఁ గస్తూరి బొట్టుఁ బెట్టి, కీలుజడయల్లి సురతావిపూలు జుట్టి
సొగసుఁజేసి యొగాదిగఁజూచి సిగ్గు, మురిపెమును బొందు ననుఁజేరిముద్దు వెట్టి. 177

చ. సనసనఁ గానెఱింగి తనుజాతుఁడు నేనును నుండఁ గొల్వులో
దివిజవిభుండు లెనగపుఁ దెచ్చికొనున్ శచియల్కఁ జూడఁ గై
తవమునఁ బిల్వనంపి నను దప్పకజూచుచు సొమ్ములెల్ల మ
క్కువనొసఁగుం చురుక్కరని కోడలిఁజంకెనచే నదల్చుచున్. 178

క. ఈకరణి న్నాతోడిదె, లోకంబైయుండ నేను లోనగుచుఁ బురీ
రాకేందు వదనలాకడ, నీకథ నను కొనఁగ నతఁడె నేనైయుంటిన్. 189

సీ. పనియుండి యెడఁబాసి చని రాకయున్న నే బిలువ నంపింతు నెచ్చెలులచేత
వసత యెవ్వతె హత్తు కొను నెు వీని నటంచు వెంటనే బుడుతల వేఁగఁబనుతు
నతని నెవ్వరు దూరనాడిన వారితోఁ జలపట్టి పట్టివానులకుఁ బోదు
రతిపారవశ్యత నతఁడొనర్చిన మోవిగంటి పిమ్మట నొవ్వఁగా నదల్తు
వాఁడు నవ్వుచు నింటికి వచ్చెనేని ప్రేమనొట్టింప, నే చెలరేగి యుందు

రిచ్చవడుమోముతోఁ జేర వచ్చెనేని, గుండెఝల్లున నేమనుకొందు నబల. 180

చ. వలచుట జాతిలోనఁ దలవంపగు నే కద యింకఁ దాఁచఁగా
గలిగెడి దేమి నానుపుకాంద్రను దొల్లిటి వారి వీధిలో
పలఁ గనినంత వెచ్చనగుపాటున కోరిచి యన్నదమ్ములన్
బిలిచివరిశిఁ బిల్వ వలపించెఁ జుమీ యతఁడంబుజాననా. 181

గీ. అట్లు వలపించి లోనయ్యె నంచుఁ దెలసి, తరుచు కానల్లు పెట్టి మాయిరుగుపొరుగు
చెలులతో నైన ముచ్చటఁ బలుక నీఁక, త్రాడు గట్టిన వాని చందాన నేలె. 182

సీ. పలుక నియ్యదు కమ్మవలపు హెచ్చన నాసనములు దెచ్చిన యింద్రవనితతోడ
జూడ నీడొకవేళ జోగునకై వచ్చి మేలు దెల్పెడు జోగురాలి నైన
గూడఁగానీదు కొక్కోకంబు చదువుకోఁ జేరు వేలుపు రాచ చిన్నదుమ
సరసమాడఁగనీదు వరుసఁదప్పక తెచ్చి విరులిచ్చు పుష్పలావికలతోడ
అకట యేమందు తల్లి యిల్లాలికైనఁ జెనగలదు గాని వానిలోనడచుదాని
కుబుసు పోకకు నేని చేటొక్కదారి, మిసుక కూడదు మేరకు మేరగాక. 183

సీ. తారానధూటి బందాకోరుగాఁ జేసె మనజయంతుఁడె జాణయనెడు వారు
నదిగాక మోహింపఁ డతని బంటుగ నేలుకొనుటకై యట్లున్నదనెడువారు
దీనికేమాయెనే వానిఁగాక మఱెవ్వరిని బిల్వఁటట చూడు మనెడువారు
నది బుంతవాని మాయలకు లోగునె యెంపరిని జక్కఁ బెట్టునో యనెడువారు
ననుచు నచ్చర నెచ్చెలు లాడుకొంద్రు, నిగళములతోడ మదహస్తి నిగుడు పగిది
వెంటఁ గావలి మాష్టీలు వేగిరింప, భూధరారాతి నగరికిఁ బోవువేళ. 184

కం. అతఁడెంత యొంచినను సం, మతమై మదిఁ దోఁచఁగాని మతి యితరవిటా
యతనానావిధలోక, స్థితి గొంపల మొంప వలపు చెడ్డది సుమ్మా. 185

చ. అడకువగాని పేరిమి జయంతుని పట్టున నొక్కతీరుగా
నడతునె కాని మున్ను నెర నమ్మిన నెచ్చెలి కాంద్రువచ్చినా
కడపయ మెట్టిరేనిఁ జతకాపడ నిత్తు విరుల్ దుకూలముల్
విడెములు నాదిఁ గాగ ననువేఁడక మున్న ప్రియంబుఁ జెప్పుచున్. 186

క. మిన్నక తదీయసఖు లే, కన్నియ గావలెనటన్నఁ గానీ దానిన్
చిన్నారి నగవు మూపుల, సన్ననె రప్పించి కూర్తు సమ్మదమొదవన్. 187

సీ. ఒరవుగా విరులతో నెరికొప్పు ఘటియింతు నదిమాసగిల్లనియట్లు కొందు
గిలుచు గుమ్మడి గాజు నామము దీర్తు నదిమాని డిల్ల బొట్టునధరింతు

వలిపమ్ముఁదోయి గొప్పుపంజగిలింతు నడిమాని ముత్యాల హారమింతు
మినుకు సైకపు వ్రాతపని చీరఁ గట్టిఁదాల్తు నడిమాని తెలిచల్వ యలవరింతు
రవిక బిగియింతు నదియును నవలవైచి, కుంకుమపుఁబూత చిమచిమఁగొనెడు విన్ని
పచ్చికొనగోటితాఁకులు రచ్చసేయ, గుబ్బయరగానరాఁ బైటకొంగువైతు. 188

చ. వినుమిటులుండఁగాఁ దిమిరవేణి కుబేరుఁడు కమ్మపంపఁగా
దివ చిరి చీటులందు గడిదేరు జయంతుని వర్తమానముల్
విని నలకూబరుం డదిర వేలుపు శేని కుమారునిన్ మునం
బెనయఁగ నింత సేసె నిది యెంతటిదో యని విస్మయంబునన్. 189

సీ. తిరుగఁడే కొన్నాళ్లు సరసీతిలోత్తమా పుంభావ సంభోగములకుఁ జొచ్చి
చెలఁగఁడే కొన్నాళ్లు చిత్రసేనాకంతు పారావతారావ పటిమఁ జగిలి
నవఁడే కొన్నాళ్లు నవ మేనకాధరాధర సుధాపాన విస్ఫురణకలరి
మెలఁగడే కొన్నాళ్లు కలితోర్వశీవశీ కరుణాకరోక్తి వైఖరికి మెచ్చి
కరలి దెరగంటి దొరసూతి కేళులందుఁ, జొచ్చిచూడక మానినచోటుగలదె
నన్నుఁబలె యోర్తుపైఁబడియున్నవాఁడె, సుకరముగ మేలువడెనె వాఁడొకతెకేని.

గీ. చదివికొన్నాఁడు మదనశాస్త్రములెల్లఁ, దెలిసికొన్నాఁడు వెలమిటారుల బెడంగు
కొసరు వగలెల్ల నటువంటి కోడెకాని, వలచి వలపించుకొనియె నే వనరుహాక్షి.

సీ. అతఁడింటి కల్లంత నరుదేరఁ దావచ్చి మించుచూపుల నె తేలించు నేమొ
యతఁడు కీల్జడకేల నదిమిన మే నోసరించి కోపమున గద్దించు నేమొ
యతఁడించుక పెనంగి యలయఁ దానదలించి మించి పైకొని పచారించు నేమొ
యతఁడు చక్కెర మోవి యానఁ దా గుల్కు పెల్లించి బిగ్గిలఁ గౌగలించు నేమొ
బెడఁగు మొనపంట నగమాకు మడుపులిచ్చి, కొసరుమాటల మఱియును గూడ నెచ్చ
రించి యాతని కాసపుట్టించు నేమొ, బాల సురతాంతమందు బాగాలొసంగి 192

క. ఇదిగంటివి యీవరకున్, మదనక్రీడారహస్య మతకోవిదయై
ముదమునఁ దేలింపుచునను, చదురాలై యిపుడుచాల చొక యొనర్చెన్. 193

సీ. నేవచ్చువేళఁ దానింట నుండక పోయి పొరుగింట నిరవొంటఁ బ్రొద్దు గడపు
నలవాఁడు నీచుట్ట మరుదెంచె ననిన నేమాయెలే వచ్చుఁ గాకను బిగియు
నిలలేక స్వయముగాఁ బిలువఁబోయినఁగాని బెదరించు నిదిగో విచ్చెసనటంచు
వలసినప్పుడువచ్చి యలిగియున్నట్టి నే పలికించుదాక దవ్వుల నె నిల్చు
సంతటను నేనె పైటకొంగలమి బలిమి, సెజ్జపైఁ గూర్చి యలుకలచిక్కుఁదీర్చి

మ్రొక్కుచు నవల్చి నునుపోకముడి వవల్చి, కరఁగఁ జేసిన యటుమీఁదఁ గౌఁగిలించు.

చ. పరిపరిరీతులం బ్రసవబాణుని కేళి యొనర్చు తొంటి వై
ఖరి నెర పారుతెంపు రొదగానఁ బడం దలయెత్తి నామనో
హర దవునీవ యంటి నవురాయను నంతటి పారవశ్యముం
బొరయుదు నున్సంచుఁ గను మోద్చుట లేదిపు డించుకేనియున్. 195

క. నెనరైన దాఁకిటునవలె, గనరైనను వీడ చూచెఁ గడుమాలిమిచే
దనరంగ స్మృతులు నెయ్యెడ, పనవవెయతి పరిచయాదవజ్ఞాయనఁగన్ 196

గీ. దీనిపొగ రార్ప నెరనేర్చు దిట్టతనము, ముసువు హరువును గల జగన్మోహనాంగి
తేనుగా యంచు దివిని గాలింతు నేఁడు, కలిగెఁ గాతార నవకాంతి పలితతార. 197

చ. అని చెలికాంద్రతోడ నతఁడాడిన ముచ్చటలెల్ల వారునన్
గనుఁగొనివచ్చి యిచ్చకముగా వినిపించిన నెంత మాట చ
క్కని జవరాలు రంభ యదిగాక జయంతుఁడు తాము నుండు వ
తఁన కిదిమేర తామెరుగరాయని చీటిని బుచ్చి పంపుదున్. 198

ఉ. అంతట నొక్కనాఁడల ధనాధిపుఁ డశ్వము వాగె నెక్కసిన్
రంతులు మీర నెక్కి పెనురౌతన జోడన చెల్వఁ జూపుచుం
బంతము మీర వీధుల దుమారము రేఁగ సవారిఁ జేసి ప్రా
ద్దంతయు నెక్కుఁగా నడుమ యించుక మేఁశ్రమంబు పూఁదఁగన్. 199

చ. హరి గెలనీడ వేత్రధరు లయ్యెడ నామములుగ్గడించి హో
చ్చరికె యొనర్ప మ్రొక్కు భటజాలము వీడ్కొని యాస్యపద్మముం
బరిజనులంపపుంజలువ శావడలందుడునంగ నాత్మముం
దిరమున కేగి యందు నొక తిన్నని కెంపుల తిన్నె నిల్చుచున్. 200

ఉ. జెట్టులు చేరిలేత విడి చెందొనద్రాతరుమాలువున్ సిగం
జుట్టి యలందుకుంకుమపుసోకుల బంగరు తీగెరంగుని
ట్టట్టన నీని జందెము భుజాగ్రమునం బడవైచి సీత్కృతుల్
దట్టముగాఁగ వింతవగలన్ మెయిమర్దన సేయునత్తరిన్. 201

చ. చెలువపు వెన్నతోఁ జలిదిదిక్కములున్ మెడద్రాఁడు చీఁకటుల్
గులికెడు నీలిదట్టి పొరలోపల కమ్మచెరంగు వెన్నునం
దొలకెడు నెత్తిజుట్టు తెలిదుప్పటి పీనుల మానికంపు నా
గుల పడగల్ రహిం దగనొకొండఁగు రొంటరి బోయఁడు ప్రతిన్. 202

గీ. వచ్చి యనఘాయ కువలయాశ్వక్షితీంద్రుఁ, డల్లపాతాళకేతుఁ గీటడఁచె ననుచు
నవటికరసుమునుండి సురాధినేత, మిమ్ము రమ్మని యిదె యుత్తరమ్ము పనిచె. 203

క. అని వినిపించు కుబేరుని, కని చెంద్రికవిూఁదఁ దాసి యందు శిఖావే
సిన కమ్మఁ గద్దె చేరుచు, ననిచిరఁ జూచుకొని చుట్టి యున్ముఖుఁ డగుచున్. 204

సీ. హరినీలముల మేడ యవల కెంపుల సజ్జ కడమ కట్టఁగ నూడుగర యొసంగి
పెరవోట వడి దాచిపెట్టిన నవనిధానములు దేనాప్తసంఘములఁ బనిచి
కారుకు లెత్తి చక్కఁగఁ జేయుఁడల చైత్రరథమని తగు భటప్రతతిఁ బనిచి
యరయమిచే డొక్కలంటి పెట్టుకయున్న యిభకోటులకు మేపులిడ ఘటించి
పుడమిఁ బాతాళకేతుండు గడసినపుడె, నిత్యముగ నిల్చె నలకాధిపత్యమను మ
ననిమిషాధీశ్వరుని చెంతకనుపఁదలఁచి పుత్రుఁ బిలుమన్న నూడిగంపుభటులపుడు.

గీ. తోడి యక్షకుమారుల తోడఁ గోడి, పడవగోడవలఁ బడి యరపలిసుతుండు
గౌడమైల శలాయత్తు కాకినన్నె, మొవలుగాఁగల కుక్కుటంబులను దెచ్చి 206

ఉ. పట్టెపు జుట్టు నిక్కమెడ బాగునఁ జివ్వనయారె పొంకముల్
రెట్టల బల్మి నెమ్మిఁ బురణించిన యాకలజోకలున్ దగల్
గొట్టక యుండ మేపు పలుకోయపుమందులు గల్గు పుంజుఁ జే
పట్టి గ్రహంబు వెన్కఁగనుపట్టఁగ నల్లలు దీసి యంతటన్. 207

గీ. ఎదుటిదానిని విడుమంచు హెచ్చరించి. యతఁడు తను వేగిరింప మ్లూడికొనుచుఁ
గినిసి యొండొంటిఁ బిట్టుదాకించి యూసు, బొడమ రెంటెనిగదియించి విడుచుటయును.

వ. అప్పుడనిర్వార గర్వథామంబులగు నత్యుగ్రచూడ సార్వభౌమంబు లతి రూక్ష వీక్షా పరంపరలఁ జురం జురం జూచి పవరంజుకొని జుంజురించిన మెడలు నిగుడించుకొని సాటిలేని యీనునం గాటియ్యక తిరుపులుగట్టిన యొరపునందిరుగుచు నింపుసొంపుల గుంపులు గొని నిజవిజయపరాజయంబులు గోరుచు నొకళ్ళొకళ్ళ త్రొక్కుళ్ళఁ బొడము జగడంబుల జరాలుమనంగటాకులు దుస్సుకొని పెద్దలు వారింపం దేరి యచ్చటికిం జేరి ముంచుకొను కొంచెపుగాండ్రు పెడమోము వెట్టినటింక వెంటనుట్టినడువ గోడి నెత్తికొను పోవుచు నెట్టికొని దగలు తొట్టినం బట్టి యాకలందెమడ వెడలించి పన్నిటితేటల రెట్టలకుం జలువ పుట్టించిన కట్టలుకఁ బట్టి తప్పించుకొని యొండొంటి నంటి నొప్పించుచు నేవమీరి గౌతమమునిపుంగవాంగనా మానభంగకరణాది కారణారవ నిర్ణిద్ర చరణాయుధలోకపట్టభద్ర గెలిచితివనుచు నుతింపుచుఁ బందెపన్నెపావడలునై చుచు మచ్చరంబున నిరువాగును నెచ్చరించి

న నిలిచి తన్నుఁ బోయ నెసఁగు పేరకుమారుని కుక్కుట కంఠీరవంబు వెనుక నడఁచి కేడించి చుట్టుకొని చురుక్కునం జుట్టు నొక్కినఁ గ్రక్కున నది తేపనిషించి యెదిరి చరణాయుధంబునకు నడ్డంబుగా నడచి యారె విరుగంపన్నిన నంజక యక్షకుంజకుని పుంజు బిరబిరంజుట్టి రెట్టలోపలం దలసానిపి గిలిగింతలు గొనినం బ్రతిపక్షియు నెగిరి తప్పించుకొని గుప్పున నవ్వలం గుప్పించి యెదురై యులికి కరము వంగురిన నలకూబరుని కోడియు సమంపరయంబునం గ్రిందికిఁ బగ్గి నెత్తురు జొత్తిల్లఁ గుత్తుక కఱచి వెనుకకు ద్రొబ్బి యీడిగిలంబడిన నరాతియు మెడ ముడివిడిపించుకొని తరిమిన గ్రమ్మికొను చెమ్మటనపయ మున్నె యోడెననుచు నెల్లవారలు గొల్లుగొల్లున నవ్వుచు వెన్నుకొనం గిన్నరరాజకుమారుని చరణాయుధంబు సేపదేరి యడియాసలం వన్నికొని వచ్చి నభియాతివలయించి సిలువంబడు నెడం జేరి పారిపోవం వన్నిన. 209

గీ. కేరితోడఁ దట్టికొని బిట్టు కేకవైచి, మీసములు దీటి యెదిరికిరోస మొదవ
డవిణ వాయింపఁ జేయుచు డాసి పుంజు, నట్టె మాచుచు నున్నట్టి యతనిఁ గాంచి.

చ. ఉడిగపువారు చేరి సమయోచిత మేతగఁ దెల్పుచుద్దతే
నుడువుచు నౌగదా యని కనుంగొన జేవర సంతరించు నె
క్కుడువగపుంజుతోడ నొకకోఁడి యెరుఁగ్చెనె యంచుఁ జెంతకుం
వడిఁజని యయ్యగారు పిలువంబడుపం బని వింటి మంచనన్. 211

సీ. ఒక్కఁడు చెంపకై యొరఁగుపువ్వులతోడి దసిలీరుమాలు వందముగఁ జుట్ట
జేరి యొక్కండయ్యగారిచ్చుకట్టు వర్గములకు ముల్లెలు వైకొనంగ
నొక్కండు దరహాసమొదవంగ నేటిక్కుక్కుటము కేడించిన గొడవఁ దెల్ప
నొక్కండు రంభాపయోజాక్షి పడవగెల్చినమాట వినిసంతసించుననఁగ
నటిగి తండ్రికిఁ బ్రణమిల్లి యతఁడుకమ్మ, నచ్చుటలు దెల్పి తేజీదు వాలి నోలి
నలసియున్నాడ నీవేగు మనుచు ననుప, నగుమొగంబున వీయని నగరు వెడలి. 212

సీ. సానిపటాణి తేజిని ముందర నిల్పి సామి యటంచు సలాము సేయ
మావటీఁడు గజోత్తమముఁ దెచ్చి యంకుశంబు దనర్చు కేళితో మ్రొక్కఁజేయ
సారథి రథముకన్ ఛాయనుఁ బోనిచ్చి యటు నిల్పి వచ్చి జోహారు సేయ
దాకాధినాదు దండము ముందర నిల్పి తమిసపాత్తులతోడ దండమొసఁగ
పావలటు మీటి కొల్లాయి బండియెక్కి, దురదురన రంభ యింటికి నరిగి తనదు
పయన మెఱింగి సమ్మప సడని దాని, గుస్తరించుచు ననిపించుకొని యాతండు. 213

చ. స్ఫురితవిభాసమానమగు పుష్పకనామ విమానమెక్కి ని
ర్జర తతి తోడ నేఁగి దితిజక్షణ శిక్షణ దక్షరూక్షభా
స్వరశర సాంద్రుఁ డాన్నృపతి చంద్రు నుతించు సురేంద్రు వెంబడిం
దరిగి శుభాకరంబగు తనీయపురంబును జేరి యంగులన్. 214

క. అల యదితి విప్రపూజలు, సలుపంగను గొనఁగఁ బాకశాసనుఁడుతనున్
నిలుపఁగ నులుపానించిన, చెలువొందెడు విడిదిలో వసించెనతండున్. 215

గీ. అనమదాలస తారామృగాంకవదన, తెల్లముగ మీఁది కతలెల్లఁ దెలుపు మనియె
ననిన జైమిని ముని యావిహంగములను, నంతరకథావిధం బెట్టిదని యడిగిన. 216

ఆశ్వాసాంతపద్యములు

శా. సంధ్యాతాండవ చండ ఖండపరశుస్ఫాయ జ్జటా మండలీ
సంధ్యాహిండితగాంగ భంగజ మిథస్స్యంఘర్షి పుంజీకృతా
వంధ్యారావ ఘుమం ఘుమోన్నతి సపృగ్వాజ్జాల పుణ్యాకృతీ
వింధ్యక్ష్మాధర కూట కోటి విచరద్విద్వేషి యోషిత్తతీ, 217

క. అమిత ప్రతాప తాపని, సమదాన విభాసభావ జన్మాకారా
నుతగోత్ర గోత్రభిష్టుత, హిమకరనిభకీర్తికాండ హిమకరగండా. 218

మాలిని. ధరణిపకులసోమా, దర్పితారాతిభీమా పరిహృతకవిభూమా భానుసంకాశధామా
సరసకవనభోజా సాధుసంతానభూజా, మురరిపునుతితేజా మూర్తిమాంబాతనూజా.

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సనరమన్వయాభరణ నారాయణభూపాలతనూభవ శతగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మానసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్రకాశ్యపగోత్రపవిత్ర జాతివార్త్తాకవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

సమాప్తము.

శ్రీరస్తు.

కువలయాశ్వచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీకర సరసము తిమ్మధ, రాకాముకగర్భజలధిరాకాచంద్రా
లోకనుత దానగుణ సం, ధాకర్ణసమాన నారణ నరేంద్రమణీ. 1

గీ. అవధరింపుము జైమిని కలపతంగ, కులపతంగంబు లిట్లని తెలుపఁ దొడఁగె
సమ్మదాలసతో మనోహర సుధా, విధానధాన వచోరీతిఁ దారపలికె. 2

వ. అవ్విధంబున నమరావతీపురంబుఁ జేరి నలకూబరుండు. 3

మ. తననీటుల్ మెఱయించు జేన పొడవుఁ దాల్మింటి యందంపుఁ గుం
దనపుందల్కులు గుమ్మరించు చిరుసానాకత్తి చిమ్ముం గళిం
బున గోరొత్తుల పేరి యారజపు సొమ్ముల్ మోవిపైఁ గెంపు ని
గ్గను మీసంబులు దిద్దినాడికొను జగ్గుల్ మీర నావీధులన్. 4

సీ. చూచి దిగ్గున లేచు సుదతిఁ గూర్చుండవే యనుచోట మొగమున నలరుకులుకు
రంభ సేమము వేఁడు రమణీమణి మొగంబుఁ జూచుచో నవ్వులో సోలయు హొయలు
నెదురుగాఁ జనుదెంచు నింతి మ్రొక్కులనందికొనుచోటఁ జూపులోఁ గులుకుసొగసు
కసయంపలము డిగ్గు వని,తోఁ బరిహాస మాడుచో మాటలో నందగింపు
బుడత లందిచ్చు తెలనాకు మడపుపంట, నందికొను సీటు నుడువులో నారజంపు
చిత్తరపుపాట రొమ్ములో బిగువు నెగడ, నేఁగు నాకారి వెంటనయ్యెమ్మెకాఁడు. 5

ఉ. చక్కదనాలకేమి నెఱజాణవు నేకవ తప్పగాదు లే
జెక్కుల రంభ భాగ్యము కడింది సుమీ యిటువంటి నాయకున్
దక్కఁ బెనంగెఁ జూడు మనినం బిగువైదు నీకు రోసమా
యెక్కడిదో యటంచుఁ గలహింతురు నాఘులతోడ నచ్చరల్. 6

చ. అలిగెడుతీరు వేడికొను నందముఁ బొందికలోని పారువా
పలుకుల భేసముల్ సురతబంధములుం గళలంటు నైఖరుల్
వలపులు రేఁచు నొచ్చు నెరవాదులతో వివదించు కట్టుఁ గొంగు
లముడి వీఁడ నచ్చరలు గుంపయి పొంచు విశన్ ముదంబునన్. 7

చ. వెలుపలి కచ్చు మొక్కయొస వేలుపుసానికి నన్నెకానికిం

గలహము కల్గెనేని జతనంబునఁ జేరఁగవచ్చి రోసపుం
బలుకుల వాదు రేపి శిగపట్లకు డగ్గరఁ జేసి క్రొవ్వునం
గలకల నవ్వువాఁడు చవుకట్లసియాడ రుమాలు వీచఁగన్. 8

సీ. సంగీత మేళముప్పొంగఁ దేజీనెక్కి కంప మంటుచు రవగాలు చూపు
పగటుపావలు మెట్టి బట్లు కైవారముల్ జోడింప హరిగెల నీడకేగు
విచ్చుకత్తులవారు వెంటరా సంపలంబును నిబ్బరంబుగాఁ బోవనిచ్చు
డేగను బూని మాష్టీని సుద్దులుచెప్పి కొనుచు నెచ్చెలికాండ్రఁ గూడి యరుగు
పికిలిపిట్టల కోట్లాటఁ బెట్టి చూచు, దిట్టతనమునఁ జెఱకు పందెంబు లాడు
డీకొనఁగఁజేసి యనికిఁ బొట్టేళ్ళవిడుచు, రంభచుట్టంబు వైభవప్రాభవమున. 9

సీ. అమ్మకచెల్ల చోద్యముగాక నామీఁద మనసు పుట్టునె వానికను మృగాక్షి
యెన్ని మాయలు గుత్తకున్న దానిదొరంగి యనల మాటాడునే యనులతాంగి
కాక మరేమి రంభాకాంతతోడి కయ్యాన కెవ్వతె యోర్చు ననువధూటి
అనువుకాదయి తన యక్కరదీరిన నచటికే చనుగదా యను మిటారి
యైరి గుజగుజలాడుచు నాత్మవిటులు, కొసరుఁబల్కులతోఁ గుచ్చిగుచ్చియడుగ
నేమిలేదని మాటి సారేందువదన, లాతఁవడిగింప నిజగృహాభ్యంతరముల. 10

ఉ. నంటున నొక్కవేళ సురనాథకుమారునిఁ దోడికొంచు మా
యింటికి వచ్చి సిగ్గువడి యేఁ జన నానలు వెట్టి పిల్చి క్రేఁ
గంటనె నన్నుఁ జూచి యరుగుంగద యేమిటికో యతండు చొ
క్కంటఁగ మోవి నొక్కుకొని యావల యూఁచు నొయార మేర్పడన్. 11

ఉ. అంతట మేళవించిన యొయారపుతంబుర చేతికిచ్చి యే
వింత పదంబుఁ బాడఁ బదివేల విధంబుల మెచ్చికొంచు మే
మింతటఁ బోయి రావలసదే యని దుప్పటిఁ దెచ్చి కప్పుచోఁ
గొంత కరంబుగీరుఁ గొనగోర ననున్ నును మేను జుమ్మనన్. 12

క. అది మొదలుగ నితరవధూ, హృదయంబులఁ దన్ను నిలువ నీయనికతనన్
మదనుఁడు నామద్దిలోపల, సుదతీమణి తనబలంబుఁ జూపందొడఁగెన్. 13

క. నానాటఁ బాటలాధర, యేనాటలు పాట లుడిగి యినుమడి కోర్కుల్
లో నాటఁగఁ దద్రూప, ధ్యానాట మనోంబుజాతనై నర్తిలుచున్, 14

చ. కలికితనంబుఁ జేర నయగారము మీర జయంత యేమిరా
పలుకవు వింతచో మనసు బాకెనొ యేమిటఁ బ్రొద్దుపోదురా

యల నలకూబరుం బ్రియవశంవద యంచును బిల్వఁబంచి సొం
పులఁ గడకంటిచూపులనె ముచ్చట తీరఁగఁ జూతు నాతనిన్. 15

ఉ. జవ్వని యించుకే మొగము చాటున నుండఁ గుబేర సూతి యా
దవ్వులనుండి నాపెదవి తప్పక కన్గొన నే నెఱింగి లో
నువ్విలులూర ముద్దుమొగి యూరక తాఁ బయలాని సందుకే
నవ్వఁగఁ దానునవ్వి సురనాథకుమారునిఁ బిల్తునాయనున్. 16

సీ. వానిఁ బొయ్యారంపుఁ బావలు తెప్పించి సిబ్బెంపుఁ జనుఁదోయిఁ జేర్చుకొందు
క్రేనఁ దప్పక చూచి కీవిగా వాఁడంత ననుఁ జూడఁ జూపు గ్రక్కున మరల్తు
వానిపైఁ బద్యమెవ్వరు లేనివేళఁ బాంచాల శయ్యఁ బాసంగఁ జదివికొందుఁ
బరులతో నర్మోక్తి పలుక నే నెఱిఁగి లేనగవుతో వానినెమ్మొగముఁ జూతు
మఱియు నొక్కొక వేళ సుమాళి మొదవఁ, బరిమళంబుల బాగాలు పలుకనుంచి
నే నొసంగఁగఁ గొంకిన దాని కరణిఁ, బ్రియునిచేతనె వానికిప్పింతునమ్మ. 17

చ. అలికచ జోలి తప్పనటు లయ్యెడు నా దువికార మంతయున్
దెలుపఁగ వచ్చెనే వినఁగదే మఱియంతట నొక్కనాఁడు నె
చ్చెలులమొఱంగి కేళిగృహసీమ జయంతుఁడు లేనివేళ గు
బ్బలపయిఁ బైటజారఁ బువుపాన్పు పయింబడి నెమ్మనంబునన్. 18

సీ. ఇది యేమిచోద్యము మదిలో వితావితా నలకూబరుని మీఁద నాకుఁ బ్రేమ
దొర కుమారుండును దురుసుకటారిగాఁడీ జయంతుఁడు బాయనీఁడు నన్ను
వాఁడైన మఱఁగొంచెకాఁడు మాష్టిని జోకలు జూపఁదగు వగకాఁడు కాని
యంపఱిలో మున్నె యగడౌట చాలదే యింక గోహారు వాఁడేల తనకు
నేటికి గోహారు తనకు నాకేల వెఱవ, నౌర యిల్లాలనా వారివారికరణి
కంటికింపైన వానితోఁ గలసి మెలఁగ, నన్నుఁ గన్నాఁడు మావారి నాయకుండు. 19

ఉ. ఒక్కటి రంభ యేమను నొకోయని లోఁగుట యంతె కాక నా
కెక్కుడి యాజ్ఞ యాసరసిజేక్షణకైనఁ బనేమి యెమ్మెకా
డొక్కటె సొమ్ముగా నిలుచునే యది యేలిక సానియే యిదే
యుక్కటమైన దాని నిలయంబున నుండఁగ హత్తుకొంటినో. 20

ఉ. అందులకేమి యిప్పటికి నైనటు లయ్యెడుగాని నేను వా
రంపరు గాన కుండఁగ ధనాధిపపుత్రుని దెచ్చి కూర్చు వా
రెందు మఱెవ్వరుండి పని యెవ్వరితో నెఱిగింతుఁ గూడ నే

యంపము లెప్ప యంచొక యుపాయముఁ గాంచి సునిశ్చయంబుగన్. 21

ఉ. అంగజసన్నిభుండగు ధనాధిప సూతికిఁ దార ప్రొక్కి చే
యాగల విన్నపంబు మననాతుర నైతి మదీయమందిర
ప్రాంగణ వృక్షవాటికి రయంబున రావలె రాకయున్న నీ
యంగన యైన రంభ పవమాన యటంచొక చీటి వ్రాయుచున్. 22

గీ. ఒక్క సంపంగి బంతిలోఁ జెక్కి వింత, యంపమిది లెప్ప చూచి కొమ్మని కుబేర
పుత్రునకు నిచ్చి రమ్మన్న బోఁటిపైఁట, బొదివికొని ముద్దునడలతో బోవునపుడు. 23

ఉ. చెక్కిటఁ జేయిఁ జేర్చి ననుఁ జెందెడు కోర్కుల నూడిగంపు వా
డొక్కడుఁ దాను నుండి యతఁడో చెలి రమ్మన రేంద్రనందనుం
డెక్కడనుండెఁ దార యిపుడేమి యొనర్చుచు నున్నదంచు పె
న్మక్కువ నాదరించి బహుమానము సేయఁగ దాయ నేఁగుచున్. 24

గీ. అయ్య మాబాన తమయావ్వ నాచరించు, విష్ణుపూజలకటిగా నెవ్వే రాడు.
వనితయీ బంతి మీ చెంత కనిచె వింత, చెలువు నూర్పంగ గలవని చేతికొసఁగ. 25

చ. కనుఁగొని మోవిఁ గ్రోల్చుతి మొగంబునఁ జేర్చుచుఁ బల్కుకం బలెం
గనుఁగవఁ దార్చుచుం జెలికిఁ గప్పు వీడె మొసంగి పంచి యి
చ్చిన తమి చెండు విచ్చి యటఁ జెక్కిన చీటి పఠించి చూచి యే
మని కొనియాడెనో తెలియ దంతట నిచ్చల నేను గక్కునన్. 26

ఉ. ఇంతకు నచ్చునో యతని కీపనికిన్ మనసొగ్గదో శచీ
కాంతుని యొద్దకే యరుగుకాంచునో చూతమటంచు వెంట నే
కాంతయు రాక యుండఁ దిరుగందిరుగం గనుఁగొంచు మద్వన
ప్రాంతముఁ జేరి యందొక లతాంత నికుంజముఁ జేరఁబోయినన్. 27

క. మొలపంక పెద్దకత్తియు, చెలువగు చేలమ్ము ధట్టి చెరగులు బురుసా
తళుకు రుమాలువు మించఁగ, నలకూబరుఁ డప్పుడంబునం గనుఁగొంటిన్. 28

గీ. అప్పుడేమందు నాదు సిగ్గమ్మలార, వెనుకదుగుగాఁగఁ దలవంచికొనఁగఁ జేసె
కాంచి వాఁడును నిలువుఁగఁ గౌగలింపఁ, బొంగి మైఁ బడితిని బైడిబొమ్మవోలె. 29

మ. అకృతానందనివాస దీనవచనం బప్రాప్త చేష్టావిధా
నకమజ్ఞాత నఖక్షతాంకుర మసందష్టాధరోష్ఠంబ పే
తకపోతారవ మప్రయుక్త గురు బంధప్రౌఢిమంబైన న
ర్మక జన్యంబున గేస్తురాల నయితిం బ్రావీణ్య హైన్యంబునన్. 30

చ. విడువని కౌఁగిలింత పురివిచ్చని మచ్చిక తప్పులేని సం
దడి కొసవింత చూపు మరునాటికి రమ్మని మ్రొక్కు తోడిత్రో
క్కుడు వగ మాట నీటొలయు గూడని నెమ్మది గల్గి యొక్క కై
వడిఁ జెడఁ బాసి యింటికిని వచ్చితి నాతఁడు నేఁగునంతటన్. 31

క. దినదినమున్ వనమున ముం, దనజనముం గనుమొరంగి ధనరాట్సుతుతో
ఘనరాగము దనరారఁగ, ననరాశ క్రీడ నోల లాడుచునుందున్. 32

ఉ. అక్క యిదేమొ కాని తెలియం బడదాతఁడు వీధివెంట బల్
టక్కులతో షరాఁ బొదెగిటన్ నిలువంబడి తొంగి చూచునో
దక్కిన చేష్టలున్న వెకదా మఱి యెక్కడనుండి వచ్చునో
పక్కన వచ్చునమ్మ చలపాది మిటారపు నవ్వుతొక్కటన్. 33

క. తనువు జయంతుని పక్కన్, మనసా ధనరాజవరకుమారుని చెంతన్.
జొనుపుదుఁ గోరకదశనా, ననద సెనాజోదు దురమునం బెనఁగు నెడన్. 34

సీ. చెలరేఁగి పలరాచ వెలుపుల పెనుకతల్ వినిపించునప్పు డూకొనెడుదారి
ఎటుఁ బోయి తన నిట్టి యొషకంచుఁ బొసగింపఁ బోవుచోఁ దపఁబడుబొంకుమాట
వ్రేకఁటి యలుక కల్పించి మంచముకోఁడు గౌఁగలించుచొ కమ్మగాని వింత
యల్లయా చెలిమంచిదని మెచ్చుచోఁ కోపగించక మైకోలుగాంచు నేర్పు
నించువిలుకాని జగడాన నెంతతడవు, చాలుననుపల్కు నిన్నాళ్ళసరణి రాజ
రాజతనుజాతుఁదలప కూరకయ యుంటఁ, జెలిసి దేవేంద్రసుతుడు సందియముఁ జెందె.

గీ. అంత నచ్చట రంభాప్సృగాయతాక్షి, యేమొ నలకూబరుం డంటి యిరవుకొనియె
నౌర యింటికిఁ గమ్మను మరుకెమ్మ, యంపఁ డెంతటి పొరతనంబనుచుఁ బలికి. 36

సీ. వినవింపుగా మేళవించి యుంచినయట్టి యల్లవీణియ యుంచి నట్లెయుండ
వెరబొంత గొనసవేసి మూసినయట్టి యరలపెట్టియ మూసినట్టెయుండ
నెఱికగాఁ బెట్టి దండెమూ మీఁదవైచిన యంగదట్టము వైచినట్లయుండ
నెరపుగా నూరి గిన్నియల నించినయట్టి యరిదికుంకుమ నించినట్లయుండ
నెందుపై నిచ్చలేక యేమేమొ తలఁచు, కొనుచుఁ జెలులను జంకించుకొనుచు జిలుక
కొసరుమాటకుఁ గట్టిగాఁ గసరుకొనుచుఁ, దాళగూడనివింత విరాళి యెత్తె. 37

గీ. చికిలిలోపల నే చీచిటుకుమన్నఁ గనకననకూయు బకదారి కవలకడన
మరుని వెరళించు మల్లంటు విరులకడనఁ, బసుకయిలుమాని విరహతాపంబుబూని. 38

సీ. నీనాయకుఁను వచ్చెనేయన్న విసువుగా నతఁడేమిటికి వచ్చునమ్మ యనుచు

సొలవకుమదిగొ వచ్చునటన్నఁ బోలి వాఁడిటువచ్చి యెంత రాకెంతయనుచు
రాకున్నవాని గోరకుమన్న నయ్యెఁబో నవ్వానిఁ గోరనాకేల యనుచు
యదివచ్చెననలేచి యందరానొననఁ జిక్కను బిల్వనచ్చితినటంచు
చెలుల కాత్మీయవిరహంబు తెలియనీక, మాటిమాటికి నిలిచిన చోట నిలువ
కాలతా తన్వి మది జాలిమాలికొనుచు, నతనికడకేగు తమి నున్నయవసరమున. 39

సీ. కైటభాదినిశాట ఝాట ఖండనపాట వాటోప కరు మీఁది పాటలమర
రాజతాచల రాజ రాజహంస విరాజి, తంబగు తనుకాంతి యోజమెరయ
తోయజినీ ప్రాణనాయకరుచి ఛాయ కాయతంబగు జటా చ్ఛాయ వెలయ
సామజ ఘనసారసోమ కల్పకభూమ ధామకంబగు నతుదామ మొలయ
అలములు లేమి డొక్కు వెన్నంటికొనఁగ, డెలివిగలకన్నుఁదోయి గుంటలుపడంగ
బొంచికొని జెట్టిమాట లాలించుకొనుచు, నచ్చటికి వచ్చె వేలుపు గచ్చకాఁడు. 40

గీ. వచ్చి యచ్చరప్రోయాల నచ్చి వెనుక, ప్రొక్కుచుపుగాని కొమ్మనీముద్దుమగని
యొద్దనుండినదని వీణె యొరగులోని, చీటివడి నిచ్చి చనిన నచ్చెరువుదోఁప. 41

క. అది చదివి కొంతసేపా, మదవతి నివ్వెరఁగుకతన మ్రాన్పడి మఱియుం
జదివికొని యదిర తారా, మదిరేక్షణ కింతభోగమా కావలెనే. 42

సీ. మఱచెనో సంగీత మర్మకర్మములు నావలన నొక్కొకవేళఁ దెలిసికొనుట
యెఱుఁగదో తాను నాయింటికి వచ్చి నే నీదాన జుమ్ము మన్నించు మనుట
కానదో యూర్వసీ కాంతకుఁ దనకు వాడెచ్చిన నేను వహించుకొనుట
తలఁపదో సురరాజు కొలువులోఁదన పాటవినిపించుమని నన్ను వేఁడికొనుట
యేటికీపని తనచెల్మి వీటివోవ, నిన్నుఁగదవమ్మ వింతనన్నియలవంచు
సురటు లంతలఁ బల్లటీ జోడులనిపె, నింతలోనన యీగర్వమేల వచ్చె. 43

సీ. దేవేంద్రుఁ గనఁ బోవుచోఁ వాని చెంగటఁ జెలుల నమ్మక దాని నిలిపిపోవు
వాఁడు నేనును వింతవగలఁ గూడిన పొందికల దారి దానితోఁ బలికికొందు
దీని నేటికి నిందుఁ దెచ్చితి వన వానిదిక్కు వీక్షించి గద్దించి నైతు
వాఁడు నామది మెచ్చవలసి తెచ్చినమంచికానుకల్ వెసదాఁచి దానికిత్తుఁ
గపట మింతేనిఁ దెలియదుకనుక మేక, వన్నెపులియయి యిందురమ్మనఁగనిల్లు
సైకొనుట గాన్నలేక యాకాపురాలఁ, గారవింతునె నమ్మినే వీరిదైతి. 44

గీ. అప్పుడేవాని బావ బావనుచు మేర, మీరినడువంగఁ గని మోదమేలమనుచు
నోర్చుకొని యుంటిఁ గాక యీయుత్పలాక్షి, గురువులను బొమ్మపెట్టుటయరయనైతి.

గీ. ఇపుడుసైతము దానిపై నీసులేదు, నమ్మికయెగాని యాతంపనాల తపసి
కడుపు సాకంగవలసి యీకరణిఁ జీటి, నేనుగీనియంగ గల్పించె నేమొకాని. 46

మ. అకటా కాదిది తారద్రావాలవును జుమ్మా కన్నె యావన్నె కా
నికిఁదానంపిన దేమొచీటి మఱివానిం జూడఁగాఁబోయి మా
నికులాగ్రేసరుఁ డేమరించి వడిదీనిం గైకొనం బోలుఁ గా
నుకగాఁ దెచ్చెనె కానిచో నతఁడు నన్నుం జౌకగాఁ జూచునే. 47

శా. ఔనే తార శబాసు మెచ్చవలె నాహానీసుణం బింకిటన్
వానిం జూచిన నీకు నిన్నుఁ గనుఁగొన్నన్ వానికిన్ శోకసం
ధానంబొంపఁగఁ జేసినప్పుడుగదా, నా కూచి లేకున్నచో
నేనేరంభనె యచ్చరల్ వాగఁడఁగా, నీపేరునం బిల్వవే. 48

క. అని నిశ్చయించిరోషం, బినుమడిగాఁ జీటియిచ్చి యేమేమో మం
తనమాడి పొమ్ము పొమ్మని, తనబోటిం బనుపఁ ఘనపదస్ఫుటగతియై. 49

చ. అది చనుదెంచి నందన వనావనిఁ జప్పుడు కాకయుండఁ గొం
పొదవిన మాడ్కితోఁ బరిజనోత్కరముం జడ వ్రల్లి చూచుచున్
గుడిగొన నూటి గాగఁ గనుఁగొంచు మెఱుంగుల నంట వింట బె
ట్టిదముగ గువ్వతండము వడిం బడ వేయు జయంతు చెంతకున్. 50

గీ. చేరి మారంభ వనిచె నీచీటిఁ జూచి, కొమ్ము నీవంటివానికిఁ గొదవగాదె
యాట దానికి నింతమత్తా యిదేటి, మోహమయ్యెయటంచునమ్మదితవలుక. 51

క. ఆచీటిఁ జూచి వేలుపు రాచూలి మెఱుఁగు కలకరాఁ జేటి దెసన్
జూచి వినుమింతె విటులకు, మీచెలికిన్ జూడు నేఁడు మెచ్చుసుటింతున్. 52

గీ. అనిగిలుకుక్కనఁ దిరిగి యయ్యమరనాథ, పుత్రుఁడంపఁజెలి నిండ్లకుఁ బోవఁబనిచి
సురగ మరదూర నాయింటి కరుగుదెంచి, యేమిచెప్పుదుఁ బొదరింటికేగుదెంచె. 53

మ. అపుడే గ్రొవ్విరులంది యీయ ధనరాజాపత్య మచ్చంపు ని
క్కపుఁ బ్రేమన్ జడయల్ల నేమడు పొసంగం బట్టి చేనొక్క నే
రుపుతో నిచ్చినఁ గాని యొల్లనని మారోన్మైన నేనంతఁ బ
ల్కపరాకిండ మటంచు మల్లయుసగంగోపంబు దీపింపఁగన్. 54

క. ఔనన్నా నరకూబర కానీమన్నా యటంచు గ్రక్కునఁ దిరిగెన్
దానుంజనె నర్థేంద్రజుఁ. డేనున్ భయమొదవ నింటికేగితినంతన్. 55

క మూశెలను నిద్రజుఁడు కో, లారికనుందిన నతండు లలితోద్యానం

బారంగఁ గోపపడెనా యీరీతియు మంచిదని ప్రియంబునఁ బలుకెన్.

సీ. ముడిపువ్వుటొత్తులు మూఁడువేళలఁ దెచ్చియిచ్చువారలయిష్టమెల్లఁ గలిగెఁ
జనువుతో దారికట్టును మొనకట్టును దెలుపు వారల మనువులు ఫలించె
నింత మాత్రమునకు నీవేల నేబూనికొనియెదనని వారి కోర్కులొడవె
కైపంట వింతగా గైసేయు నూడిగంబుల వారి యాప్తవిస్ఫురణమించె
జార దాతలరాయ బ్రహ్మయు ననెశా, వారికెల్లను ఘనములవ్వారియయ్యె
నొంటిపోట్లాట తత్తరంబునన మేని, వాంఛయుంజక వర్తించు వారివలన. 56

సీ. బొక్కసంబుల బీగములు దెచ్చి సొమ్మెల్ల వెట్టి యెత్తినరీతి వెచ్చబెట్టి
గెలిచిన నౌనెకా తలఁప వేఱొకటైన దయ యుంచుఁడనుచుఁ బెద్దలకుఁ దెలిపి
వడిరోసమెత్తి పైఁ బడకెచ్చరించి చెంగట నిల్వుఁడని నేస్తకాండ్రఁ బలికి
చెల్లుగా మనసువచ్చిన పదార్థములెల్ల నరత వ్రతీరంగ ననుభవించి
యొవ్వఁడెద్దరు తమలోన యెవనికొక్క, యీవెలి యటంచుమదిలోన హెచ్చరించె
పొగలపెట్టెలు నునుధట్టి పొరల నరల, తెల్లవారక మును బయల్ దేరుటయును. 57

వ. అప్పుడత్యాశ్చర్య చర్యాధుర్యంబగు నక్కార్యంబు చారణు విని కిన్నరులాలించి విద్యాధరులు చెవినిడి కిన్నరులాకర్ణించి పెరగుపడం బదాప్త పరంపరానువాక్యంబుల నెక్కడెక్కడ యని తత్తరంబునఁ బరువెత్తువారును నేమేమి యని యడిగిన విస్తరింపక జయంతునల కూబరులంట యనుచుం బరచు వారును తారనిమిత్తంబున నెంత పుట్టెంగంటిరే యెంత గయ్యాళి యనుచుం జనువారును నింద్రనందనునకు బందాకోరైన యీరాజునందన కుబేరకుమారునకు లోనైన యప్పుడే వివాదంబు సిద్ధంబను వారును వెలకొమ్మలమతంబులునమ్మవచ్చునే యనుచు నవ్వువారును నిట్టి యెడంబుట్టిన రోసంబులు వారింపనెవ్వరితరంబనుచుఁ దమ యేలికలకు నెప్పటి సమాచారంబులప్పటికిఁ జీటులు వ్రాయుచుఁ గ్రక్కునఁ జనవలెఁ జుమ్మీ యనుచు వేగులవారి నెచ్చరించుచుఁ బోవు నియోగులును ఘొల్లునఁ గేకలువైచి కేరుచుఁ జంగునఁ దాటుచు నేఁడుగదా వేఁడుక చూడఁ గలిగెఁ గదా యనుచు గమకించు కోడెకాండ్రును గాయంబులు గట్టుటకు మందు సంచులు బుజంబుల వ్రేలాడ బొజ్జలపరంజను నేలుపు వెజ్జులును చేటికావిదిత తదీయవృత్తాంతంబు విని యమ్మక్క యీచక్కనినొరల కెక్కడ నుండి వచ్చెనే యనుచు మోసలెక్కి కనుఁగొను నవరోధగిరి వరమోహనరులును గన్నుంగిని యొంతసిగ్గరివి తలయెత్తవే నంగనాచియనుచు మాతులు పొడుచువారును నింక మీఁదముసిపెంబులు చెల్లునే యను మదలఁ బంకించు న

చ్చరమెఱుంగుబోడులును నైయమరావతీపురంబువారంపఱును సంపడింబడఁ బురం
దరుండు హెగ్గడికత్తియల వలనవిని డిగ్గన లేచి శచీమత్తకాశిని దుఃఖాయత్త
చిత్తంబుతో నచ్చటికి నత్తనను చుఁ జత్తరింప బొమముడితో నతిరూక్షంబగు వీ
క్షణంబున నిలువరించి నగరు వెలువడి తమకంబునఁ బైటికిం జనుచెంచెనంత నంత
యును విని యఖిలదిక్పాలకులును బ్రహ్మాదిదేవతలు నేతెంచిరట్టియెడ. 58

సీ. మనకేమి పని చూచికొని యుండ మీవేమి యనఁబోకుమీ యనియనుసరించి
నీపున్నె మిచ్చట నీపగ్గె నెరయించి బోరు దీర్పఁ గమంచుఁ బొందుపఱచి
మనచేతఁ గాదు వీరిని శాంతుల నొనర్ప నూరకుండెదమంచు నొద్దనిలచి
నానోటి కడికి విఘ్నముఁ జేసినపుడె శపింతుఁ జుమ్మీయని బెదరఁజేసి
వారి వైరంబుఁ బుకిలొల్పఁ జేరి నారదుండు వీణగవిశనను దొలఁగఁ జేసి
మెట్టుతపఁబడఁ దుడుకుగా మేళవించి, నిలుపవారిద్దరును రణోన్నిద్రులైన. 59

క. హరిహయుఁడుఁ గుబేరుఁడు ని, ద్దరునొగి నన్నలువ యమగుఁ దమ్ములఁబ్రాలన్
గరుణించి సకలదేవో, త్కరములతో నతఁడు నిలచి తన్మస్యమునన్. 60

గీ వలపనిన వారిలో దుస్సి నైచి నట్టి, కైదువులజూచి బలికె నే కన్నారంగ
నొరుల వైతురెయంచు నొందొడ్డికొనుచు, నవునెకప యంచునతఁడుండు నవసరమున

శా. అయ్యా కావరె యాడుదాన నబలన్ హా యెవ్వరింగాననా
థయ్యాలింపరె నన్ను నెత్తికొని దిక్కుల్ చూచుచుం బారెడిన్
దయ్యం బీతని నెవ్వరేని నిజఖడ్గ ప్రోద్యదుగ్రాగ్నికిం
ఖాయ్యం జేయక యాడుదీవెనలఁ బొంపం లేరనే మ్రొక్కెదన్ 62

క. అని యెడు నాడుమొరల్ విని, దనుజుఁ డిది తాళకేతు వర్తన మరయున్
మునుదేవ గురుఁడు శపియిం, చినచందము నిట్టిదనుచుఁ జింతించునెడన్. 63

క. ధనరాజసుతుజయంతుం, గనుఁగొని యాచాయ వచ్చు కరివ్యాదుని వ్రే
లునఁ జూపి వీని నిద్దరు, దునుముఁడు పొందనినఁ జంపదొర్కొండునులై. 64

క. డేగవెరచూపు నిగుడెడు, వేగంబున నిగుడు దనుజ వీరుని బుజముల్
ప్రోగువడఁ బంచికొనుచువి, భాగించిరి తనువుతోడఁ బాసిచనంగన్. 65

వ. అంత

సీ. నిగనిగనిగని పెన్నెఱుగెంపు ముడిపీడి తనదీర్ఘరీతి యంజతికిదెలుప
నడరుపాటునఁ జూచు చదురు చూపులవల్లఁ గలువ వసంతంబు గలయఁజల్ల
నుడుగక గుండెయుఁ దడఁబడమనుటఁ గెంపుల దంప జనుఁదోయి పుటము లెత్త

గడ గడ మను మేను గలిగెఁ దోషగనంచు నసియాడు కాను సంతసము జెంద
వీడుపయ్యెద పసివాళ్ళు వాఁడు మోము, నడుగు దడఁ బాటు నెమ్మనఁ బొడము చెమట
మెఱుఁగు రక్కసు చే వీడి మీననయన, యచ్చరలగుంపుఁ జేరంగ ననుసరించె. 67

గీ. అంత దేవతలెల్ల జయంతధనద, పుత్రకుల నొక్కటిగఁ జేసి పొందిక పలచి
నెలవులకు నేగఁ జాలు నానింద తప్పె, ననుచు నేదానిఁ దోడ్కొని యలుగు దెంచి.

క. నాయింట నునిచి మఱి య, త్తోయజముఖి తేనకున్నాఁడుఁ దోడుగఁ జెలిమిం
జేయుచునుండఁగ నొకనాఁ, డాయమ ననుఁ జూచి వికసితాననయగుచున్. 69

సీ. వినవమ్మ కుండల యనుదాన నల విభావసు కుమారిక మదాలసయు నేను
గ్రీడింపఁ బాతాళకేతుండు గొనిపోయి మందరభూధరంబందు నిల్ప
నచటికిఁ గువలయాశ్వాధిపుఁ డేతెంచి దమజేంద్రు ఘోరయుద్ధమునఁ ద్రుంచి
యముఁ దోడికొనిపోవ మఱి వాని యనుజుండు తాళకేతుఁడు మహోత్రాలలీల
మాయచే మమ్ముఁ దోకొనిపోయి మేరు, మందిరమ్ములందు నున్న నమ్మందగమన
గాన నొకనాఁటి రాత్రి నకాంతఁ దలఁచి తలఁచి పొగులుచున్న నద్దనుజుఁ డెత్తిఁగి.

గీ. వెనుక వచ్చెవ నీవేగు మనుచు దాని, మున్ను గానంపఁ బోలు నీవన్నె లాఁడి
మోసపోయిన నిదియును మొఱఁగిపోవు, ననుచు నొకయాగ్రహముఁ దెచ్చుకొనియ తండు.

క. వేఱొకతావున నుండం, గోరికి మై నన్ను నెత్తికొని చనుదేఁజన్.
మీరల్ చూడఁగ నైనది, మీ రెఱుఁగుదు రింక నేల మీఁదటి వార్తల్. 72

క. నాకథ యిట్లేఁగ యొక్కెన్, వ్యాకులమున నింతి కమ్మదాలస నెటకుం
దోకొనిపోయెనొ దనుజ జ్ఞా, నీకంబుల చేత నెంత నెగులొందునొకో. 73

చ. తనువులె రెండుగాని వనితా మఱి ప్రాణములొక్కటమ్మ మా
కని పలుకంగ సిగ్గువలుక ద్యోడు నట్టి ప్రియాళిఁ బాసి యీ
యనువునఁ బ్రాణముల్ నిలిపినట్టి కతంబున దానిఁ జూడ కుం
డిన నిమిషంబు తాళఁగలనే! మఱి యెచ్చటికేని నేఁ డదన్. 74

గీ. అనిన నూరార్చి యవ్వార్త నరసినత్తు, నుండుమని దాని నాయింట నునిచి యేను
బుడమి పై డిగ్గి నచ్చొ నడుమఁ గంటి, నాళదుని చేత నీవు చందంబులెల్ల. 75

క. విని యిచ్చటి కరుదెంచితి, మనమిచ్చట లెల్లఁ దీరె మనకుం డలనుం
గొనివచ్చెద నని తారా, వనజేక్షణ చనియె నిజనివాసంబునకున్. 76

ఉ. ఆసమయంబునం దొకవయస్య చలత్కబరీ వినిర్గళ
త్కుసుమపుంజముల్ చరణకింజము జాఱఁగ ద్రాలి మారుఁడా

యాసముతో వశీకృతికినై రజమెత్తఁగఁ బూజవెంబడిం
జేసిన రీతి మించి యతిచిత్రజనంబున వచ్చెమచ్చికన్. 77

క. అక్క ఋతధ్వజుఁ డఁట యతఁ, డిక్కడికే తెంచెనఁట ఫణీశ్వరుఁడతనిం
గ్రక్కున నెదుర్కొనంజనె, ఢక్కాపటుపటహతమ్మటధ్వనులొలయన్. 78

క. నగరికిఁ జని కెంపులపని సొగసులుగల మేడయెక్కి చూతమె యనినన్
మగువ సిగమిన్నయరిగెన్, మొగమలరం జేటికాసమూహము గొలువన్. 79

ఉ. అంత భుజంగపుంగవుఁ డుదారతురంగశతాంగకోటితో
దంతిఘటాఘటాగ్రబహుధావిగళన్మదధార మార్గసీ
మాంతరమందు జల్లు కలయంపులకుం బునరుక్తి నింప న
త్యంతముపంతరంగుల నిజాత్మజులం గనుఁగొంచు వచ్చినన్. 80

గీ. అచట మున్నె తరుచ్ఛాయ నాశ్రయించి
యున్న యానరలోకమాన్యుండు నవ్వు
డెమరుగాఁ జని తోడ్కొని యేఁగి యచట
నుచితకృత్యంబు నడుప నయ్యురగ విభుఁడు. 81

గీ. తేచి నిలుచున్న మంత్రులఁ జూచి రాజు, గారి గుణకథనంబు లవ్వారిగాఁగఁ
దెలుప విన్నందులకు మేము పిలువనంపి, నపుడె వచ్చినయందుల కనుగుణంబు. 82

క. అని సన్నుతించి విడిదికిఁ జనుఁ డెంచని కుంభినీంద్రజంభారిం దో
డ్కొని చని యట నలువానిం, డినయొక గేహమున విడిది నియమించె వెసన్. 83

చ. అతనికి నమ్మదాలస యుదారకథాభ్యుదయంబుఁ జెల్పి యో
క్షితివర పెండ్లి యిచ్చటనె చేయుతలంపున నిన్నుఁ బిల్వఁబం
చితినని సంబరం బొదవఁజేసి ఫణీంద్రుఁడు పట్టనం బలం
కృతముగఁ జేయఁబంచె బహుకీర్తి ముహూర్తము నిశ్చయించుచున్. 84

క. అంతఁ గుండలఁ దోడ్కొని యరుగుదెంచి, తార యంతయు విని మోదవారిరాశి
మగ్నయై తద్వివాహసంభ్రమముఁ జూచు, తలఁపు బొడమిన నచ్చోటనిలిచెనంత.

క. ఎలమినల చిలువరాచే, చెలిచెల్వుఁడు పెండ్లికొడుకు సింగారింపన్
జెలులను బనిచిన ననిచిన, తలఁపుల వారరిగి వస్తుతతు లింపొసఁగన్. 86

చ. పనిహారువుం బెనఁగొనిన బంగరునిద్దపుఁ బెండ్లిపీఁటపై
జనపతి నుంచి యొక్క యెలజవ్వని మేల్ బురుసా రుమాలు గుం
డనపు మెఱుఁగుపైఁ గవఁగఁ దాయెతుచేరుల నిండఁ దావి ఘా

మ్మను విరిపువ్వుటెత్తుల నొయ్యారముగా సడలించునంతటన్. 87

మ. తళుకుం బాపటబొట్టు చందమున నృత్యంబాడు నాసామణిం
బలె నర్తించు సరంబురీతి నటనప్రావీణ్యముం జూపు గు
బ్బల హాసద్వయ కంకణధ్వనుల సెబాసంచు మెచ్చం దమిం
దలయం బెం దరళాక్షి యొక్కతె ధరానాథాన్వయస్వామికిన్. 88

క. ముందుగ నిగ్గులనీలము, లొందింపక చిక్కువడక యుండన్నెఱులన్
గందపుటటక లిడియెనొక, యందపు నెఱనన్నెలాఁడి యన్నరపతికిన్. 89

మ. జలముల్ తెచ్చిన పైఁడిబిందియల మెచ్చంబోని ఘర్మాంబుకం
దళపుం జన్నులమిన్నలీయ లతలానందమ్మునం దేనెసో
నలు నంచన్ నలువొందు తమ్మెవలనన్ రాజిల్లఁగాఁ బెన్నెఱుల్
జలకం బార్చిరి కొందఱిం గుముఖు లాసర్వంసహానేతకున్. 90

చ. చలువలొసంగి వేడుక పొసంగ మెఱుంగు పరంగిపీఁట న
న్నెలఁతలు రాచకేశమగని నిల్పి కురుల్ తడియార్చి గోరలం
గలయఁగ దువ్వుచున్ హొయలుగా సిగవైచి మెఱుంగుముత్యమున్
నులికెడు బాసికంబు పగఁగట్టి రుమాలువు గట్టిరంతటన్. 91

గీ. కలికియొక్కతె పెద్ద చొక్కట్టు పెట్టె, ముదిత యొక్కతె నీలంపుముఱువు నిలిపె
రమణి యొక్కతె పచ్చతురాయమర్చెఁ, గాంతయొక్కతె తెలిపతకంబులిడియె. 92

క. ఈరీతిఁ జెలులు నృపుసిం, గారించి యనంతభుజగకాంతుపనుపునం
దార మొదలైన వారొ, య్యారింగైసేయ నిర్భరానందమునన్. 93

వ. భుజంగపుంగవుండభంగురత్వరాయత్తచిత్తంబుతో బడిబడిం బనుపఁ బుడిబుడిం
జనుదెంచి యమాత్యులు ముహూర్తకాలం బాసన్నం బయ్యెనంచుఁ విన్నవించినం బ్ర
సన్నవదనంబుతోఁ జిన్నివెన్నెలతో సరిమన్నెకంబుగ్రహించు కప్పురంబులతోడి
విడియంబు లొసఁగి గద్దియ డిగ్గి ముద్దియలొసంగు కైదండఁ గొని విడిదివెలువడి
యుద్దండగండమదధారావిభ్రమద్భ్రమరీ మండలంబగు వేదండంబు నెక్కి వామ
హస్తంబునం బ్రశస్తమణిగణోత్కీర్ణంబగు నంకుశంబునం గుంభంబులొత్తి వెనుకం
దగు నూడిగంపుఁ జేడియ లందియిచ్చు పావడకుం దెలనాకుమడుపులకుం జాచు ద
క్షిణకరంబునం బొసంగు నుంగరంబులం జెలంగు మగతాలిడాలు పరిచారకులపై
వ్రాలి పావడలతో వీడుజోడావ నిజప్రకల్పితతరంగతురంగవ్రాన్నిగ్రుండగుటకు
మెచ్చి తరణియనిపినకిరణసహస్రంబులనం బెంపుగను కరదీపనికాయంబులు త.

లతలనం బ్రతిఫలించి గజాంబుధిరాజపుత్రికారాత్రికంబు సవరింపం బరంపరలై బా
రు దీప ప్రతాపాంకురంబులనం బరఁగు బురుసలతోఁ గురుంజులపైఁ దిరుగు నురగ
కరిగమనల వలయాకారపరిభ్రమచ్చిరోమణీనికాయంబులకు సంగడీలై తురంగ
లింప రంగదుత్తుంగధర్మ్యహర్మ్యాంగనావికీర్ణలాజాసమాజంబులు భానుకల్పితం
బులగు ముత్తెంపుఁ దలఁబ్రాలునకు స్మారకంబులై రకంబుఁజూప వింతకోపుల
నాఁడు వేలచేడియల మైసిరియొడం దళుకుతళుక్కుమనం బిక్కటిల్లిన వెన్నెలల
క్షీణమణిగవాక్షంబుల వలనం జూచు నవరోధగిరి పయోధరల మొగంబుల ముస్టు
బట్టబయలు చేయ సర్వసన్నాహంబు మెఱసి యరుగుదెంచిన కువలయాశ్వునశ్వత
రోరగేశ్వరుం డెదుర్కొని నీరాజనాద్యుపచారంబులు నడిపించి తోడ్కొని చని
వివాహవేదికాంతరంబున సుఖసమాసీనుం జేసిన యనంతరమున. 94

చ. వరుస మెఱుంగు బాసికపు వజ్రపుఁ గుచ్చుల గచ్చుపైఁ బరా
బరి యొనరించు ముత్తియపు బావిలినిగ్గు పరాకుఁ దెల్ప ని
బ్బరముగఁ గొంకుఁజూపు దొరపాదనఖద్యుతి మీఁదిసేరమే
యరయ వివాహవేదికడ కల్లమదాలస వచ్చినిల్చినన్. 95

సీ. తరుణులు వెలిపట్టు తెరవట్టఁగా నశ్వతరుఁడు దేవిపసిండి తళుకుగిండిఁ
బన్నీరువంప భూపాలు పాదాబ్జముల్ కడిఁగికన్నియమాట కఱణిఁదనరు
మొనగిక్రొంజిగికట్టు. ప్రాలపుట్టికలపైఁ బతియుసతియు
నిలిచిన ముద్దుగుమ్మలసోబనపుఁ బాట నిజపురోహితవేదనినదమఖిల
వాద్యఘోషంబు ఘనవైభవంబు మెఱయ, దారవోసెను పదపడివారుకొంకు
సిగ్గు తమకంబుఁ జిఱునవ్వుఁ దొంగలింప, నొండొరులమాట వీక్షింప నుచితరీతి. 96

మ. కులుకుల్ సందిటఁ జెందు మైలతిక కొంగుల్ రంగులీనంగఁ గ
మ్మలడాల్ చెక్కుటఁ జల్లులీలుగొనఁ గొమ్మల్ చేరిపోయించఁగా
బలుతీవుల్ పచరించు చూపుజిగితో వాదించు ముత్తెంబులం
దలఁబ్రాల్ వోసె వధూటి భూధవసుధాధామోత్తమాంగంబునన్. 97

క. అంగాంగసంగతిని దన, ముంగై చెమరింపఁ గంతమున సతికిన్ రా
జాంగజుఁడు కట్టె మణిమయ, మంగళసూత్రంబు జాయమానోత్సవుఁడై. 98

క. తాలిమిఁ బురోహితుఁడు మం, త్రాళుల్ చదువంగ నిర్భరానందమునం
గీలిఁదగ దంపతుల్ మఱి, వేలిమి గావించి రుచితవిధమున నంతన్. 99

గీ. మంత్రములు లెసంగ సన్నికల్ మట్టఁ జేసి, రప్పుడు పురోహితచయంబులంతనురగ

కాంతు లందఱుఁ గట్టువగ్గములగములు, వరుసఁ జదివించి రవ్వధూవరుల కెలమి. 100

వ. ఇవ్విధంబున వివాహమహోత్సవంబు ప్రవర్తిల్లినం దినచతుష్టయానంతరంబునం బ్రతిప్రయాణోన్ముఖుండైన కువలయాశ్వునకు నశ్వతరుం డనేకవస్తువులరణంబొసంగి మదాలసావిలాసవతికిం బుద్ధులు గఱపి కుమారద్వయంబును దారాకుంభలాదివేదండగమనలను వెంటం గూర్చి యనిపిన రథారూఢులై వారు గోమతీనదీముఖంబునం బాతాళలోకంబు నిర్గమించి శోభనాలంకారాకారంబగు నయోధ్యాపురంబుం బ్రవేశించి గృహప్రవేశంబు గావించి యున్నమఱునాఁడు దినాంతసమయంబున. 101

ఉ. ముంగల నుబ్బుచప్పరము ముత్తెపు ముగ్గులుఁ బూలమేలుక
ట్టుం గొదలేని చిత్తరువులున్ బురుసాపనితోడిమంచముం
జెంగట బీరువాగముల చెల్వము గల్గిన కేళిగేహసీ
మంగమనీయవేషమున మానవనాయకుఁడుండు నయ్యెడన్. 102

గీ. తార కుండల మొదలైన తలిరుఁబోఁడు, లమ్మదాలసఁ జూచి రావమ్మ నీకు
వరశుభప్రాప్తి చేకూర వలయు ననుచు, ననుచు వేడుకఁ దమలోన నవ్వుకొనుచు.

చ. జలకముఁ దీర్చి పావడ కళల్ వడిమార్చి మడిపైచి జాలువా
వలిపెముఁ గట్టి గుబ్బల జవాదియలంది తురాయిరీతిగా
నలరులు గొప్పునందుఱిమి హారములుంచి పిసాలికస్తురిం
దిలకము ముద్దుగా నుదుట దిద్ది గుముల్గొని వారలత్తఱిన్. 104

సీ. అన్నియుఁ దెలిసిన వన్నెలాఁడికి నీకు దెలిపెడిదేమమ్మ కలువకంటి
వినవమ్మ మగవాని మనసు చూడఁగఁ గందుఁబదను వంటిది సుమీ పద్మగంధి
యున్నాళ్ళవలెఁ దోడి యింతులతోడి యాటలు గావుగద యిది తలిరుఁబోఁడి
యిదిపతి మనమెట్టు లెనయించెదో నేఁడు నీనేర్పు చూతము నీరజాక్షి
యిక్కడనె యింతసిగ్గైన హృదయనాథు, నెట్లు గరఁగింప నేర్చెదే యిందువదన
భావమెఱిఁగినజాణవుగా వెసమయ, మెఱిఁగి తఱితీపు సేయుమీ యిగురుబోఁణి. 105

గీ. అనుచుఁ దోతేఱ నప్పుడవ్వనజవదన, సిగ్గు వెనుకకుఁ దిగువ నెచ్చెలులఁ జుఱుకు
మాటముందటికీడ్వంగ మందగమన, మినుమడింపఁగఁ జనికేళిగృహముఁ జేర 106

క. వనజాక్షులంద ఱొక్కొక్క, పని నెపమున జరుగ సరసఁ, బగడపుఁ గంబం
బును జాఁటుగాఁ గొనుచు ని, ల్చినతరుణింజూచి విభుఁడు చిఱునవ్వలయన్. 107

గీ. లేచి నిలువున్న నే కౌఁగిలించుకొనుచు, విరులపాన్పుననుంచి పెన్నెఱులు దువ్వి
కప్పురపుఁదావి గుప్పు బాగాలొసంగి, పొదలి తమకంబు రెట్టింపఁ బుజ్జగించి.

సీ. అలరులానిన తుమ్మెదలా నిక్కుపుగ్రంగొ తరుణిచూతమటంచుఁ గురులు దువ్వి

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ..... పద్యకావ్య : ...
102—3 కువలయాశ్వచరిత్రము.
విభాగ సంఖ్య ....

కమ్మబంగరు సిగ్గొ కలిగినపలుడాలొ చెలువచూతమటంచుఁ జెక్కు నొక్కి
ముక్కు ముత్తియంపు మెఱుంగొ లేనవ్వొ ముదితచూతమటంచు మోవి పుడికి
కుంకుమ జిగియొ చెక్కునఁ గుంపుదంపయో కొమ్మచూతమటంచు గుబ్బలంటి
తెలివిరైమీరు నూగారు దీప్తియొక్కొ, మేలి మొలనూలి నీలమో మెఱుఁగుబోఁడి
చూతమని పోకముడివిప్పి సుదతిఁ గరఁచి, యించువిలుకాని సామ్రాజ్యమేలి విభుఁడు.

క. అంతట వేఁగిన ధరణీ, కాంతుఁడు సంధ్యాదికములు గావించి ప్రజన్
సంతసమునఁ బాలింపుచు, నింతిం గవఁ గూడి సౌఖ్యమెనయుచు నుండెన్. 110

వ. మునీంద్రా! మార్తాండదత్తంబగు కువలయాశ్వంబు వలనం జయంబందుటం జేసి ఋతధ్వజుండు కువలయాశ్వుండను నంబరఁగనని సంతోషధుర్యుండై జైమినిముని యవ్విహంగములం బూజించి సుఖంబుండె నంత. 111

క. ఈకువలయాశ్వచరితముఁ, గైకొని చదివినను వినినఁ గారుణ్యసుధా
శ్రీకరుఁడు కృష్ణుఁ డొసఁగున్, శ్రీకరముగఁ బుత్రపౌత్రచిరవిభవంబుల్. 112

శా. పూర్వగ్రస్త వినిర్మలత్వ బహిరుద్బద్ధారికీర్త్యంకురా
ఖర్వచ్ఛాయ కరస్థఖడ్గ, సబలాకారేఖ మేఘోల్లస
త్సర్వాశౌఘతమిస్రఘస్మరమహాసౌదామినీసూతికా
గుర్వర్థార్పణ హృష్టయాచకజనా కోదండలీలార్జునా. 113

క. ధాత్రీకరటి ఘటారథ, కోటీక్షిప్తారికుంభికుంభతటమణీ
కోటీవైవాహికము, క్తాట్టీకనవిజయమాశ్రితకరాంబురుహా. 114

మాలిని—పరిభృఢభుజతేజా భానుమద్బింబభానూ
ద్భవహరిదబలాంగ స్థాయిఘర్మోదబిందూ
భవదనభిముఖాపి భ్రామ్యదైభాగ్రహస్తా
ప్రవివృతబలతేజా ప్రౌఢకీర్తిప్రకాశా. 115

గద్య.

ఇది శ్రీమన్మదనగోపాలకటాక్షవీక్షణాసమాసాదిత సరసకవితావైభవ సవరమన్వయాభరణ నారాయణభూపాలతనూభవ శఠగోపతాపసేంద్రచరణారవింద సంచలన్మానసమిళింద సంతతభారతభాగవతాదిశ్రవణానంద కామినీమనోహర రూపరేఖావిజితచైత్ర కాశ్యపగోత్రపవిత్ర జాతివార్తాకవిజనామోదసంధాయక చిననారాయణనాయకప్రణీతంబైన కువలయాశ్వచరిత్రంబను మహాప్రబంధమునందు సర్వంబును బంచమాశ్వాసము.

సమాప్తము.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజారు - హైద్రాబాదు

ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)

- 5 FEB 1962

ప్రాప్తి : ట — 1

(ప్ర)తులు :

రచయిత దునారాయణగాయకుడు పవనము

పుస్తకము కువలయాశ్వచరిత్రము :

ఈయవలసిన తేది. ఈయవలసిన తేది. ఈయవలసిన తేది.